RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,212 | పేజీలు -12 | గురువారం - 27 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

## మేం సిద్ధం.. మా దాడి మొదలవుతుంది: ఇరాన్

- ఇరాన్‌పై అమెరికా ఆంక్షలను మరింత విస్తరించడంతో మరోసారి ఉద్రిక్తతలు రాజుకుంటున్నాయి.
- ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఆదాయ మార్గాలను దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా కొత్త ఆంక్షలను ప్రకటించింది. అయితే ఈ చర్యలకు తాము భయపడబోమని ఇరాన్ తేల్చిచెప్పింది.



ఇరాన్‌పై అమెరికా ఆంక్షలను మరింత విస్తరించడంతో మరోసారి ఉద్రిక్తతలు రాజుకుంటున్నాయి. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఆదాయ మార్గాలను మిగతా 2లో

## త్వరలో భారత్‌కు జిన్‌పింగ్ 400 మంది బృందంతో!

- ఢిల్లీ: వచ్చే నెల ( సెప్టెంబర్) ఢిల్లీలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశాలున్నట్లు సమాచారం. అంతే కాకుండా ప్రధానితో ప్రత్యేక భేటీ సైతం జరగనున్నట్లు తెలుస్తోంది.



ఢిల్లీ: వచ్చే నెల ( సెప్టెంబర్) ఢిల్లీలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశాలున్నట్లు సమాచారం. అంతే కాకుండా ప్రధానితో ప్రత్యేక భేటీ సైతం జరగనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు మిగతా 2లో

## 'అర్హత లేని వ్యక్తులను కలవాలనుకున్నారు'



- రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితమన్న కిషన్‌రెడ్డి
- అమెరికా టూర్‌కు అనుమతి రాలేదని వెల్లడి
- అర్హత లేని వ్యక్తులతో భేటీ అవ్వాలనుకున్నారని వ్యాఖ్య
- మమ్దానీపై కిషన్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు
- సీఎం హోదాకు తగిన వారినే కలవాలని సూచన

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనపై చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంపై సీఎం చేసిన ఆరోపణలు అర్థరహితమని మండిపడ్డారు. ఢిల్లీలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్రం అనుమతి రాకముందే రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనను హడావుడిగా ఖరారు చేసుకున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి గతంలో మిగతా 2లో

## మూసీ ప్రాజెక్ట్ భూసేకరణను
# వేగవంతం చేయండి

- ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి... అంతా ఇన్‌స్టాగ్రామ్‌లో నడుస్తోంది
- సాంకేతికతను ఉపయోగించుకోకపోతే అవుట్‌డేట్ అవుతారు
- రూ.100 కోట్లకు ఎకరం అమ్మి సంకలు గుద్దుకున్నారు... నేను రూ.260 కోట్లకు అమ్మా
- సోషల్ మీడియాను బీఆర్ఎస్ బాగా ఉపయోగిస్తోంది... మనం చెక్ పెట్టకపోతే ఎలా?
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం
- మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
- మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.
- ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు.
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు.
- న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని ఆదేశించారు

**ఇది జెన్‌జీ యుగం**





మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని ఆదేశించారు.ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. మిగతా 2లో

## ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి
# సంక్షేమమే టీడీపీ ధ్యేయం




- కష్టకాలంలో అండగా నిలిచారు: చంద్రబాబు అరెస్టును గుర్తు చేసుకుని బళ్ళారిలో లోకేశ్ భావోద్వేగం
- రాయదుర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- రాయలసీమకు సుజ్లాన్ భరోసా.. రూ.10 వేల కోట్ల ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన
- రూ.10,000 కోట్ల పెట్టుబడితో 1,325 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- ప్రాజెక్టు ద్వారా 4,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు

ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన రంగం కొత్త ఊపు అందుకుంది. పవన విద్యుత్ రంగంలో రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి తరలివచ్చింది. అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గంలో ప్రఖ్యాత సుజ్లాన్ సంస్థ రూ.10,000 కోట్ల భారీ పెట్టుబడితో నెలకొల్పనున్న విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా వెనుకబడిన మిగతా 2లో

## క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు
# అండగా నిలబడాల్సిన సమయం

**స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం**

- స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావన్న జగన్
- కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు
- పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని హెచ్చరిక
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యాఖ్య



స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో ఈరోజు నిర్వహించిన మిగతా 2లో

## గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రాజెక్టులో తాటివనాల ప్రక్రియ షురూ



'గ్రేట్ గ్రీన్ వాల్' కార్యక్రమంలో భాగంగా తాటి వనాలను పెంచే కార్యక్రమం ప్రారంభమైంది

తీరప్రాంతం వెంబడి 5,499 హెక్టార్లలో తాటి వానాలను ఏర్పాటు చేస్తున్నామన్న పవన్

తుపాన్లు సంభవించినప్పుడు తీరప్రాంత గ్రామాలకు రక్షణ గోడలా పనిచేస్తాయని వెల్లడి

కఠిన తీరప్రాంత వాతావరణాన్ని తట్టుకునే శక్తి తాటిచెట్లకు ఉందని వ్యాఖ్య

రాష్ట్రంలోని సుదీర్ఘ తీరప్రాంతానికి సహజమైన మిగతా 2లో

## డబ్బు దురాశలో రాత్రికి రాత్రి భూములన్నీ పొంగులేటి 22ఏ లో పెట్టాడు

**ముఖ్యమంత్రి, పొంగులేటి ఏజెంట్లు కాలనీల మీద పడి తిరుగుతున్నరు : హరీశ్ రావు**

- కుత్బుల్లాపూర్‌లో 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానంద, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హాజరయ్యారు.
- పద్మారావు నగర్ ఫేజ్ 1 కాలనీకి చెందిన విజయ్ అనే వ్యక్తి చెబుతున్నడు.
- 58 సంవత్సరాల కింద లే అవుట్ అయిందన్నా.. నేను సెకండ్ పర్చేజర్‌ను (కొనుగోలుదారు). గిప్పుడు తీసుకొనిపోయి దాన్ని 22ఏలో పెట్టుడు.. ఇదేం పిచ్చితనం.. ఇదేం తుగ్లక్ చర్య అని చెప్తున్నడని అన్నారు.



కుత్బుల్లాపూర్‌లో 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానంద, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. పద్మారావు నగర్ ఫేజ్ 1 కాలనీకి చెందిన విజయ్ అనే వ్యక్తి చెబుతున్నడు. 58 సంవత్సరాల కింద లే అవుట్ అయిందన్నా.. మిగతా 2లో

## సాదిక్ ఖాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి



- కాకినాడ పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం విషాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు.
- ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ సాదిక్ ఖాన్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అతడికి సహకరించిన వారిని కూడా విచారించాలన్నారు.

కాకినాడ పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం విషాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు మిగతా 2లో

## పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు
# శాశ్వత పరిష్కారం చూపిస్తాం

**ఏపీ లోకాయుక్తగా జస్టిస్ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం**

- నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం
- 30 ఏళ్ల సంకల్పం సాకారం.. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం.. చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్
- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
- వెలిగొండ జలాలతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు వస్తాయని ధీమా




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టుపై కీలక ప్రకటన చేశారు. మిగతా 2లో

## మీరెన్ని కేసులు పెట్టినా.. నా గొంతు ఆగదు



- తనపై నమోదైన కేసులన్నీ ప్రస్తుతం ఎఫ్ఐఆర్ దశలోనే ఉన్నాయని, ఇప్పటివరకు ఛార్జ్‌షీట్లు దాఖలు చేయలేదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు అన్నారు.
- ఒకే ఘటనకు సంబంధించి పలు కేసులు నమోదు చేసి తనను వేధించాలని చూస్తున్నారని చెప్పారు.
- రాజకీయ విమర్శలు చేసినందుకే కేసులు పెడుతున్నారని, వాటికి భయపడేది లేదని స్పష్టం చేశారు. మిగతా 2లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## మేం సిద్ధం.. మా దాడి మొదలవుతుంది: ఇరాన్

దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా కొత్త ఆంక్షలను ప్రకటించింది. అయితే ఈ చర్యలకు తాము భయపడబోమని ఇరాన్ తేల్చిచెప్పింది. ఆంక్షలను ఎదుర్కొనేందుకు 'పూర్తిగా సిద్ధంగా ఉన్నామని' ప్రకటించడంతోపాటు.. అవసరమైతే అమెరికా ప్రయోజనాలు, కీలక ఇంధన మార్గాలపై ఎదురుదాడికి దిగుతామని హెచ్చరించింది.అమెరికా కొత్త ఆంక్షలపై ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘర్ ఘలీబాఫ్ తీవ్రంగా స్పందించారు. అమెరికా చేస్తున్న ఆంక్షల బెదిరింపులనూజావతీఘ్అశీఅ జుఒశీఅశీఎఅఒ ాబ్ఝర్ ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. ఇరాన్ ప్రధాన వాణిజ్య భాగస్వాములు కూడా అమెరికా ఒత్తిడికి తలొగ్గబోరని ధీమా వ్యక్తం చేశారు. అలాగే.. అమెరికా మరిన్ని దేశాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకునే స్థితిలో లేదని ఘలీబాఫ్ వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేస్తున్న దేశాలు అమెరికా హెచ్చరికలను పెద్దగా పరిగణనలోకి తీసుకోవడం లేదని తమకు సమాచారం అందుతోందన్నారు. దీంతో ఆంక్షల విషయంలో అమెరికా ఒత్తిడికి దీటుగా దౌత్య, ఆర్థిక మార్గాల్లో ప్రతిఘటనకు ఇరాన్ సిద్ధమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి.ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదానిజాదే అమెరికాకు మరింత ఘాటైన హెచ్చరిక జారీ చేశారు. కొత్త ఆంక్షలను ఎదుర్కొనేందుకు ఇరాన్ 'పూర్తిగా సిద్ధంగా ఉంది' అని ప్రకటించారు. అమెరికా తమపై ఆర్థిక దాడికి దిగితే.. తమ వద్ద కూడా ప్రతిస్పందించేందుకు అవసరమైన సాధనాలు ఉన్నాయని స్పష్టం చేశారు. "ఇక మేం కేవలం రక్షణాత్మక చర్యల కోసమే పరిమితం కాబోం. శత్రువులు మా నుంచి దాడిని ఎదురుచూడాల్సి ఉంటుంది" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. చైనా, రష్యాలు అమెరికా తాజా చర్యలను అంగీకరించలేదని, ఇతర దేశాలు కూడా వాషింగ్టన్ ఒత్తిడికి తలొగ్గకపోవచ్చని మదానిజాదే పేర్కొన్నారు.ఆర్థిక ఆంక్షల విషయంలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ హొస్సేన్ మొహెబ్బీ కూడా అమెరికాను హెచ్చరించారు. ఇరాన్ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటే.. అమెరికా కీలక ప్రయోజనాలు, ఇంధన రవాణా మార్గాలపై భారీ దెబ్బలు తప్పవని హెచ్చరించినట్లు ఇరాన్ మీడియా పేర్కొంది. అంతేకాదు.. గల్ఫ్ ప్రాంతం నుంచి చమురు ఎగుమతులను మరింత తగ్గించే అవకాశం ఉందని కూడా ఇరాన్ సంకేతాలు ఇచ్చింది. అదే జరిగితే ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇప్పటికే ఉద్రిక్తతలకు కేంద్రంగా మారిన హర్ముజ్ జలసంధిలో పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారే ప్రమాదం ఉంది.

## త్వరలో భారత్‌కు జిన్‌పింగ్ 400 మంది బృందంతో!

నెలకొన్న నేపథ్యంలో జిన్‌పింగ్ పర్యటన ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. 2020లో గల్వాన్ లోయ ఘర్షణల తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇరుదేశాలు సరిహద్దులో భారీగా సైన్యాన్ని, ఆయుధాలను మోహరించాయి. దానితో పాటు అరుణాచల్ ప్రదేశ్ విషయంతో చైనా తరచుగా కయ్యానికి కాలు దువ్వడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు భారత్‌లో జరిగే బ్రిక్స్ సదస్సుకు జిన్‌పింగ్ హాజరుకానున్నట్లు కథనాలు ప్రచురితమవుతున్నాయి. అంతేకాకుండా ఈ సారి ఆయన బృందంలో సుమారు 400 మంది అధికారులు ఉండవచ్చని తెలుస్తోంది. చివరిసారిగా 2019లో షీ జిన్‌పింగ్ చివరిసారిగా భారత్‌కు వచ్చినప్పుడు ఆయన వెంట వచ్చిన అధికారుల సంఖ్యతో పోలిస్తే ఇది రెండింతల కంటే ఎక్కువ. ఒక భారతీయ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, ప్రస్తుతం చైనా అధికారులు హోటళ్లు, ఇతర భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రోటోకాల్స్‌ను ఖరారు చేసే పనిలో బిజీగా ఉన్నాట్లు తెలిపారు. అయితే, షీ జిన్‌పింగ్ తుది ప్రయాణ వివరాలను చైనా ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అలాగే భారత్–చైనా మధ్య ఆయనకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మధ్య జరిగే అవకాశం ఉన్న ద్వైపాక్షిక సమావేశంపై సైతం ఇంకా తుది ప్రకటన రాలేదు.కాగా షీ జిన్‌పింగ్ భారత్ పర్యటనపై ఊహాగానాలు కొనసాగుతున్న సమయంలోనే, భారత జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ చైనాలో పర్యటిస్తున్నారు.మంగళవారం దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో సరిహద్దు సమస్యలు, భారత్–చైనా ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన విస్తృత అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

## 'అర్హత లేని వ్యక్తులను కలవాలనుకున్నారు'

అమెరికా, లండన్ సహా ఇతర దేశాలకు వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈసారి మాత్రం స్పష్టమైన పరిపాలనా కారణాలతో విదేశాంగ శాఖ అనుమతి ఇవ్వలేదని చెప్పారు. విదేశీ పర్యటనల్లో ముఖ్యమంత్రి ఎవరిని కలుస్తారు? ఆ సమావేశాలతో దేశానికి ఏమైనా ప్రయోజనం ఉందా? అనే అంశాలను విదేశాంగ శాఖ పరిశీలిస్తుందని వివరించారు.అమెరికా పర్యటనలో రేవంత్‌రెడ్డి అర్హత లేని వ్యక్తులను కలవాలని నిర్ణయించుకున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరించే, భారత్‌పై విమర్శలు చేసే వ్యక్తితో సమావేశం ఎందుకని ప్రశ్నించారు. ప్రధాని మోదీని ఉగ్రవాదితో పోల్చిన వ్యక్తి న్యూయార్క్ మేయర్ మమ్దానీ కాదా? అని నిలదీశారు. న్యూయార్క్‌లో హిందువుల పండుగలపై ఆంక్షలు విధించిన వ్యక్తితో సీఎం భేటీ కావడం ఏంటని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి తన హోదాకు తగిన వ్యక్తులతోనే చర్చలు జరపాలని కిషన్‌రెడ్డి సూచించారు. సీఎం స్వయంగా విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. పెట్టుబడుల కోసం అధికారుల బృందాన్ని పంపినా ప్రయోజనం ఉంటుందని చెప్పారు. 2005లో గుజరాత్ సీఎంగా ఉన్న నరేంద్ర మోదీ అమెరికా పర్యటనను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకున్న విషయాన్ని కూడా కిషన్‌రెడ్డి గుర్తు చేశారు.

## ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి సంక్షేమమే టీడీపీ ధ్యేయం

రాయలసీమ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.రాయదుర్గం నియోజకవర్గంలోని కనేకల్లు మండలం, హులికెర గ్రామం వద్ద ఈ భారీ ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. మొత్తం 1,325 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న ఈ పవన విద్యుత్ ప్రాజెక్టులను రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సుజ్లాన్ సంస్థ నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎ144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్'ను కూడా మంత్రి లోకేశ్ అధికారికంగా ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రాజెక్టుకు సంబంధించిన ఆడియో విజువల్ (ఏవీ) ప్రదర్శనను వీక్షించారు. అంతకుముందు బళ్లారి సమీపంలోని హలకుంది గ్రామంలో ఉన్న సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డును మంత్రి సందర్శించి, అక్కడి విండ్ టర్బైన్‌పై తన సంతకం చేశారు.ఈ సందర్భంగా సుజ్లాన్ ప్రతినిధులు ప్రాజెక్టు విశేషాలను మంత్రికి వివరించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో 1,700 మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యంతో అతిపెద్ద విండ్ భాగస్వామిగా ఉన్న సుజ్లాన్, తన కార్యకలాపాలను మరింత విస్తరిస్తోంది. 2030 నాటికి రాష్ట్రంలో అదనంగా మరో 5,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను స్థాపించడమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. పవన విద్యుత్ ఉత్పత్తిలో ఏపీని కీలక కేంద్రంగా మార్చేందుకు ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కీలక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జి. లక్ష్మీనారాయణ, స్థానిక ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం), అమిలినేని సురేంద్రబాబు (కల్యాణదుర్గం), దగ్గుపాటి వెంకట ప్రసాద్ (అనంతపురం అర్బన్) పాల్గొన్నారు. సుజ్లాన్ గ్రూప్ తరపున కో–ఫౌండర్, వైస్ ఛైర్మన్ గిరీష్ తంతి, సీఈవో అజయ్ కపూర్, అడ్వైజర్ వి.బి. రావు, ఇతర భాగస్వామ్య సంస్థలైన టాటా పవర్ ఎండీ సంజయ్ బంగా, టోరెంట్ పవర్ డైరెక్టర్ జిగీష్ మెహతా, వారీ ఎనర్జీస్ సీఎండీ హితేష్ దోషి, ఎన్ఆర్ఈడీసీఏపీ లిమిటెడ్ వీసీ, ఎండీ ఎమ్. కమలాకర బాబు, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## సాదిక్ ఖాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ సాదిక్ ఖాన్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అతడికి సహకరించిన వారిని కూడా విచారించాలన్నారు. బ్లాక్‌మెయిల్, బెదిరింపులు, ఆర్థిక దోపిడీ, బలవంతపు మత మార్పిడి వంటి ఆరోపణలు సహా అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని కోరారు. మహిళలు, యువతులపై వేధింపుల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, బాధితుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయరాదన్నారు. లవ్ జిహాద్ పేరుతో ఆరోపణలు ఎదురవుతున్న ఘటనలపై కూడా సమగ్ర విచారణ జరిపి, నేరం రుజువైతే కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. నూకరాజు కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ ప్రజల తరఫున పోరాడుతుందని, నేరస్థులకు రాజకీయ, సామాజిక, ఆర్థిక పలుకుబడి ఉన్నా చట్టం ముందు సమానమేనని మాధవ్ స్పష్టం చేశారు.

## మీరెన్ని కేసులు పెట్టినా.. నా గొంతు ఆగదు

తనపై నమోదైన కేసులన్నీ ప్రస్తుతం ఎఫ్ఐఆర్ దశలోనే ఉన్నాయని, ఇప్పటివరకు ఛార్జ్‌షీట్లు దాఖలు చేయలేదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. ఒకే ఘటనకు సంబంధించి పలు కేసులు నమోదు చేసి తనను వేధించాలని చూస్తున్నారని చెప్పారు. రాజకీయ విమర్శలు చేసినందుకే కేసులు పెడుతున్నారని, వాటికి భయపడేది లేదని స్పష్టం చేశారు.తనపై వరుస కేసుల వ్యవహారంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు మంగళవారం ఉదయం మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు సీఐడీతో పాటు మరో కేసు నమోదు చేశారని, ఇటీవల పట్టాభిపురం పోలీసులు కూడా తనపై కేసు పెట్టారని తెలిపారు. తన అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో 'ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన పార్టీ' అంటూ పాటను పోస్టు చేశానని చెప్పారు. చంద్రబాబు తరచూ 'గొడ్డలి పార్టీ' అంటూ విమర్శలు చేస్తున్న నేపథ్యంలో దానికి కౌంటర్‌గా 'వెన్నుపోటు పార్టీ' అంటూ రాజకీయ వ్యంగ్యంతో పోస్టు చేశానన్నారు.వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఏఐ వీడియోలతో అత్యంత అవమానకరంగా పోస్టులు పెట్టిన వారిపై తాను ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు కేసులు నమోదు చేయలేదని అంబటి ఆరోపించారు. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా? అని ప్రశ్నించారు. రాజకీయ విమర్శలు, వ్యంగ్యాలు ప్రజాస్వామ్యంలో సాధారణమేనన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా ఎందుకు వ్యవహరించలేకపోతున్నారని అంబటి నిలదీశారు."రాజకీయ విమర్శలు చెయ్యకూడదా?. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆయనపై వ్యంగంగా అనేక చర్యలు కనిపించాయి. ఎన్టీఆర్‌ను పోలిన వేషధారణతో క్యారెక్టర్‌తో హీరో కృష్ణ ఏకంగా సినిమాలు తీశారు. ఆ కాలంలో ఇలాంటివేవీ జరగలేదే" అని అంబటి గుర్తు చేశారు.

# మూసీ ప్రాజెక్ట్ భూసేకరణను వేగవంతం చేయండి

కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు.మంగళవారం బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, ఎవీణూ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఇది జెన్‌జీ యుగమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టుకుని వినియోగించుకోకపోతే కాలం చెల్లినవారవుతారని (అవుట్‌డేట్) ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'సోషల్ మీడియా విస్తృతంగా వ్యాపిస్తోంది. ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి. ఇప్పుడు యువత ఇన్‌స్టాగ్రాంలో హల్‌చల్ చేస్తోంది. మనం కూడా ఆ బాట పట్టాలి. ఇన్‌స్టాగ్రాం ఖాతాలు తెరిచి ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రచారం చేయాలి' అని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఆయన దిశానిర్దేశం చేశారు. రేవంత్ సోమవారం విలేకరుల సమావేశం అనంతరం కాసేపు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమై తాజా రాజకీయ పరిణామాల గురించి చర్చించారు.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాను బీఆర్ఎస్ విస్తృతంగా వినియోగిస్తోందని, దీనికి చెక్ పెట్టేలా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పనిచేయాలన్నారు. 'నాడు ఎకరం రూ.100 కోట్లకు అమ్మితేనే సంకలు గుద్దుకున్నారు. కానీ నేను ఎకరం రూ.260 కోట్లకు అమ్మా. రాష్ట్రంలో రియల్‌ఎస్టేట్ రంగం ఊపందుకుంటోంది. ఇటీవలి కాలంలో రియల్ కార్యకలాపాలు 18 శాతం పెరిగాయని నివేదికలు చెపుతున్నాయి. ఇవేవీ సోషల్‌మీడియాలో కనిపించవు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ కోసం స్మార్ట్ కార్డులు తెచ్చాం.కానీ సంగారెడ్డిలో పంపిణీ చేసిన ఆ ఒక్క రోజే ప్రచారం జరిగింది. కానీ, ఆ తర్వాత అందరూ మర్చిపోయారు' అని చెప్పారు. ఎమ్మెల్యేలందరూ వారి కార్యక్రమాలతోపాటు రాష్ట్ర పార్టీ, ఏఐసీసీ కార్యక్రమాలను కూడా సోషల్ మీడియాలో పెట్టాలని, ఇందుకోసం ఎమ్మెల్యేల దగ్గర పనిచేసే సిబ్బందికి ఐ అండ్ పీఆర్ శాఖతో ఓరియంటేషన్ క్లాస్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మనందరం కలిసి పనిచేసినట్లే వచ్చే ఎన్నికల్లో కూడా పనిచేస్తే 100కు పైగా సీట్లు గెలుస్తామన్నారు. అలాగే, 22ఏ భూముల గురించి ఎవరూ మాట్లాడొద్దని. ఇది మన హయాంలోనే వచ?చంది కాదని, ఈ సమస్య బీఆర్ఎస్ హయాంలో కూడా ఉందని చెప్పారు. ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

వివాదాలొద్దు...

ఎమ్మెల్యేలందరూ వివాదాల జోలికి వెళ్లకుండా నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ సూచించారు. తమ తమ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిధులను గ్రీన్ చానల్ ద్వారా విడుదల చేస్తామని, వెంటనే ఆ పనుల మీద దృష్టి పెట్టాలని సూచించారు. వచ్చే నెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, కార్యక్రమ నిర్వహణకు సంబంధించి విప్‌లు సభ్యులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, విప్‌లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, వీర్లపల్లి శంకర్, ప్రేమ్ సాగర్ రావు, నవీన్ యాదవ్, మట్టా రాగమయి, మందుల సామేల్, వెడ్మ బొజ్జు, కోరం కనకయ్య, తోట లక్ష్మీకాంతరావు, రాందాస్ నాయక్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్, బత్తుల లక్ష్మారెడ్డి, మనోహర్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, కె.ఆర్.నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మురళీ నాయక్, యశస్విని రెడ్డి, ఎంపీలు కడియం కావ్య, రఘువీర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారం లేకపోతే ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నామో అందరికీ తెలుసునని డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యానించారు. అధికారం వచ?చన తర్వాత కష్టపడుతున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ఒకరిద్దరి ప్రయోజనాల కోసం పార?టని, ప్రభుత్వాన్ని ఫణంగా పెట్టుకోలేమని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టేలా అందరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ తనపై చేసిన ఆరోపణలు, విమర్శలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా స్పందించడానికి నిరాకరించారు.

# పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 30 ఏళ్ల క్రితం తాను తీసుకున్న సంకల్పం ఇప్పుడు నెరవేరిందంటూ పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు మంగళవారం 'ఎక్స్' వేదికగా తన భావాలను పంచుకున్నారు. "వెలిగొండ జలసిరులు–అభివృద్ధికి రెక్కలు" అంటూ ట్వీట్ చేశారు. 30 ఏళ్ల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు తాను శంకుస్థాపన చేసిన ఫొటోను కూడా ఈ సందర్భంగా జత చేశారు.ప్రతి రైతు పొలానికి నీరు అందించడంతో పాటు ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాలన్నదే తన సంకల్పమని చంద్రబాబు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి సాగునీరు, తాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలకు ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించి, ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని సీఎం తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం విజయవాడ లోక్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆయనతో ఏపీ లోకాయుక్తగా ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై జస్టిస్ మల్లిఖార్జునరావుకు అభినందనలు తెలిపారు. లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ మల్లిఖార్జునరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లోక్ భవన్ లో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు గవర్నర్, ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, న్యాయశాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 1996లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తానే శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, మళ్లీ తన చేతుల మీదుగానే ప్రారంభించడంపై ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. 'వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు' అంటూ ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు.ఈ చారిత్రక ఘట్టానికి మార్కాపురం జిల్లా వేదిక కానుందని, ఈ సందర్భంగా నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్–1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందిస్తున్నామని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం తాను తీసుకున్న సంకల్పం నేడు సాకారమైందని, తీవ్ర కరవు ప్రాంతమైన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో ఇది గొప్ప మార్పు తీసుకువస్తుందని అన్నారు. ఈ మేరకు 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన నాటి ఫొటోను ప్రస్తుత ట్వీట్‌కు జత చేశారు.ఈ ప్రాజెక్టుతో తరతరాలుగా కరవుతో పోరాడుతున్న ప్రజలకు శాశ్వత ఉపశమనం కలుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఫేజ్–1తో 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్–2 పూర్తయితే మరో 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. కేవలం సాగునీరే కాకుండా, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి, పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. "దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ ఒక వెలుగుల దండ అవుతుంది" అని ఆయన అభివర్ణించారు.ప్రాజెక్టుతో పాటు ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.1 లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. బెంగళూరు–అమరావతి హైవే, రామాయపట్నం పోర్టులతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుస్తామని చెప్పారు. "ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా... ఇదే 'సీబీఎన్ అనే నేను' సంకల్పం" అని చంద్రబాబు తన ట్వీట్‌లో స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ 'నేను...' అనే స్ఫూర్తితో పనిచేసి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.వెలిగొండ జలసిరులు.. 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పమంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. సంకల్పం నెరవేరిందంటూ ఎక్స్ వేదికగా ఆయన తన భావాలను వ్యక్తం చేశారు. ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం కాబోతోంది. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. రైతుల పొలాలకు నీరు, యువకులకు ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా సంకల్పించానని చెప్పారు. పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలను ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత సమస్య చూపిస్తామంటూ హామీ ఇచ్చారు. ఇంటింటికి కుళాయి ద్వారా ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత సమస్య చూపిస్తామంటూ సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. 30 ఏళ్ల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు తాను శంకుస్థాపన చేసిన ఫొటోను ఆయన జతచేశారు.అభివృద్ధి చేసిన 'గౌర్మే పాప్‌కార్న్‌కా' సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. కేవలం 11 ఏళ్లలో ఈ సంస్థ దేశానికి 125 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ.1000 కోట్లకు పైగా) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది. 2014లో ప్రారంభమైన ఈ సంస్థ, నేడు ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రంగా ఎదగడం, 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులతో 40,000 ఎకరాల్లో సాగు చేస్తూ దేశంలోని 3,400 సినిమా థియేటర్లకు పాప్‌కార్న్‌ను సరఫరా చేయడం అసాధారణ విజయమని కొనియాడారు. సంస్థ ఎండీ పట్టాభిరామారావు గారి కుటుంబానికి వ్యాపార దక్షత, రైతులను ఆదుకునే వారసత్వం ఉన్నాయని గుర్తుచేశారు.

# క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన సమయం

సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకు సంబంధించినవి మాత్రమే కావని... క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన కీలక సమయమని జగన్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు చూశామన్న ఆయన.. ఈసారి ప్రతి స్థానంలోనూ సమర్థులైన, బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని సూచించారు. అవసరమైతే నాయకులు తమ కుటుంబ సభ్యులను సైతం బరిలోకి దించేందుకు వెనకాడకూడదని పిలుపునిచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని... ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అక్కడి కో–ఆర్డినేటర్లు భవిష్యత్తులో అసెంబ్లీ అభ్యర్థులుగా కొనసాగలేరని హెచ్చరించారు.పార్టీ కేడర్ బలోపేతం కోసం 14 నుంచి 15 లక్షల క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు కార్డులు సిద్ధమయ్యాయని... సెప్టెంబరు 5 నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'వెన్నుపోటు పార్టీ -- వెన్నుపోటు పాలన' అనే నినాదంతో గ్రామ స్థాయిలో వైసీపీ – కూటమి పాలన మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.కార్యకర్తలను రక్షించుకోవడానికి నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్, మీడియా సెల్స్‌ను బలోపేతం చేయాలని... అవసరమైతే కేసులు హైకోర్టు వరకు తీసుకెళ్లేలా సమన్వయ వ్యవస్థ ఉండాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని, 'జగన్ 2.0 సూపర్ యాప్', యూట్యూబ్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతూ, రాజకీయ ఒత్తిళ్లతో చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారుల పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి, భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు తమ ఈగోలను పక్కనపెట్టి, రాబోయే 60–70 రోజులు నియోజకవర్గాల్లోనే ఉంటూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఈ ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆయన జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను తక్షణమే ముమ్మరం చేయాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లు, ప్రత్యేక రెస్క్యూ బృందాలతో పాటు మెరైన్ పోలీసులు, కోస్ట్ గార్డ్, స్థానిక మత్స్యకారుల సహాయాన్ని కూడా తీసుకోవాలని సూచించారు.కాకినాడ గ్రామీణ మండలం సూర్యారావుపేట పరిధిలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద ఆదివారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. చీడిగ గ్రామానికి చెందిన కవల సోదరులు అనసూరి వీరబాబు, శ్రీగణేశ్ సాయిరామ్.. తమ స్నేహితులైన పడాల యువకిశోర్ (ఇంద్రపాలెం), కాదా ఆదిత్య వెంకట సందీప్ కుమార్‌తో కలిసి సముద్ర స్నానానికి వెళ్లారు. వీరంతా స్నానం చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద కెరటం వీరబాబు, యువకిశోర్‌ను సముద్రంలోకి లాక్కెళ్లింది.ప్రమాదాన్ని గమనించిన బీటెక్ విద్యార్థి శ్రీగణేశ్ సాయిరామ్, మరో ఇంటర్ విద్యార్థి సందీప్ కుమార్ సురక్షితంగా బయటపడ్డారు.

# డబ్బు దురాశలో రాత్రికి రాత్రి భూములన్నీ పొంగులేటి 22ఏ లో పెట్టాడు

నేను సెకండ్ పర్చేజర్‌ను (కొనుగోలుదారు). గిప్పుడు తీసుకొనిపోయి దాన్ని 22ఏలో పెట్టుడు.. ఇదేం పిచ్చితనం.. ఇదేం తుగ్లక్ చర్య అని చెప్తున్నడని అన్నారు.చంద్రశేఖర్ ముదిరాజ్ స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ.. మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే విల్లాకు రూ.30 వేలు, ప్లాటుకు రూ.30 వేలు ఆ పైసలు తీసుకుపోతనే గవర్నమెంట్‌లో పని అయితది.. ఏజెంట్లు తిరుగుతున్నరన్నా అని చెప్తున్నడు. అంటే 22ఏలో పెట్టుడు ముఖ్యమంత్రి, పొంగులేటి ఏజెంట్లు ఇవాళ కాలనీల మీద, గ్రామాల మీద పడి తిరుగుతున్నరు. మీరు డబ్బులు ఇయ్యండి.. 22ఏలో నుంచి తీసేస్తమంటురన్నాడని హరీశ్ రావు తెలిపారునిన్న ఒకాయన తెలంగాణ భవన్‌కు వచ్చిండు.. అమీన్‌పూర్ అనుకుంటా..మా భూమి ఎందుకు 22ఏలో పెట్టిర్రు అని ఎమ్మార్వో దగ్గరకు పోయిండట. మాకు తెల్వదు.. ఆర్డీవోను పోయి అడుగుపో అన్నడట. ఆర్డీవో దగ్గరకు పోతే పోయి కలెక్టర్‌ను అడుగుపో అన్నడట. ఇది నేను కాదు.. గవర్నమెంట్ నిర్ణయం తీసుకున్నది. గవర్నమెంట్‌ను అడుగుపో అన్నడట. బయటకు వచ్చినంక ఓ బ్రోకర్ కలిసిండట. చూడు బై వట్టిగా తీసేస్తరా..? బర్రె పాలు ఉత్తగనే ఇస్తదా.. సొప్ప వేస్తేనే పాలు ఇస్తది. గదేందో చూసుకోపో అంటుండట. ఈ 22ఏ వెనుకున్న కథేందంటే కమీషన్లు దొబ్బుడని హరీశ్ రావు ఫైర్ అయ్యారు.ఎవడు ఈ భూములను నిషేధిత జాబితాలో పెట్టమని చెప్పాడని హరీశ్ రావు ప్రశ్నించారు. ఇన్ని లక్షల మంది నిద్ర లేని రాత్రులు గడపడానికి కారకుడైన వాడిని శిక్షించాలి ఈ భూములను రేపు నిషేధిత జాబితా నుండి తీసేసినా, మళ్లీ పెడతారేమో అని భయపడి కొనడానికి ఎవరైనా ముందుకు వస్తారా..? ఇవాళ ఆస్తుల విలువ పడిపోయి.. ఇంతమందిని ఆగం చేయడానికి కారణమైనోడు ఎవడో తెలియాలి కదా.. అన్నారు. దీనిపై ఎంక్వైరీ జరగాలా.. వద్దా..? అందుకే దీని మీద తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టామంటున్నారు. మర్యాద కొద్దీ తీసి.. తప్పు చేసిన వాడిని శిక్షించి నిర్ణయం తీసుకుంటే మీరు బతుకుతరు. పరిష్కరించకపోతే ఈ ప్రజల పాదాల కింద నలిగి చస్తరు జాగ్రత్త అని హెచ్చరించారు.కుత్బుల్లాపూర్‌లో 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానంద, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇన్ని వందల మంది ఇన్ని కాలనీల ప్రెసిడెంట్లు మా భూములు 22ఏలో పెట్టారని ఇక్కడికి ఎందుకు వచ్చారని అడుగుతున్నా..? అంటే పెట్టుడు నీ వంతు.. దరఖాస్తులు పెట్టి ఆఫీసుల చుట్టూ తిరుగుడు ప్రజల వంతా.. తప్పు చేసింది నువ్వు.. చేసిన తప్పును నువ్వే సవరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని డిమాండ్ చేశారు.ప్రజలెందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పెట్టాలి. ప్రజలకెందుకు శిక్ష.. ప్రజలెందుకు ఆఫీసుల చుట్టూ తిరగాలి అని హరీశ్ రావు ప్రశ్నించారు. ఇవాళ ఒక భూమి, రెండు భూములను కాదు.. లక్షలాది మంది ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రి నిషేధిత జాబితాలో పెట్టి కంటినిండా నిద్రలేకుండా చేశారన్నారు. తప్పు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిదని.. నువ్వు తప్పు చేస్తే ప్రజలకు శిక్ష ఎందుకు అని హరీశ్ రావు ప్రశ్నించారు. తప్పు ప్రభుత్వానిది.. శిక్ష ప్రజలదా.. నువ్వు రాత్రికి రాత్రి అత్యాశకు పోయి.. డబ్బులు సంపాదించాలనే దురాశలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ భూములన్నీ 22ఏలో పెట్టిండు.నీ డబ్బు దురాశనే నీ దు:ఖానికి ఏదో ఒక రోజు కారణమవుతదని మిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ అని వారించారు. దురాశ ఎన్నటికైనా చేటే.. నువ్వు ఈ భూములన్నీ 22ఏలో పెట్టాలే.. కమీషన్లు క?ట్టాలే. 30 శాతం వసూలు చేయాలని చేసిన ఒక కుట్రతో ఇవాళ లక్షలాది మంది ప్రజల జీవితాలు ఆగమైనయన్నారు.

# గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రాజెక్టులో తాటివనాల ప్రక్రియ షురూ

రక్షణ కవచాన్ని ఏర్పరచేందుకు 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టులో భాగంగా తాటివనాలను పెంచే ప్రక్రియను ప్రారంభించి నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. తీరప్రాంతం వెంబడి సుమారు 5,499 హెక్టార్ల పరిధిలో ఈ తాటి వనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.ప్రస్తుతం తాటికాయల సీజన్ నడుస్తుండటంతో, అటవీశాఖ ద్వారా తాటి గింజలను సేకరించి తీరప్రాంతాల్లో నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రకృతి విపత్తులు, తుపాన్లు సంభవించినప్పుడు ఉగ్రరూపం దాల్చే ఈదురుగాలుల నుంచి తీరప్రాంత గ్రామాలకు ఈ తాటివనాలు ఒక సహజ రక్షణ గోడలా పనిచేస్తాయని పవన్ కల్యాణ్ తెలిపారు.తీరప్రాంతాల్లో ప్రత్యేకంగా తాటిచెట్లనే ఎంచుకోవడానికి గల కారణాలను వివరిస్తూ... ఉప్పునీరు, హోరు గాలులు ఉండే కఠినమైన తీరప్రాంత వాతావరణాన్ని తట్టుకుని నిలబడే శక్తి తాటిచెట్లకు మాత్రమే ఉంటుందన్నారు. ఇసుక, బుసక, ఉప్పు నేలలతో పాటు ఒండ్రు నేలల్లో సైతం ఇవి పెరుగుతాయని పేర్కొన్నారు. తాటిచెట్లు బాగా ఎత్తుగా పెరిగే లక్షణం కలిగి ఉండటం వల్ల సముద్ర గాలులను సమర్థవంతంగా అడ్డుకుంటాయని, అంతేకాకుండా వీటి వేర్లు నేలను బలంగా పట్టి ఉంచడం ద్వారా తీరం కోతకు గురికాకుండా కాపాడుతాయని ఉపముఖ్య మంత్రి వివరించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో తాటివనాలను పెంచే ప్రక్రియ మొదలైనట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న సుదీర్ఘ తీరప్రాంతానికి సహజమైన రక్షణ కవచంలో భాగంలో ఈ గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును చేపట్టామని తెలిపారు. తీరప్రాంతం వెంబడి సుమారు 5,499 హెక్టార్ల పరిధిలో తాటివనాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాటికాయల సీజన్ జరుగుతుండటంతో.. తాటి గింజల్ని సేకరించి.. వాటిని తీరప్రాంతంలో నాటేందుకు అటవీశాఖ శ్రీకారం చుట్టిందని పవన్ వివరించారు. ప్రకృతి విపత్తులు సంభవించినపుడు ఈ తాటివనాలు తీరప్రాంత గ్రామాలకు ఈదురుగాలుల నుంచి రక్షణనిస్తాయన్నారు. తాటివనాలనే ఏర్పాటు చేయడానికి గల కారణం.. అవి ఉప్పునీరు, హోరు గాలులతో ఉండే తీరప్రాంతాల్లోని కఠిన వాతావరణ పరిస్థితుల్ని తట్టుకుని నిలబడుతాయని తెలిపారు. ఇసుక, బుసక, ఉప్పు నేలలు, ఒండ్రు నేలల్లో కూడా పెరిగే సామర్థ్యం తాటిచెట్టుకు ఉందన్నారు. ఎత్తుగా పెరిగే లక్షణం ఉండటంతో సముద్ర గాలులకు సహజ నిరోధక వ్యవస్థగా పనిచేస్తుందన్నారు. అలాగే తాటివేర్లు నేలను గట్టిగా పట్టి ఉండటం వల్ల తీరం కోతకు గురికాకుండా కూడా ఉంటుందన్నారు.మద్యం బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# బోళ్ల గంగారావు కుమార్తె వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 26 ( లోకల్ గైడ్ ) : వైరా మిట్టపల్లి ఫంక్షన్ హాల్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు కుమార్తె మౌనిక వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వధూవరులకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మ రోశయ్య, వీరబాబు, కారేపల్లి మండల నాయకులు అజ్మీర వీరన్న, భూక్య రాంకిషోర్, ఏన్కూర్ మండల నాయకులు బానోత్ సురేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రైతు బాటకు జేసీబీ బాటలు.. సర్పంచ్ మాతృ నాయక్ చొరవ

**పొలాలకు వెళ్లే డొంకదారిని అభివృద్ధి చేసిన గ్రామపంచాయతీ.. రైతుల్లో హర్షం**



**ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 26 ( లోకల్ గైడ్ ) :** దుబ్బ తండా గ్రామంలో రైతుల పొలాలకు వెళ్లే రహదారి సమస్యకు గ్రామ సర్పంచ్ అంగోత్ మాతృ నాయక్ చొరవతో పరిష్కారం లభించింది. గ్రామంలోని ముందు బజార్ ప్రాంతం నుంచి చేను పొలాలకు వెళ్లే డొంకదారి సరిగా లేకపోవడంతో రైతులు, వ్యవసాయ కూలీలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ మాతృ నాయక్ వెంటనే స్పందించి జేసీబీ సహాయంతో రహదారి అభివృద్ధి పనులు చేపట్టారు. రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేలా దారిని చదును చేయడంతో పాటు రాకపోకలకు అనుకూలంగా రహదారిని తీర్చిదిద్దారు. ముఖ్యంగా వర్షాకాలంలో బురద, గుంతల కారణంగా రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగా రహదారి పనులు చేపట్టడం పట్ల గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు.

**రైతు సంక్షేమమే లక్ష్యంగా.. అభివృద్ధి పనుల్లో ముందడుగు**

గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి సర్పంచ్ మాతృ నాయక్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేసిన వెంటనే స్పందించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రైతుల పొలాలకు వెళ్లే దారిని అభివృద్ధి చేయడం ద్వారా వ్యవసాయ పనులకు, పంటల రవాణాకు మరింత సౌకర్యం కలుగుతుందని అన్నారు. గ్రామాభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుని సర్పంచ్ మాతృ నాయక్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని, ఇదే విధంగా గ్రామంలోని ఇతర సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యులు గుగులోతు హరి, బానోతు శ్రీరాములు, గుగులోతు చిన్న, ధరావత్ నందు తదితరులు పాల్గొన్నారు.

## హర్షికేతన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ కు ఘన ఆహ్వానం

**కలెక్టర్ దివాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూరపాటి సురేష్ చమార్**

**హర్షికేతన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవానికి కలెక్టర్ కు ఆహ్వానం – అభినందించిన జిల్లా కలెక్టర్ దివాకర్**





**ఖమ్మం,ఆగస్టు,26:: లోకల్ గైడ్:** మధిర లో సేవా కార్యక్రమాలే లక్ష్యంగా నూతనంగా ఏర్పాటు కానున్న హర్షికేతన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ గారికి ఘనంగా ఆహ్వానం పలికారు ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూరపాటి సురేష్ చమార్ ఈరోజు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దివాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, ఫౌండేషన్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ద్వారా చేపట్టబోయే సేవా కార్యక్రమాలు, విద్య, వైద్య, సామాజిక సేవా లక్ష్యాలను కలెక్టర్ గారికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ హర్షికేతన్ ఫౌండేషన్ సేవా ఆలోచనను అభినందిస్తూ, ఇలాంటి సేవా సంస్థలు సమాజానికి ఎంతో అవసరమని, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారని కూరపాటి సురేష్ చామారు గారు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ "పేద విద్యార్థులకు చదువు, నిరుపేదలకు అండగా నిలవడం, సామాజిక చైతన్యమే లక్ష్యంగా హర్షికేతన్ ఫౌండేషన్ ను ప్రారంభిస్తున్నాం. జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం మాకు గర్వకారణం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్‌పై నిర్వహించే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రతి ఓటరు అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలి.**

**జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్**



**కామారెడ్డి జిల్లా, ఆగస్టు 26 లోకల్ గైడ్:** కామారెడ్డి: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో గురువారం, 27.08.2026న గ్రామ సభలునిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సభల్లో ముసాయిదా ఓటరు జాబితాను బహిరంగంగా చదివి వినిపించడంతో పాటు, జాబితాలోని వివరాలను ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు.మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, నివాసం మారిన ఓటర్ల వివరాలు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓటర్ల వివరాలు, గైర్హాజరైన ఓటర్ల జాబితాలను కూడా గ్రామ సభల్లో చదివి వినిపిస్తారని తెలిపారు.ప్రతి ఓటరు, గ్రామ ప్రజలు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరై ఓటరు జాబితాను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. తమ పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా, పేరు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.గ్రామ సభల్లో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితర అధికారులు పాల్గొని నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ, అభ్యంతరాల నమోదు, పరిష్కార విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే గ్రామ సభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా సక్రమంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు మరియు పునరావృత నమోదులను గుర్తించేలా ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కీలకమని, అందువల్ల 27.08.2026న నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు తప్పనిసరిగా హాజరై ఓటరు జాబితాను పరిశీలించి తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ విజ్ఞప్తి చేశారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రఘునాథపాలెం మండలం జింకలతాండలో 13 ఎకరాల్లో గురుకుల పాఠశాల**

**నిరుపేద విద్యార్థులకు 10 శాతం ఉచిత సీట్లు**

**స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన మంత్రి**





**ఖమ్మం, ఆగస్టు- 26: లోకల్ గైడ్:** గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా రఘునాథపాలెం మండలం జింకలతండాలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి బుధవారం భూమిపూజ, శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 13.10 ఎకరాల్లో స్వామి నారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నారన్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు, విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ రూపుదిద్దుకోనుందని తెలిపారు.విద్యతో పాటు మానవతా విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యాబోధన సాగనుందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుందన్నారు.తెలంగాణలో స్వామినారాయణ గురుకుల్‌కు ఇది 5వ విద్యాసంస్థ అని మంత్రి అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారన్నారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ విద్యాసంస్థ ఏర్పాటు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని, స్వామినారాయణ గురుకుల్ విద్యా విధానం ఈ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్వామీ నారాయణ్ గురుకుల్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

**గణేష్ నిమజ్జనం సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి**

**వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి**

**నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లు, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలి**

**కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్, తీర్థాల వద్ద గణేష్ నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, ఆగస్టు-26: లోకల్ గైడ్:** ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు నది పరిసరాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనువైన ప్రదేశం, నీటి మట్టం, రహదారి మార్గాలు, వాహనాల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారులు, స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్ వద్ద నీటి మట్టాన్ని, గణేష్ నిమజ్జనానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిమజ్జనం ప్రదేశాలను సమగ్రంగా పర్యవేక్షించి ప్రజలకు అనువుగా తుది నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, తగినంత లైటింగ్, బ్యారికేడ్లు, తాగునీటి సరఫరా, మొబైల్ టాయిలెట్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన రక్షణ పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, ప్రధాన మార్గాల్లో పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించి, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సమన్వయంతో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామాంజనేయులు, ఇరిగేషన్ సీఈ వసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏసిపి లు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి మార్కండేయస్వామిత్సవాలు



**నారాయణపేట ఆగస్టు 26:** నారాయణపేట పట్టణంలో ని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఉత్సవాలు ఈనెల 27 నుంచి రెండు రోజులు పాటు పద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని నిర్వహించనున్నారు.ఉత్సవాల సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజల తో పాటు యజ్ఞం, యజ్ఞో పవిత ధారణ, స్వామి వారి పల్లకి సేవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భక్తులు సహకరించాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు క్యాతన్ రఘునాథ్ కోరారు.స్వామి వారి వేడుకలను ఘనంగా చేపట్టేందుకు ప్రతి ఒక్కరు విరాళాలు అందించి సహక రించాలని అన్నారు. 27 28 తేదీల్లో జరిగే రాఖీ పౌర్ణమి వేడుకల్లో ప్రతి ఒక్కరు తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ కార్యదర్శి తిలక్ బాబు, ఉపాధ్యక్షులు తాటి కృష్ణ , కర్లి శేఖర్ తదిత రులు పాల్గొన్నారు.



ఫోటో రైట్ అప్: 1.మార్కండేయ స్వామి మూలవిరాట్, 2.మార్కండేయ స్వామి ఆలయం

# మతసామరస్యానికి ప్రతీక నారాయణపేట

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట ఆగస్టు 26: నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం మిలాద్-ఉన్-నబి పండుగ ను పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ ఘనంగా, శాంతియుత వాతావరణం లో జరిగింది. ర్యాలీ సంద ర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మెయిన్ చౌక్ వద్ద పాల్గొని ముస్లింలకు మిలాద్-ఉన్-నబి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూమిలాద్-ఉన్-నబి పండుగ శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ, ఐక్యత, స్నేహభావం తో జీవించాలని సూచించా రు.నారాయణపేట జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని, హిందూ, ముస్లిం సోదరులు భిన్న త్వంలో ఏకత్వాన్ని చాటు తూ అన్ని పండుగలను పరస్పర సహకారంతో, సోదరభావంతో నిర్వహిం చుకోవడం అభినందనీ యమని ఎస్పీ పేర్కొన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.మిలాద్-ఉన్-నబి ర్యాలీ సందర్భంగా జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ మార్గమంతా కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ర్యాలీ సజావుగా జరిగేలా పోలీసులు నిరంత రం పర్యవేక్షణ చేపట్టారు. ముఖ్య కూడళ్లు, ర్యాలీ మార్గాల్లో ప్రత్యేక బందో బస్తు ఏర్పాటు చేసి ఎలాం టి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టా రు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్, డీసీఆర్‌బీ డీఎస్పీ మహేష్, సీఐలు శివశంకర్, రవి బాబు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, శిరీష, కృష్ణ చైతన్య, పోలీసు సిబ్బంది, హిందూ, ముస్లిం మత పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 2.బందోబస్తు పర్యవేక్షించిన ఎస్పీ

# ఇప్పుడే జోరందుకున్న గణేష్ విక్రయాలు

**పేటలో ఆకట్టుకుంటున్న వినాయక విగ్రహాలు**



**నారాయణపేట ఆగస్టు 26:** నారాయణపేట జిల్లా కేంద్రంలో వినాయక విగ్రహాల విక్రయాలు ఇప్పుడే జోరందుకున్నాయి.వచ్చే నెల 4న వినాయక చవితి విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా నిర్వాహకులు ఇప్పుడే తమకు నచ్చిన వినాయక విగ్రహాలను బుక్ చేసుకుంటున్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో వినాయక ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుపుకుంటారు.దాంతో వివిధ భంగిమల్లో ఆకృతలతో ఉన్న విగ్రహాలను పోటీ పడి కొనేందుకు నిర్వాహకులు ముందుకు వస్తూ తమకు నచ్చిన వినాయక విగ్రహాలను బుక్ చేసుకుంటు న్నారు.స్థానిక బాబా టాకీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల విక్రయ కేంద్రంలో రకరకాల ఆకృ తులు,ఆకర్షించే విగ్రహాలను ఒక ఫిట్ నుంచి 15 ఫిట్స్ ఎత్తువరకు విగ్రహాలు విక్రయానికి ఏర్పాటు చేశా రు.ఆకర్షణీయమైన విగ్రహాలను ఆకర్షణీయ ధరలకు విక్రయిస్తుండ డంతో నిర్వాహకులు విగ్రహాలను కొని బుక్ చేసుకునేందుకు బారులు తీరుతున్నారు.

# ముఖ్య శిక్షక్ కుమారుని పెళ్ళిలో బిజెపి నేతల సందడి



నారాయణపేట ఆగస్టు 26: మాగనూరు శ్రీ లక్ష్మి నర్సిం హా స్వామి దేవాలయం లో బుధవారం ఆర్ ఎస్ ఎస్ ముఖ్య శిక్షక్ పని చేసిన అయోధ్య కరసేవకుడు పూజారి కృష్ణయ్య కుమా రుడి పూజారి రాకేష్ పెళ్లి లో బీజేపీ రాష్ట్ర నాయకులు సందడి చేశారు.ఈ వివాహంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొండయ్య, రతంగ్ పాండు రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పగుడా కుల శ్రీనివాస్, సోమశేఖర్ గౌడ్, జయనంద్ రెడ్డి, నారాయణ, అశోక్ గౌడ్ రాంగోపాల్ శెట్టి బ్యాటరీ రాజు, నరేందర్ సాగర్ లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఫోటో రైట్ 4:పెళ్లి వేడుకలో పాల్గొన్న బిజెపి నాయకులు

## ముదిరాజ్ హక్కులపై అసెంబ్లీలో మాట్లాడాలి: హరీశ్‌రావుకు వినతిపత్రం

**బీసీ 'ఏ'లోకి మార్చే హామీని వెంటనే అమలు చేయాలి: ముదిరాజ్ హక్కుల సాధన సమితి**



**సిద్దిపేట ఆగస్ట్ 26(లోకల్ గైడ్):** ముదిరాజులను బీసీ 'డి' నుంచి బీసీ 'ఏ'లోకి మారుస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ముదిరాజుల హక్కులు, మత్స్యకారుల సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం చేపపిల్లల పంపిణీతో పాటు టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలు, చేపలు పట్టే పరికరాలు, ఇతర సామాగ్రి అందించే కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులు, ముదిరాజుల సంక్షేమానికి కొత్త పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు.చేపపిల్లల పంపిణీ కార్యక్రమం కూడా సక్రమంగా అమలు కాకపోవడంతో మత్స్యకారుల కుటుంబాలు నష్టపోతున్నాయని ఆరోపించారు. ముదిరాజులకు బీసీ 'ఏ' రిజర్వేషన్ కల్పించడంతో పాటు మత్స్యకారుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, పెండింగ్ హామీలను కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ముదిరాజుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని హరీశ్‌రావును నాయకులు కోరారు. హామీల అమలుకు ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగె ప్రశాంత్ ముదిరాజ్, నంగునూరు మండల అధ్యక్షులు గూళ్ల మధు, రాగుల సతీష్, పిట్ల భాస్కర్, పిట్ల సంజీవ్, కుమార్, చందు, బాలరాజు, రఘు, శ్రీనివాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 57వ రోజు 'అన్న దానం'



**నారాయణపేట, ఆగస్టు వ 26 :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 57 వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలోకొనసాగింది.నారాయణపేట పట్టణానికి చెందిన రమాకాంత్ జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు.సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు అన్నదానం చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షు డు రవికుమార్ గౌడ్ మాట్లా డుతూ సమాజంలో అవస రమైన వారికి అండగా నిలవడం,సామాజిక బాధ్యతగాభావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 5.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## నేడు లోకపల్లి ఆంజనేయ స్వామి శిఖర ప్రతిష్ట



నారాయణపేట ఆగస్టు 26: నారాయణపేట జిల్లా కేంద్రా నికి సమీపంలో గల లోకా యపల్లి సంస్థానంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కోట ఆంజ నేయ స్వామి దేవాలయ శిఖర ప్రారంభోత్సవం,కలశ ప్రతిష్టాపన ఈ నెల 27న గురువారంఉదయం10:55 నిమిషాలకు నిర్వహిస్తున్న ట్లు ఆలయ కమిటీ తెలిపిం ది.ఈ ఉత్సవాన్ని పురస్క రించుకొని బుధవారం ఉదయం 9:00 గంటలకు నుండి వేద బ్రాహ్మణులచే పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శిఖర కలశ దాతలు హైదరాబాద్ వాస్తవ్యులు సంధ్యారాణి వెంకటరమణ సాగర్ ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గణపతి, నవగ్రహ, అష్టది క్పాలకులు, యజ్ఞ హోమం, కలిశ ధాన్యాధివాసం, జలాధివాసం, శయనాది వాసం పలు పూజా కార్య క్రమాలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఇట్టి కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శశికాంత్ యాదవ్, ఉపాధ్యక్షులు కన్న జగదీష్ , లడ్డి రాధా కృష్ణ ప్రధాన కార్యదర్శి వేముల మధుసూదన్ రెడ్డి, కోశాధికారి లప్ప అశోక్ గొల్ల బుగ్గన పెల్లి నరసింహులు, సంతోష్ నామాజీ పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నా రు.గురువారం ఉదయం 8:00 గంటలకు కలశము నకు అభిషేకం, మరి హోమ ము, పూజా కార్యక్రమాలు నిర్వహించి, మేళతాళా లతో భజన కార్యక్రమాలు చేస్తూ ఊరేగింపుగా కమిటీ సభ్యులు గ్రామస్తులు కలిశ ప్రతిష్టాపన చేయడం జరుగుతుందనీ తెలిపారు. ఈ ఉత్సవంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని లోకపల్లి లక్ష్మమ్మ మాత, శ్రీ శ్రీ కోట ఆంజనేయస్వామి దివ్య ఆశీస్సులు పొందగల రని అందరినీ సాదరంగా ఆహ్వానం పలుకుతూ హిందూ బంధువులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ఫోటో రైట్ అప్:7.హోమం నిర్వహించిన భక్తులు

## చిట్టెంనర్సిరెడ్డి సేవలు చిరస్మరణీయం

### నాయకుల ఘన నివాళి



**నారాయణపేట ఆగస్టు 26:** ఉమ్మడిమక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి 97వ జయంతి వేడుకలు బుధవారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ నాయ కుడు చిట్టెం అభిజయ్ రెడ్డి స్థానిక సత్యనారాయ ణస్వామి చౌరస్తా లో ఉన్న చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ చిట్టెం నర్సిరెడ్డి తన జీవి తాంతం పేద ప్రజల సంక్షే మం కోసం పాటుపడ్డారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తా మని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్లు సుధాకర్ ,బండి వేణు గోపాల్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యక ర్తలు, ఎత్తున పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:6.నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

## మహమ్మద్ ప్రవక్త బోధించిన కరుణ,దయ,శాంతి, సోదరభావం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శనీయం

### ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

### మిలాద్ ఉన్ నబీ పర్వదిన సందర్భంగా జెపి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

### పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని ప్రసిద్ధ జహంగీర్ పీర్ దర్గాలో ముస్లిం మత పెద్దలతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చదర్ సమర్పించి ప్రత్యేక దువా చేశారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మరియు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు విల్లివిరియాలని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.మహ్మద్ ప్రవక్త బోధించిన కరుణ,ప్రేమ, శాంతి మార్గాలు సర్వమానవాళికి ఆదర్శనీయమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్ రాజు,రషీద్,నవాజ్,డీలర్ కుమార్,శివ చారి,అయూబ్ మైనారిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టెం నర్సిరెడ్డి కి ఎంపీ అరుణ ఘన నివాళి



నారాయణపేట ఆగస్టు 26: మక్తల్ మాజీ ఎమ్మెల్యే దివంగత చిట్టెం నర్సిరెడ్డి జయంతి సందర్భంగా బుధవారం మక్తల్ పట్టణం లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి పాల మూరు ఎంపీ డీకే అరుణ ఘనంగా నివాళి అర్పించా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సిరెడ్డి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం లో ప్రజాసేవకు నిత్యం కృషి చేశారని, తుది శ్వాస వరకు ప్రజాజీవితంలో కొనసాగార ని వారి ఆశయాల సాధన కు కృషి చేస్తామని అన్నా రు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, బీజేపీ నాయ కులు పగడాకుల శ్రీనివాస్, జిల్లా నాయకులు బలరాం రెడ్డి,బంగ్లాలక్ష్మీకాంతరెడ్డి,ఉమేష్, కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:8.నివాళి అర్పించిన ఎంపీ అరుణ

## మిడ్జిల్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ జులూస్

### ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

### ఆచరణీయమని మతపెద్దల పిలుపు



**మిడ్జిల్ జూన్ 26(లోకల్ గైడ్ ):** మిడ్జిల్ మండల కేంద్రంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జులూస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మసీదు కమిటీ సదర్ జాంగీర్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్ మూల్సాబ్, మౌజన్ మహబూబ్, ఉస్మాన్‌తో పాటు మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం మతపెద్దలు, యువకులు, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మసీదు నుంచి ప్రారంభమైన జులూస్ ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారు ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రార్థనలు, నాత్‌లు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. జులూస్ సందర్భంగా శాంతి, సోదరభావం, ఐక్యతను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మతపెద్దలు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ బోధించిన ప్రేమ, కరుణ, సహనం, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో



ఆచరించాలని సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జులూస్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో మసీదు కమిటీ సభ్యులు, మతపెద్దలు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జులూస్‌లో మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం మతపెద్దలు, యువకులు, చిన్నారులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై టీజీఎంసీ దాడులు ఆపాలి

### సేవలకు చట్టబద్ధత కల్పించాలి.. ప్రభుత్వం వెంటనే స్పందించాలి: గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు



**కారేపల్లి, ఆగస్టు 26 (లోకల్ గైడ్) :** మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) దాడులు చేయడం తక్షణమే నిలిపివేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సింగరేణి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీజీఎంసీ అనుచిత చర్యలతో గ్రామీణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేస్తోందని నాగేశ్వరరావు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు అందుబాటులో లేని పరిస్థితుల్లో ఆర్ఎంపీలు ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వారి సేవలను గుర్తించి ప్రభుత్వం తగిన విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టిందని గుర్తుచేశారు. అర్హత సాధించిన గ్రామీణ వైద్యులకు ధృవీకరణ సర్టిఫికెట్లు అందించేందుకు చర్యలు తీసుకున్నారని, సుమారు 20 వేల మందికి వెయ్యి గంటల శిక్షణ అందించగా, మరికొందరికి శిక్షణ ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 65 వేల మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 55 వేల మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. అయితే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం నిధుల కేటాయింపు లేక ఆ ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రక్రియను తిరిగి కొనసాగించి గ్రామీణ వైద్యులకు న్యాయం చేస్తుందని ఆశించామని, అయితే ఇప్పటివరకు ఆ దిశగా తగిన చర్యలు కనిపించకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు కీలక పాత్ర పోషించారని నాగేశ్వరరావు పేర్కొన్నారు. అయినప్పటికీ గత మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్యలపై చిత్తశుద్ధితో స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఒకవైపు టీజీఎంసీ చర్యలు, మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామీణ వైద్యులు జీవనోపాధి కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారు అందిస్తున్న ప్రాథమిక వైద్య సేవలకు తగిన చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యులను వేధించే చర్యలను నిలిపివేయాలని కోరారు. గ్రామీణ వైద్యుల సేవలను గ్రామీణ ప్రజలు గుర్తించి తమకు అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

### పరిధి దాటి వైద్యం చేయొద్దు

ఆర్ఎంపీలు తమ పరిధిలోనే ప్రాథమిక వైద్య సేవలు అందించాలని, పరిధికి మించి వైద్యం చేస్తూ ఇబ్బందుల్లో పడవద్దని నాగేశ్వరరావు సూచించారు. ప్రజలకు అవసరమైన సందర్భాల్లో మెరుగైన వైద్యం కోసం అర్హత కలిగిన వైద్యుల వద్దకు రోగులను పంపించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, ఉపాధ్యక్షుడు నారపోగు సుదర్శన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి శ్రీనివాసరావు, దుస్సా మనోహర్, సింగరేణి మండల అధ్యక్షుడు మండెపూడి వీరయ్య చౌదరి, కార్యదర్శి ఆకారపు రఘు, ఐ. వెంకటేశ్వర్లు, సున్నం రామారావు, బ్రహ్మం, సైదులు, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కూలీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

### సెప్టెంబర్ 7, 8 తేదీల్లో జరిగే ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి: వి. కోటేశ్వరరావు



**కారేపల్లి , ఆగస్టు 26 (లోకల్ గైడ్) :** అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర మహాసభలను సెప్టెంబర్ 7, 8 తేదీల్లో విజయవంతంగా నిర్వహించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భారత వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, రైతాంగ వ్యతిరేక విధానాలు, సరళీకరణ ఆర్థిక విధానాలే ఇందుకు ప్రధాన కారణమని కోటేశ్వరరావు అన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని విమర్శించారు. అసమాన అంతర్జాతీయ ఒప్పందాల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని అన్నారు. ముఖ్యంగా అమెరికాతో సహా పలు దేశాలతో చేసుకుంటున్న ఒప్పందాలు భవిష్యత్తులో రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందని, అలాంటి ఒప్పందాలను తక్షణమే పునఃపరిశీలించి రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బహుళజాతి కంపెనీల విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, నకిలీ విత్తనాల దందాతో పాటు అనుమతులు లేకుండా కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నా ప్రభుత్వాలు అడ్డుకోకపోవడం దురదృష్టకరమన్నారు. నకిలీ విత్తనాల వ్యాపారాన్ని అరికట్టి రైతులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 7, 8 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభల్లో రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించి, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేస్తామని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, వెంకటరామిరెడ్డి, మందుల రాజేంద్రప్రసాద్, గిరి, ఎస్కె కాశీం, సుదర్శన్, పరకాల లక్ష్మి, జానకీమోహన్‌రావు, సంగక్క, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజడ్చర్లలో ఘనంగా 'గరుడ వస్త్ర సిల్క్స్' ప్రారంభోత్సవం

### బితెలంగాణలో తొలి బ్రాంచ్‌ను ప్రారంభించిన ప్రముఖ సినీ, బిటెలివిజన్ నటి సుమ కనకాల

### ప్రత్యేక ఆకర్షణగా ప్రీమియం చీరలు, సంప్రదాయ-- ఆధునిక వస్త్రాల కలెక్షన్లు

**హైదరాబాద్, ఆగస్టు 26: (లోకల్ గైడ్ ప్రతినిధి) :** జడ్చర్ల పట్టణంలోని నేతాజీ రోడ్డులో గరుడ వస్త్ర సిల్క్స్ తెలంగాణలో తన తొలి బ్రాంచ్‌ను బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభించింది.



గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమానికి ప్రముఖ సినీ, టెలివిజన్ నటి సుమ కనకాల ప్రత్యేక అతిథిగా హాజరై స్టోర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల ప్రజలు, వ్యాపార ప్రముఖులు, ఫ్యాషన్ ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు. జక్క శమంతకమణి, జక్క మనీషా, జక్క శ్రేయ, అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో గరుడ వస్త్ర సిల్క్స్‌ను ఏర్పాటు చేశారు. వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలతో పాటు ప్రీమియం షాపింగ్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో సంస్థను తీర్చిదిద్దినట్లు నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయ చీరలతో పాటు ఆధునిక ఫ్యాషన్‌కు అనుగుణంగా రూపొందించిన విభిన్న వస్త్రాల కలెక్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు.ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చీరల కలెక్షన్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. వివాహాలు, శుభకార్యాలు, పండుగలు, ఇతర ప్రత్యేక సందర్భాలకు అనువైన వివిధ



రకాల వస్త్రాలు అందుబాటులో ఉంచారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లు, లాంచ్ ప్రమోషన్లను కూడా అందించారు.ఈ సందర్భంగా నటి సుమ కనకాల మాట్లాడుతూ జడ్చర్లలో గరుడ వస్త్ర సిల్క్స్ ప్రారంభం కావడం ప్రజలకు శుభవార్త అని అన్నారు. కుటుంబ సమేతంగా స్టోర్‌ను సందర్శించి ప్రత్యేక కలెక్షన్లను వీక్షించాలని, ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె. అరుణ, జడ్చర్ల ఎమ్మెల్యే జనపల్లి అనిరుధ్ రెడ్డి, మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, మార్కెట్ చైర్మన్ జ్యోతి లాల్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు. నిర్వాహకులు అతిథులకు ఘన స్వాగతం పలికారు.తెలంగాణలో తొలి అడుగును జడ్చర్ల నుంచి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని గరుడ వస్త్ర సిల్క్స్ నిర్వాహకులు తెలిపారు. జడ్చర్లతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు, విభిన్న డిజైన్లు, ఆకర్షణీయమైన ధరల్లో అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## బోనమెత్తిన 'రాజ'నగరం

### భక్తి శ్రద్దలతో పండుగ సంబురాలు.



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 26 :** వనపర్తి పట్టణం రాజనగరంలో మంగళవారం వైబోవపేతంగా బోనాల పండుగ వేడుకలు జరుపుకున్నారు. కౌన్సిలర్ నక్క రాణి రాజు యాదవ్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సంబురాలను నిర్వహించారు. మహిళలు, చిన్నారు నూతన వస్త్రాలను ధరించి మట్టి కుండలకు రకరకాల రంగులద్ది పూల దండులతో బోనాలను అలంకరించారు. డప్పుల ,మేళాలతో ఊరేగింపు గా బోనాలతో పోచమ్మ తల్లి వరకు వెళ్లారు. అక్కడ భక్తిశ్రద్ధల, ఆనందోత్సాహాలతో అంగరంగ వైభవంగా అమ్మ వారికి నైవేద్దం సమర్పించారు. ఈ బోనాల ఊరేగింపులో రాజనగరం, వడ్డేగిరి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, యువత, పెద్దలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగను మరింత శోభాయమానంగా మార్చారు. గ్రామ ప్రజలందరీ భక్తి, ఐక్యత, సోదరభావానికి ఈ బోనాల పండుగ ఒక గొప్ప ప్రతీకగా నిలిచింది. పోచమ్మ తల్లి ఆశీస్సులతో రాజనగరం, వడ్డేగిరి గ్రామాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ యువకులు నక్క శ్రీనివాస్ యాదవ్ ,నక్క వెంకటేష్ నక్క రాఘవేందర్ నక్క మల్లేష్, వడ్లకొండ సంజీవ్ యాదవ్ ,కడారి బాలరాజు, సంధ్య (జ్యోతి) రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .




## తాటి పుల్లమ్మ దశదినకర్మకు హాజరైన ప్రముఖులు




**లోకల్ గైడ్, కారేపల్లి, ఆగష్టు 26 :** తుడుం దెబ్బ నాయకులు తాటి పాపారావు, తాటి రామారావు మాతృమూర్తి తాటి పుల్లమ్మ దశదినకర్మ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలంపల్లి సర్పంచ్ ధారావత్ హేమలత బాలాజీ, మాజీ సర్పంచ్ ధారావత్ బద్రునాయక్, ఎర్రబోడు మాజీ సర్పంచ్ కురుశం సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ మూతి కోటయ్య హాజరై తాటి పుల్లమ్మ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, పుల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, చందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కళ్యాణ్, రవి, టీచర్ రాంబాబు, కుటుంబ సభ్యులు లక్ష్మీ, హైమావతి, బంధువులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## శాంతి--సమానత్వ సందేశంతో ఆమనగల్లు లో భారీ మిలాద్-ఉన్-నబీ ర్యాలీ



**లోకల్ గైడ్ ఆమనగల్లు:** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు లో మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా శాంతి, సమానత్వం, ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సందేశాలను ప్రజలకు చాటిచెప్పారు. ముఖ్య అతిథులుగా సీఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, కౌన్సిలర్ వెంకటయ్య తదితరులు పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీలో ముస్లిం పెద్దలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, కరుణ, సమానత్వం, సోదరభావం, మానవ సేవ వంటి విలువలను స్మరించుకున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ ఐకమత్యంతో జీవించాలని పలువురు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మతాలకు అతీతంగా మానవత్వాన్ని గౌరవించడం, సమాజంలో శాంతి--సామరస్యాలను పెంపొందించడం మిలాద్-ఉన్-నబీ ప్రధాన సందేశమని నిర్వాహకులు తెలిపారు. శాంతి మన బాట.. సమానత్వం మన మాట.. సోదరభావమే మన బలం అనే సందేశంతో ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన భారీ మిలాద్-ఉన్-నబీ ర్యాలీ ప్రజల్లో ఐక్యత, సామరస్య భావనను చాటిచెప్పింది.

## ఆమనగల్లు లో బోనాల ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

భక్తుల సౌకర్యాలకు అన్ని చర్యలు చేపడుతున్నాం



**లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగష్టు 26:** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ ఆధ్వర్యంలో బోనాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, రోడ్ల శుభ్రత, భక్తుల రాకపోకలకు అనుకూలంగా ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.కౌన్సిలర్లు ముక్తాల వెంకటయ్య, ఎనుముల రమేష్, మహేష్, అనుమ శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి ఉత్సవ ప్రాంతాన్ని పరిశీలించి ఏర్పాట్లపై చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అధికారులను సూచించారు.ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే రోడ్ల శుభ్రత, తాగునీటి వసతి, విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపారు.బోనాల ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరారు. ఆలయ పరిసరాల్లో ఇలాంటి సమస్యలు రాకుండాపోలీసు శాఖ సహకారంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యం:**

బోనాల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులు ప్రభుత్వ, మున్సిపల్ సిబ్బందికి సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, కౌన్సిలర్లు ముక్తాల వెంకటయ్య, ఎగుముల రమేష్, మహేష్, అనుమ శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు లో బోనాల ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

భక్తుల సౌకర్యాలకు అన్ని చర్యలు చేపడుతున్నాం



**లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగష్టు 26:** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ ఆధ్వర్యంలో బోనాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, రోడ్ల శుభ్రత, భక్తుల రాకపోకలకు అనుకూలంగా ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కౌన్సిలర్లు ముక్తాల వెంకటయ్య, ఎనుముల రమేష్, మహేష్, అనుమ శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి ఉత్సవ ప్రాంతాన్ని పరిశీలించి ఏర్పాట్లపై చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అధికారులను సూచించారు.ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే రోడ్ల శుభ్రత, తాగునీటి వసతి, విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపారు.బోనాల ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాజజజలని స్థానికులు కోరారు. ఆలయ పరిసరాల్లో ఇలాంటి సమస్యలు రాకుండాపోలీసు శాఖ సహకారంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యం:బోనాల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులు ప్రభుత్వ, మున్సిపల్ సిబ్బందికి సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, కౌన్సిలర్లు ముక్తాల వెంకటయ్య, ఎగుముల రమేష్, మహేష్, అనుమ శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడికి అభినందనల వెల్లువ

PACS చైర్మన్ శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడికి సన్మానం

పాల్గొన్న కేశంపేట మండలంలోని పలు గ్రామాల సర్పంచులు సీనియర్ నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) : కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇప్పల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పిప్పల్ల శ్రీనాథ్ బాధ్యతలు స్వీకరించారు కావున మండల సీనియర్ నాయకులు సర్పంచులు కార్యకర్తలు అందరూ కలిసి శ్రీనాథ్ ను గణంగా సన్మానించారు కష్టపడి పనిచేసే కార్యకర్తకు దక్కిన గౌరవం గా అందరూ కొనియాడారు. రానున్న రోజుల్లో యువజన కాంగ్రెస్ నీ బలోపేతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి,తొమ్మిదిరేకుల సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, అల్వాల సర్పంచ్ సురేష్ రెడ్డి, బోధినంపల్లి సర్పంచ్ నాగేష్, మంగళ్గూడ సర్పంచ్ నరేంద్ర రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ,రాజేందర్ రెడ్డి, కోదూరి రాములు,హరీష్ రెడ్డి,కోడిపర్తి శ్రీకాంత్, హబీబ్, అఖిల్ శ్రీకాంత్,సచిన్,మహేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాముకాటు బాధితుడికి పునర్జన్మ..

# ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన యశోద ఆసుపత్రి వైద్యులు...

### మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతమైన చికిత్స....




**లోకల్ గైడ్ (కడ్తాల్)ఆగష్టు 26 :** పాముకాటుతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఓ వ్యక్తికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు సకాలంలో అత్యవసర చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. కల్వకుర్తి డివిజన్ పరిధిలోని వంగూరు ప్రాంతానికి చెందిన శేఖర్ పాము కాటుకు గురై నాడీ వ్యవస్థ, శ్వాసకోశం, గుండె పనితీరు తీవ్రంగా దెబ్బతినడంతో విషమ పరిస్థితిలో ఆసుపత్రికి చేరుకున్నారు.ఛాతీనొప్పి, స్పృహ కోల్పోవడంతో శేఖర్‌ను యశోదా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల్లో న్యూరోటాక్సిక్ స్నేక్ ఎన్వెనమేషన్, అక్యూట్ ఎన్సెఫలోపతి, తీవ్రమైన శ్వాస వైఫల్యం, గుండె ఎడమ జఠరిక పనితీరు గణనీయంగా తగ్గడం వంటి సమస్యలను వైద్యులు గుర్తించారు.పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో వైద్యులు వెంటనే రోగిని వెంటిలేటర్‌పై ఉంచి, యాంటీ స్నేక్ వెనమ్ అందించారు. క్రిటికల్ కేర్ విభాగంలో నిరంతర మానిటరింగ్‌తో చికిత్స కొనసాగించారు. చికిత్సకు రోగి క్రమంగా స్పందించడంతో నాడీ వ్యవస్థ, స్పృహలో గణనీయమైన మెరుగుదల కనిపించింది.శ్వాసకోశ పనితీరు మెరుగుపడటంతో కొంతకాలం తర్వాత వెంటిలేటర్ నుంచి రోగిని విజయవంతంగా బయటకు తీసుకువచ్చారు. గుండె పనితీరు, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతలను సైతం వైద్యులు సమర్థవంతంగా నియంత్రించడంతో శేఖర్ ఆరోగ్యం క్రమంగా స్థిరపడింది. ప్రస్తుతం ఆయన పూర్తిగా కోలుకుని, స్థిరమైన ఆరోగ్యంతో ఇంటికి వెళ్లినట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా వైద్యులు డా. రంగా సంతోష్ కుమార్, డా. కళాధర్, డా. శబరీనాథ్ సముద్రాల మాట్లాడుతూ.. న్యూరోటాక్సిక్ పాము విషం నాడులు, కండరాల పనితీరును తీవ్రంగా దెబ్బతీసి ప్రాణాపాయ పరిస్థితికి దారితీయవచ్చని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో సకాలంలో యాంటీ స్నేక్ వెనమ్ ఇవ్వడం, శ్వాసకోశానికి అవసరమైన సహాయక చికిత్స అందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. యశోదా ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిటూరి మాట్లాడుతూ.. వివిధ వైద్య విభాగాల సమన్వయం, అత్యాధునిక ఐసీయూ సదుపాయాలు, మెకానికల్ వెంటిలేషన్, నిరంతర మానిటరింగ్ ద్వారా విషమ పరిస్థితుల్లో ఉన్న రోగులకు సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. సకాలంలో సరైన వైద్యం అందితే పాముకాటు బాధితుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని, పాము కాటుకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సమీపంలోని అత్యవసర వైద్య సదుపాయం ఉన్న ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి మహిళ భాగస్వామి కావాలి

### 112కు సమాచారం ఇవ్వండి..యువత భవిష్యత్తును కాపాడండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత...వెల్లడి




వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగష్టు26(లోకల్ గైడ్ న్యూస్) : మహిళా సంఘాలే మాదకద్రవ్య రహిత సమాజానికి 'సంఘమిత్రలు,జనగామను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మాదకద్రవ్యాల నిర్మూలనలో మహిళా సంఘాల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి మహిళ తన కుటుంబంతో పాటు గ్రామాలను, పట్టణాలను కూడా మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడే "సంఘమిత్ర"గా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత పిలుపునిచ్చారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు "సంఘమిత్ర – మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు"ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాయని, గర్భిణీలకు పోషకాహారం అందించడం నుంచి చిన్నారులకు మధ్యాహ్న భోజనం, అక్షరాస్యత, కుటుంబ సంక్షేమం, సామాజిక ఆడిట్ వంటి అనేక కార్యక్రమాల్లో మహిళలు ముందుండి పనిచేస్తున్నారన్నారు. జనగామ జిల్లాలో మహిళల చైతన్యం ప్రత్యేకమని పేర్కొంటూ, ఆ చైతన్యాన్ని సమాజ భద్రత కోసం వినియోగించాలని కోరారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 26 లక్షల జనాభాకు కేవలం 3 వేల మంది పోలీసు సిబ్బంది మాత్రమే ఉన్నారని, అందువల్ల మహిళా సంఘాల సహకారం అత్యంత అవసరమని వివరించారు.పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ వ్యసనం అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తెలంగాణలో అలాంటి పరిస్థితి రాకుండా ఇప్పుడే సమిష్టిగా చర్యలు తీసుకోవాలన్నారు. యువతే రాష్ట్ర భవిష్యత్తు అని, వారిని కాపాడటం ప్రతి కుటుంబం, ప్రతి మహిళా సంఘం బాధ్యత అని స్పష్టం చేశారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్ప్రభావం వెంటనే కనిపించకపోయినా కొంతకాలానికి మెదడు, నరాల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారిని నేరస్తులుగా చూడడం సరికాదని, వారికి చికిత్స అందించి, తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. మహిళా సంఘాలు సామాజిక మార్పుకు బలమైన వేదికలుగా ఉన్నాయని, పోలీస్ శాఖలో ఉన్న పరిమిత సిబ్బందితో పోలిస్తే మహిళా సంఘాల ద్వారా లక్షలాది మందికి అవగాహన కల్పించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి మహిళా సంఘ సమావేశంలో డ్రగ్స్, సైబర్ నేరాలు, మహిళల భద్రత వంటి అంశాలపై తప్పనిసరిగా చర్చించాలని సూచించారు.గ్రామాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసైనట్లు తెలిసినా, గంజాయి విక్రయాలు, రవాణా (లేదా) వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే 112కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు అవసరమైతే బహుమతులు కూడా అందజేస్తామని వెల్లడించారు. పాఠశాల నిర్వహణ కమిటీల్లో ఉన్న మహిళా సభ్యులు విద్యార్థుల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతి (లేదా) ఇతర తరగతుల విద్యార్థులు అకస్మాత్తుగా పాఠశాలకు రాకపోవడం, తల్లిదండ్రుల మాట వినకపోవడం, అనుమానాస్పదంగా ప్రవర్తించడం వంటి అంశాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.సంఘమిత్ర కార్యక్రమం ఒకరోజు కార్యక్రమంతో ముగిసేది కాదని, ఇకపై మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యల సమావేశాల్లో పోలీసు అధికారులు క్రమం తప్పకుండా పాల్గొని, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నిర్మూలనకు మహిళా సంఘాలే ప్రధాన శక్తిగా నిలవాలన్నారు. జిల్లాలో సుమారు 1.25 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఉన్నారని, వీరి ద్వారా ప్రతి ఇంటికి డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని తీసుకెళ్లవచ్చని చెప్పారు.డ్రగ్స్ వల్ల వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబాల్లో గృహ హింస, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ మహిళా సంఘాలు, సంఘ సమాఖ్యలు, కాలనీ సమావేశాల్లో చర్చించి, యువతను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు.జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అదే విధంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ.. జనగామ జిల్లా మహిళా సంఘాలు రాష్ట్రంలోనే అత్యంత చైతన్యవంతమైన సంఘాలుగా గుర్తింపు పొందాయన్నారు. డ్రగ్స్ మొదట సరదాగా ప్రారంభమై చివరకు ప్రాణాంతక వ్యసనంగా మారుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో మార్పులు, ఆలస్యంగా ఇంటికి రావడం, రాత్రిళ్లు మేల్కొని ఉండడం, కొత్త స్నేహాలు, చేతులపై ఇంజెక్షన్ గుర్తులు, పెదాలు నల్లబడటం వంటి లక్షణాలను గమనించాలని సూచించారు. సమస్యను దాచిపెట్టకుండా వెంటనే పోలీసులకు (లేదా) డీ-అడిక్షన్ కేంద్రాలకు సమాచారం ఇవ్వాలని కోరారు.మాదకద్రవ్యాల నియంత్రణకు అమలులో ఉన్న ఎన్‌డీపీఎస్ చట్టం--1985 ప్రకారం గంజాయి సేవించడం, విక్రయించడం, రవాణా చేయడం, దాచిపెట్టడం వంటి నేరాలకు కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు ఉంటాయని వివరించారు. డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలపై కూడా తీవ్ర ప్రభావం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సదస్సులో సైకాలజిస్ట్ డా. విజయక్రాంతి మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు, చికిత్స, పునరావాసంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.అలాగే డ్రగ్స్ వ్యసనం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు, పోలీస్ జాగృతి కళా బృందం సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికల రూపంలో హృద్యంగా ప్రదర్శించి సందేశాన్ని అందించారు.అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై వారందరూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు భీం శర్మ, నర్సయ్య, ఏపీడీ నూరుద్దీన్, ఇన్స్ స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేణు, జానకీరాం రెడ్డి సతీష్, చాకలి ఐలమ్మ సమాఖ్య నాయకురాలు మమత, ఇతర పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.




## సులభతరంగా బాధితులకు రక్తదాన సేవలు

### యాప్ లో రిజిస్టర్ అయిన వారికి ఎక్కడినుండి అయినా రక్తదాన సరఫరా




**నిజామాబాద్ జిల్లా లోకల్ గైడ్,ఆగష్టు 26.** రక్తం కావాలంటే ఇక వాట్సాప్‌లో వెతకాల్సిన అవసరం లేకుండా సులభతరంగా బాధితులకు రక్తదాన సేవలను అందిస్తున్నట్లు వైద్యో యాప్ నిర్వాహకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ మిను స్పందన,గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కార్తీక్ వల్లల మాట్లాడుతూ యాక్సిడెంట్, ఆపరేషన్ లేదా ప్రసవ సమయంలో అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు డోనర్ కోసం సోషల్ మీడియాలో వెతకడం చాలా కష్టంగా ఉంటుందని ముఖ్యంగా అరుదైన బ్లడ్ గ్రూపులకు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందన్నారు.ఈ సమస్యకు పరిష్కారంగా వైద్యో యాప్ లో "బ్లడ్ కనెక్ట్ " సేవను ప్రారంభించారు. పేషెంట్ యాప్‌లో బ్లడ్ గ్రూప్, అవసరమైన యూనిట్లతో బ్లడ్ రిక్వెస్ట్ అని పెట్టగానే, అదే బ్లడ్ గ్రూప్‌కు చెందిన రిజిస్టర్ అయిన డోనర్లకు సమాచారం వెళ్తుందన్నారు.స్పందించిన డోనర్ వివరాలను పేషెంట్‌కు అందిస్తామన్నారు.బ్లడ్ కనెక్ట్ పేషెంట్లకు పూర్తిగా ఉచితంగా ఒక సామాజిక సేవగా అందిస్తున్నామన్నారు.వైద్యో లో డాక్టర్ అపాయింట్‌మెంట్స్, డాక్టర్ సెర్చ్‌తో పాటు హోమ్ హెల్త్‌కేర్, ఫిజియోథెరపీ, నర్సింగ్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఆపరేషన్స్ మేనేజర్ డాక్టర్ . మోనిష్ రెడ్డి,మార్కెటింగ్ మేనేజర్ వంశీ సల్ల లు పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబీ సందర్భంగా అన్నదానం.



**లోకల్ గైడ్/బంట్వారం:** మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని బంట్వారం మండలం తోర్మమిడి గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సోదర సోదరీమణులకు అన్నదానం చేసి మత సామరస్యం, సోదరభావాన్ని చాటుకున్నారు. ప్రవక్త మహమ్మద్ బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. మతాలకు అతీతంగా పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని, పేదలు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. అన్నదాన కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై భోజనం స్వీకరించారు. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం గ్రామంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన "శుభం కన్వెన్షన్" ప్రారంభం.

### ముఖ్యఅతిథిగా హాజరైన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.




**లోకల్ గైడ్ తాండూర్:** తాండూర్ మండల పరిధిలోని గౌతపూర్ గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శుభం కన్వెన్షన్ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై కన్వెన్షన్ నిర్వాహకులు సత్యమూర్తి, రాధాకృష్ణ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం అన్ని వసతులతో ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. శుభం కన్వెన్షన్‌లో ప్రజలు వివిధ శుభకార్యాలు, వేడుకలు విజయవంతంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. తాండూర్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఫంక్షన్ హాళ్లు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కన్వెన్షన్ నిర్వాహకులు సత్యమూర్తి, రాధాకృష్ణ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంతకు మాగనూర్ మండల బీజే వై ఎం అధ్యక్షుడు...





నారాయణపేట ఆగస్టు 26: నారాయణపేట జిల్లాలో మాగనూర్ మండలంలో బుధవారం బి జె వై ఎం అధ్యక్షునీ నియామకంలో మక్తల్ నియోజకవర్గంలో బిజెపి వర్గ విబేధాలు బట్టబయలు అయ్యాయి. ముందుగా మండల బి జె వై ఎం అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన భరత్ ను మండల కార్యకర్తలు ఏకగ్రీవంగా నియమించి బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొండయ్య,మండల అధ్యక్షుడు జయానంద్ రెడ్డి,పాటిమీది భరత్ ను బుధవారం ఘనంగా సన్మానించారు.అది జరిగిన కొద్ది సమయానికే కొత్తపల్లి గ్రామానికి చెందిన బి జె వై ఎం జిల్లా అధ్యక్షుడు గా భంగి అశోక్ ను నియమించారు.నూతన అధ్యక్షుడిని ఎంపీ అరుణ రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు సన్మానించారు.దీంతో అసలు మండల బి జె వై ఎం అధ్యక్షుడు ఎవరనేది కార్యకర్తలకు పాలుకుండా పోయింది.గంట వ్యవధిలోనే ఒకరిని కాదని మరొకరిని బి జె వై ఎం అధ్యక్షుడుగా నియమించడంతో వర్గ విబేధాలు బట్టబయలు అయ్యాయి.నాయకుల విభేదాలతో కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు.

ఫోటో రైట్ అప్:9. భరత్ ను సన్మానించిన కొండయ్య,10.అశోక్ ను సన్మానించిన ఎంపీ అరుణ

# విజ్జగిరి కిష్టయ్య మృతి -- మాజీ మంత్రి జోగు రామన్న సంతాపం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు :** ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు విజ్జగిరి నారాయణ గారి అన్నగారు విజ్జగిరి కిష్టయ్య గారు. మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం నల్లూర్ గ్రామంలోని వారి నివాసానికి మాజీమంత్రి జోగు రామన్న గారు చేరుకొని ఆయన చిత్రపటం వద్ద పూలతో శ్రద్ధాంజలి ఘటించి సంతపాన్ని ప్రకటించారు.. కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు బి ఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇజ్జగిరి నారాయణ ను కలిసి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.విజ్జగిరి కిష్టయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని జోగు రామన్న గారు ప్రార్థించారు. యాసం నర్సింగరావు, లింగారెడ్డి, నల్ల మహేందర్ తదితరులు ఉన్నారు.

## ఏ బి సి ఫ్యామిలీ సెలూన్ నూతన బ్రాంచ్ ప్రారంభం

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య...వెల్లడి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు26 (లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ, బాలసముద్రంలోని ఏ బి సి ఫ్యామిలీ సెలూన్ నూతన బ్రాంచ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెలూన్‌ను సందర్శించిన ఎంపీ డా. కడియం కావ్య నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్‌లను అభినందించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభమైన ఏ బి సి ఫ్యామిలీ సెలూన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన సౌందర్యం, వ్యక్తిగత సంరక్షణ సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఎంపీ పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ బ్రాంచ్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపారాలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ఏ బి సి ఫ్యామిలీ సెలూన్ నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్ మరింత అభివృద్ధి సాధించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలరాజు, నాడెం శాంతి కుమార్, సెలూన్ సిబ్బంది, నిర్వాహకుల కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతకు భరోసా కల్పించేలా చర్యలు

ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 26:** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని సోనియాగాంధీనగర్ ఫేజ్-2లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ ప్రజల భద్రత, రక్షణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నేరాల నియంత్రణతో పాటు అనుమానాస్పద ఘటనలను గుర్తించడంలోనూ ఇవి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కాలనీ భద్రత కోసం వెల్ఫేర్ అసోసియేషన్ చేపట్టిన చర్య అభినందనీయమన్నారు. కాలనీ సర్వతోముఖాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ నాయకులు, సభ్యులు, స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైసిగండిలో ఘనంగా తీజ్ మొలకల పండుగ వేడుకలు

గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకగా తీజ్ సంబరాలు







**లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో బుధవారం గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే తీజ్ మొలకల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిరిజన మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి, ప్రత్యేకంగా అలంకరించిన తీజ్ మొలకలతో వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గిరిజన సమాజంలో తీజ్ పండుగకు ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. పచ్చదనం, ప్రకృతి, సిరిసంపదలకు ప్రతీకగా తీజ్ మొలకలను పెంచి, వాటిని ప్రత్యేకంగా అలంకరించి పూజించడం ఈ పండుగలో ప్రధాన సంప్రదాయం. మహిళలు, యువతులు సంప్రదాయ గీతాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మైసిగండి గ్రామంలో నిర్వహించిన తీజ్ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి, ఆయన సతీమణి చల్లా ఆశ్లేషా రెడ్డి, బీజేపీ జాతీయ నాయకుడు, మాజీ జాతీయ ఓబీసీ మెంబర్ తల్లోజు ఆచారి హాజరై గిరిజనులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. గిరిజన మహిళలు, యువతులతో కలిసి తీజ్ సంబరాల్లో భాగస్వామ్యమై వారిని అభినందించారు. గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తీజ్ వంటి పండుగలు గిరిజనుల ఐక్యతను, వారి ప్రత్యేక జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు.తీజ్ మొలకల పండుగ సందర్భంగా మైసిగండి గ్రామంలో పండుగ సందడి నెలకొంది. మహిళలు, యువతులు రంగురంగుల సంప్రదాయ వస్త్రాలు ధరించి తీజ్ మొలకలను అందంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. సంప్రదాయ గీతాలు, నృత్యాలతో గ్రామమంతా పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ పండుగ వేడుకలను విజయవంతం చేశారు.

# భాదిత కుటుంబాలకు 2 క్వింటాల బియ్యం, రూ.,4000 తక్షణ సహాయం.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్

**లోకల్ గైడ్ ఆగస్టు 26 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గ్రామం ఉప్పరపల్లి - కేసముద్రం మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు డీసీసీ అధ్యక్షురాలి అండ ఆపదలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందిడీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి భాదిత కుటుంబాలకు 2 క్వింటాల బియ్యం, రూ.,4000/- తక్షణ సహాయం.కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో పలుస మౌనిక భర్త రాజు వయస్సు 30 సంవత్సరాలు ఇటీవల వ్యవసాయ భూమి లో కూలి పనికి వెళ్లి కలుపు తీస్తుండగా అక్కడికక్కడే గుండెపోటు రాగా హాస్పిటల్ కి తీసుకువెళ్ళకుండానే మరణించిడం జరిగింది.. మౌనిక మృతి ఉప్పరపల్లి గ్రామం లో తీవ్ర విషాదాన్ని నిపింది..మౌనిక దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.. ఇట్టి విషయాన్ని నిన్న స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డ్ సభ్యుల ద్వారా తెలుసుకున్న మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు డీసీసీ అధ్యక్షులు ఉమా మురళీ నాయక్ కలిసి పలుస ఉమ పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని, మనోధైర్యం కల్పించారు..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి రూ.,4000/- ఒక క్వింటా బియ్యశీ వితరణ చేసి చేయూత అందించారు.భవిష్యత్ లో మౌనిక పిల్లలకు ఎలాంటి కష్టం



వచ్చినా,చదువుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమకు తెలియజేయాలి అని సూచించారు..కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని ఆమె తెలిపారు.. ఆకుల వెంకటయ్య కుటుంబానికి క్వింటా బియ్యం వితరణ.. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన ఆకుల వెంకటయ్య కూడా గుశీడెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి,1 క్వింట బియ్యం అందజేశారు. ఈ పరామర్శాలలో ఉమా మురళి నాయక్ తో పాటు ౹ాాజూ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,ఆయూబ్ ఖాన్,తరాల వీరేష్ యాదవ్, బధ్యనాయక్, బాలునాయక్, సామల నర్సయ్య, కత ప్రభాకర్,ప్రభావతి, చారి, నాగన్న, కళాధర్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బండారు గోపమ్మ,నూకల స్వర్ణలత,వచ్చాల సాంబయ్య,2వ వార్డు సభ్యులు జెనెగల అనిల్,8వ వార్డు సభ్యులు పలుస పద్మ వెంకన్న,9వ వార్డు సభ్యులు తండ సంపత్, యూత్ అధ్యక్షులు తండా శ్రీనివాస్,తండా వెంకన్న,బండారు శంకరయ్య,జోగు రాములు,ఉప్పలయ్య, రాములు,మందవిక్రమ్, టేకుల శ్రీకాంత్,పబ్బతి సారంగం,శ్రీనివాస్, చాగంటి రాములు, కొమ్మాకుల రమేష్, పలుస నగేష్,కంది సుధాకర్,ముదురుకోల సంతోష్,గై ప్రవీణ్, గుండా కార్తీక్,బండారు వేణు,ఎండి అల్లావుద్దీన్,నూకల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రవక్త బోధనలు మానవాళికి మార్గదర్శకం.

--- ప్రజలకు విశ్వసనీయమైన ప్రయాణ సేవలు కల్పించాలి.

---గిరిజన తండాల్లో సేవా లాల్ మహారాజు ఆలయాల నిర్మానానికి శ్రీకారం.

--- పెళ్లి వేడుకల్లో నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.





**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట 26:** ప్రవక్త మహ్మమద్ బోదనలు మానవాళికి మార్గదర్శకమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉద్భోదించారు. బుదవారం మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని గాంధీ చౌక్, మహమ్మదీయ మసీదులో, వనపర్తి 2వ వార్డు మహమ్మదీయ మసీదు ల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ గారి జీవితం, బోధనలు యావత్ మానవాళికి ఆదర్శప్రాయమన్నారు. ప్రేమ, కరుణ, దయ, నిజాయితీ, సహనం, సోదరభావం, పేదల పట్ల ఆదరణ వంటి గొప్ప మానవతా విలువలను ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి చాటిచెప్పారన్నారు . ప్రవక్త సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ, శాంతి, సామరస్యంతో జీవించాలని బోధించారని ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి నియోజక వర్గం అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించే ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు.మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాలను నింపాలని ఆయన కోరుకున్నారు.



వనపర్తిలో రాపిడో సేవలను ప్రారంభం ....

ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన, ఇబ్బందులేని ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలో నూతనంగా రాపిడో సేవలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సుమారు 180 మంది రైడర్లతో రాపిడో సేవలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. వనపర్తి పట్టణంలో ప్రతిరోజూ దాదాపు 40 నుంచి 45 వేల మంది ప్రజలు వివిధ అవసరాల కోసం ప్రయాణిస్తుం టారని, వారికి తక్కువ సమయంలో సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రానున్న రోజుల్లో రాపిడో సేవలను మరింత అభివృద్ధి చేసి, పట్టణంతో పాటు అవసరమైన ప్రాంతాలకు విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు అవసరమైన రవాణా, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా భవిష్యత్తులో కూడా కృషి చేస్తామని ఆయన అన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ....

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలు, వనపర్తి పట్టణంలో నిర్వహించిన పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే?హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మమేకమై, నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు చెందిన నానావత్ శాంతమ్మ ,దేవుడు కుమార్తె వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సవాయిగూడెం గ్రామానికి చెందిన కురువ బుచ్చయ్య గారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.అదే గ్రామానికి చెందిన సావిత్రి--దేవేందర్ల గార్ల కుమారుడి వివాహానికి హజరైయ్యారు. నాచహళ్లి గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలంలో నూతనంగా నిర్మించుకున్న గృహంలో నగరాల నరేందర్ రెడ్డి నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి గార్డెన్స్‌లో నిర్వహించిన బండారు భాగ్యలక్ష్మి, పెంటయ్య కుమార్తె వివాహ వేడులకు అదే విదంగా పట్టణంలోని 6వ వార్డుకు చెందిన శాంతమ్మ, కృష్ణయ్య గారి కుమారుడి వివాహానికి హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి గిరిజన తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి శ్రీకారం...

గిరిజనుల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తూడి మేఘారెడ్డి చెప్పారు. వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డులో వనపర్తి జిల్లా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొని గిరిజన సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తీజ్ పండుగ బంజారా సమాజానికి ఎంతో పవిత్రమైన, ప్రత్యేకమైన పండుగన్నారు. తీజ్ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో మొలకలను పెంచి, వాటిని పూజించి, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకోవడం బంజారా సంస్కృతిలో గొప్ప సంప్రదాయమన్నారు . తీజ్ పండుగ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, బంజారా సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీకన్నారు. ప్రతి తండాలో సేవాలాల్ గుడి నిర్మాణానికి కృషి చేస్తాన్నారు. సేవాలాల్ మహారాజ్ స్మృతివనం ఏర్పాటుకు రూ.200 కోట్లతో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గిరిజన సమాజం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. వనపర్తి పట్టణంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గిరిజన సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యే కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, గిరిజన సమాజం ఆకాంక్షను నెరవేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.గిరిజనుల అభివృద్ధి, విద్య, ఉపాధి, మౌలిక వసతులతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎమ్మెల్యే పాల్గొన్న ప్రతి కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన ,ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు లో ఘనంగా గణేష్ మండపం పనులు ప్రారంభం

భక్తిభావంతో వినాయక నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం.. మండపాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్



**లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో ని సాయినగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా కాలనీలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న గణేష్ మండపాన్ని బుధవారం ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ప్రతి సంవత్సరం సాయినగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు ఈసారి భక్తులు, కాలనీవాసులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా శాశ్వత షెడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం విశేషం. ఈ సందర్భంగా చైర్మన్ పత్యానాయక్ మండపం నిర్మాణ పనులను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని, ఆధ్యాత్మికత మనిషికి ప్రశాంతత, ఆనందాన్ని అందిస్తుందని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజలను ఐక్యంగా నిలబెట్టే ఆధ్యాత్మిక కార్యక్రమాలని పేర్కొన్నారు. కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కాలనీలో భక్తుల సౌకర్యార్థం శాశ్వత షెడ్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గణేష్ మండపం ప్రారంభ కార్యక్రమంతో సాయినగర్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువత, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎనుముల రమేష్, అనుష శ్రీశైలం, నాగిళ్ల జగన్, నాయకులు సత్యం, కాలనీ నివాసులు మిర్చి బండి శంకర్, రేడియో శేఖర్, మసనగిరి, అశోక్, ఆమనగంటి సంజీవ్ కుమార్, సుభాష్, జగన్, వెంకటేష్, యాదగిరి, చారి, నాగులు తదితరులతో పాటు చిన్నారులు, మహిళలు, యువత, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలిక వర్ధినిని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



లోకల్ గైడ్ ఆగస్ట 26:హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిరుదొడ్డి మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల విద్యార్థిని కుర్ర వర్ధినిని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ బక్కి వెంకటయ్య పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు పాఠశాల పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడిన వర్ధిని నిమ్స్‌లో చికిత్స పొందుతోంది. ఈ సందర్భంగా చైర్మన్ వైద్యులతో మాట్లాడి బాలికకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.అనంతరం అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న అల్వాల గ్రామ మాజీ సర్పంచ్ కిష్టయ్యను కూడా బక్కి వెంకటయ్య పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, రేణికుంట్ల ప్రవీణ్, ఆస్పత్రి ఆర్ఎంఓ ఆనంద్, సంబంధిత వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?: బీఆర్ఎస్ యువ నాయకులు



సిద్దిపేట ఆగస్ట్ 26(లోకల్ గైడ్):సిద్దిపేట అభివృద్ధిపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రజల మధ్య బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్ యువజన, విద్యార్థి నాయకులు సవాల్ విసిరారు. సిద్దిపేటలో అర్ధాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను చూపిస్తూ చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సాయి ప్రేమ్, రెడ్డి యాదగిరి, ఇరుగంటి రమేష్, అప్పల శేఖర్ అన్నారు.ఎండిపోయిన రంగనాయక సాగర్, ఆగిపోయిన శిల్పారామం పనులు, వెటర్నరీ కళాశాల తరలింపు, వెయ్యి పడకల ఆసుపత్రి తదితర ప్రాంతాలకు మంత్రి రావాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలను వారు ఖండించారు. కాళేశ్వరం తెలంగాణ రైతులకు వరప్రదాయినిగా నిలిచిందని, ప్రాజెక్టుపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. కాళేశ్వరంపై నివేదికను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై విమర్శలు చేశారు.రైతుల సంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.సిద్దిపేట అభివృద్ధిపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని వారు విమర్శించారు. మెడికల్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, రింగ్‌రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, కోమటి చెరువు సుందరీకరణ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు బీఆర్ఎస్ హయాంలో జరిగాయని తెలిపారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే అధికారం కోల్పోతామనే భయంతో కాంగ్రెస్ నాయకులు ఫ్రస్టేషన్‌లో ఉన్నట్లు అర్థమవుతోందని బీఆర్ఎస్ యువ నాయకులు అన్నారు. సిద్దిపేట అభివృద్ధిపై చర్చకు రావాలని, ప్రజల సమక్షంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలన, కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి, వైఫల్యాలపై లెక్కలు తేల్చుకుందామని సవాల్ విసిరారు.

## ఘనంగా మీలాద్ ఉన్ నబి వేడుకలు



భువనగిరిఆగష్టు/26 యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో జలీల్ పుర మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుక ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా భక్తి గీతాలు శాంతి సందేశాన్ని అందిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ జలీల్ పుర మసీదు నుండి ప్రారంభమై సమద్ చౌరస్తా, కుమ్మరి వాడ,నల్గొండ రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా నుండి జలీల్ పుర వరకు కొనసాగింది . ర్యాలీలో చిన్న పిల్లల తో సహా వృద్ధులు పాల్గొని నారే తక్ బీర్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన సభ ప్రాంగణం లో ప్రముఖ న్యాయవాది అబ్దుల్ రహీం అడ్వకేట్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతి సందేశాన్ని ఇచ్చారని, ఇస్లాం అనేది శాంతి అని అ నాడు మొహమ్మద్ ప్రవక్త చెప్పారని ఇస్లాం మతం కాదని శాంతి సందేశం అని వారు ఈ సందర్భంగా అన్నారు. ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని మహమ్మద్ ప్రవక్త సూత్రాలను ప్రతి పౌరుడు పాటించాలని ప్రవక్త సన్మార్గంలో నడవాలని ప్రపంచ మానవులకి మహమ్మద్ ప్రవక్త ఆదర్శమని అన్నారు. యువత వారి అడుగుజాడల్లో ప్రయాణించాలని వారు కోరారు. ఈ రోజుల్లో మానవనియత విలువలు కనుమరుగు అయింది అని. మానవ విలువలను కాపాడి ప్రపంచ శాంతికి తోడ్పాటు అందించే విధంగా అందరూ జీవించాలని వారు కోరారు. అదేవిధంగా పోలీస్ శాఖ వారి నుండి ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినందుకు టౌన్ సిఐ రమేష్ ని మరియు ఇతర పోలీసు అధికారులను సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుర్హాన్, బట్టు రామచంద్రయ్య,గౌరవాధ్యక్షుడు ముష్టక్ చౌదరి, ఉపాధ్యక్షుడు ముస్తఫా ఖాద్రి, షకీల్, కార్యదర్శి కాజం అహ్మద్, జాయింట్ సెక్రెటరీ ఇక్బాల్ అహ్మద్, గఫర్ చౌదరి, సాదిక్ అలీ,సలవుద్దీన్, అమీరుద్దీన్, కోశాధికారి రహీముద్దీన్, ఉస్మాన్,జర్నలిస్ట్ షానూర్ బాబా, జర్నలిస్ట్ ఇంతియాజ్,జర్నలిస్ట్ సుజావద్దీన్, ఫహీం, గౌస్, టూఫిక్, ఖాదర్, సైపులహ్, అఫ్రోజ్, ఇల్యాస్,సమీర్, జలీల్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు ముందస్తు చర్యలు. ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించిన సర్పంచ్ చిరంజీవి.



బెజ్జూర్: ఆగష్టు 26, కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా బెజ్జూర్ మండలంలోని బారెగూడ నుంచి బెజ్జూర్ వరకు, కుకుడ మీదుగా చేపట్టిన రహదారి నిర్మాణంతో వాహనాల రాకపోకలు పెరిగాయి. అయితే రహదారి సాఫీగా ఉండటంతో వాహనాలు వేగంగా ప్రయాణించడం వల్ల పోతేపల్లి, కోర్తగూడ, కుకుడ గ్రామాలతో పాటు ప్రధాన మూలమలుపులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రమాదాలు




చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో పలువురు గాయపడటంతో పాటు కాళ్లు, చేతులు విరిగిన ఘటనలు, ప్రాణనష్టం జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.ఈ పరిస్థితిని గమనించిన కుకుడ గ్రామానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ తొర్రెం చిరంజీవి ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ప్రమాదాల నివారణకు, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు గుడి, బడి, ప్రధాన మూలమలుపులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించారు.ద్విచక్ర, త్రిచక్ర వాహనాలతో పాటు ఇతర వాహనాలు గ్రామంలోకి ప్రవేశించే సమయంలో వేగాన్ని తగ్గించి నెమ్మదిగా ప్రయాణించేలా చేయడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని సర్పంచ్ చిరంజీవి తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.గ్రామంలో పాఠశాల, ఆలయం తదితర ప్రాంతాల్లో చిన్నారులు, వృద్ధులు, ప్రజలు రాకపోకలు సాగించే సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, స్పీడ్ బ్రేకర్ల వద్ద వేగాన్ని పూర్తిగా నియంత్రించాలని సర్పంచ్ సూచించారు. రహదారి భద్రత విషయంలో ప్రజలు, వాహనదారులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోగారం శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పెండెం రవి.



**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి ఆగస్టు 26యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశంలో తుర్కపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన పెండెం రవి(వార్త రిపోర్టర్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా ఆరే,నర్సింహులు(నవ తెలంగాణ)ఉపాధ్యక్షులుగా,అక్కారం కృష్ణ,కొండం నాగరాజు,ఆకుల శేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కొలనుపాక కొండల్(కనకరాజు-ప్రజాపక్షం)ప్రధాన కార్యదర్శి పులిగిల్ల స్వామి(ఆంధ్ర ప్రభ)కోశాధికారి ఎం.డి.చాంద్ పాషా,సహాయ కార్యదర్శులు గడిపె ఇంద్రయ్య,ఆకుల రాజుకుమార్.గౌరవ సలహాదారులు షేక్ బురాన్,ప్రచార కార్యదర్శి గా పుట్ట అంజనేయులు,సంయుక్త కార్యదర్శులుగా తునికి శ్రీనివాస్, కర్రె ఉపేందర్ గౌడ్,ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పెండెం రవి మాట్లాడుతూ విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,మండల ప్రజల సమస్యలను ప్రభుత్వాలు,అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలోకార్యవర్గ సభ్యులు ఆదిమూలం సురేష్, బేతాల బాబు,ఆకుల నవీన్,పుట్ట కార్తీక్,కొత్తింటి సురేష్,సుంకి శివ లను ఎన్నుకున్నారు.**

## నిమ్మలగూడెంలో ఘోర రోడ్డు ప్రమాదం -- యువకుడు మృతి



ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం, ఆగస్టు 26 ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిమ్మలగూడెం వద్ద మంగళవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లక్కవరం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై ద్వారకాతిరుమల వైపు వెళుతుండగా, జి.కొత్తపల్లి నుంచి లక్కవరం వైపు వస్తున్న టాటా ఏస్ వాహనం బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి క్షతగాత్రులను జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే లక్కవరం గ్రామానికి చెందిన ఆరుగొల్లు కళ్యాణ్ (26) మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మరో యువకుడి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో జంగారెడ్డిగూడెంలోని మమత ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. మృతుడు కళ్యాణ్‌కు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి కళ్యాణ్ ఒక్కడే కుమారుడు కావడంతో ఆయన మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనతో లక్కవరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందిస్తున్న జిల్లా రేషన్ డీలర్ సంఘం నాయకులు



ఏలూరు జిల్లా, ఏలూరు, ఆగస్టు 26 రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్నట్టు సమస్యల మీద ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ కి వినతిపత్రం అందించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా గౌరవ అధ్యక్షులు రాజులపాటి గంగాధర్ గౌడ్ఏలూరు జిల్లా అధ్యక్షులు తలారి రామకృష్ణ మరియు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు...1)65 సంవత్సరాలునిండిన వృద్ధులు.వికలాంగులుకు వారి ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేస్తున్నామని .మా రేషన్ డీలర్లలో కూడా 65 సంవత్సరాలు నిండిన వృద్దులు వికలాంగులు ఉన్నారని ఈ పంపిణీ చాలా కష్టతరంగా ఉంటుందని డోర్ డెలివరీ పంపిణీ సమయంలో మహిళా డీలర్లు 65 సంవత్సరాల నుండిన రేషన్ డీలర్లు వికలాంగు లైన డీలర్లు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.2)ప్రస్తుతం ప్రభుత్వం వారు ప్రతి బియ్యం బస్తాను. వేయింగ్ మిషన్ మీద పెట్టి స్కానింగ్ 2 సార్లు స్కాన్ చేయాలని అప్పుడే సరుకుమా ఈపాస్ మెషన్లో రిసీవ్ అవుతుందని చెబుతున్నారు ఈ విధానం వల్ల వృద్ధులైన డీలర్లు మహిళా డీలర్లు చాలా ఇబ్బందులకు గురి అవుతారు3)ఐ వి ఆర్ ఎస్ కాల్స్ కార్డుదారుల యొక్క ఫీడ్బ్యాక్ వల్ల ఇబ్బందులు పడుతున్నాము 4) రేషన్ డిపోల వారీగా విజిలెన్స్ కమిటీ కమిటీ ఏర్పాటు కొరకు వేదింపులు ఈ విధానం వల్ల మాకు పని భారం పెరుగుతుంది కాబట్టి మాకు రేషన్ డీలర్గా గౌరవప్రదంగా బ్రతకడానికి అవసరమైన జీవన భృతి కల్పించాలనిచాలీచాలని కమిషన్లతో ఇబ్బంది పడుతున్నామని. ప్రస్తుతం వచ్చే కమిషన్ 5వేల కూడా రావడం లేదని రూమ్ రెంట్లు .కరెంట్ బిల్లులు .హెల్పర్ జీతాలు పెరిగాయని డీలర్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని రేషన్ డీలర్ల కుటుంబ పోషణ నిమిత్తం ప్రతి డీలర్ కు రెండు ప్రతి డీలర్ కు 25వేల రూపాయలు ఆదాయం వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని. రకరకాల నిబంధనల పేరిట డీలర్లను ఒత్తిడిగురి చేయొద్దని డీలర్లకు పని భారం తగ్గించాలని రేషన్ డీలర్లు ఏలూరు జిల్లా నుండి అన్ని మండలాల నుండి అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని జెసి గారికి వినతిపత్రం అందించినారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ అధ్యక్షులు కే ఎన్ వి ప్రసాద్. నూజివీడు డివిజన్ అధ్యక్షులు బి ప్రసాద్ రాజు. ఏలూరు డివిజన్ అధ్యక్షులు రాజశేఖర్.ఏలూరు ప్రధాన కార్యదర్శి సిహెచ్ కృష్ణంరాజు. మరిది వెంకట్రావు. పసుపులేటి శివకుమార్ .షిరాజ్.నూజివీడు అధ్యక్షులు సిహెచ్ కృపారావుపెదవేగి అధ్యక్షులు నాగరాజు.భీమడోలు అధ్యక్షులు యూ.జయరాజు.నిడమర్రు అధ్యక్షులు సుబ్బారావు. సూరిబాబు.ద్వారకాతిరుమల షాకీర్ .రేషన్ డీలర్ల మహిళ అధ్యక్షురాలు రాయి విమల.ఉంగుటూరు ట్రెజరర్ శివకేశవ.దెందులూరు ఉపాధ్యక్షులు వి.ఆరోగ్యం. శ్రీను. నాగరాజు. సిహెచ్ నాని తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జి కంభం విజయరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.



రేపు అనగా 26-08-2026 కామవరపుకోట పంచాయతీ లో కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ పర్యవేక్షణ లో చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జ్ కంభం విజయరాజు పర్యటన:రేపు మధ్యాహ్నం 1 గంట నుంచి పంచాయతీ లోని కొందరిని పలకరింపులు పరామర్శలు, కొందరి ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశాలు.4 గంటలకు "మాజీ మంత్రి శ్రీ కారుమూరి నాగేశ్వరరావు అక్రమ అరెస్ట్ ని

**ప్రశ్నిస్తూ ప్రెస్ మీట్ప్రెస్ మీట్ ప్రదేశం:**

కామవరపుకోట సౌతన సెంటర్, రాష్ట్ర కల్చరల్ విభాగ కార్యదర్శి సాయిన కనకరాజు ఆఫీస్ పైన మండల వైస్సార్సీపీ ఆఫీస్ లో

## నూతన వధువరులను ఆశీర్వదించినబడుగు బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణ మూర్తి



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 26అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ మల్లికార్జున ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ.శ్రీ శ్రీనివాస కళ్యాణమంటపంలో జరిగిన ఆయన సోదరుడి కుమార్తె మౌనిక వెడ్స్ అభ్యుదయ్ ల వివాహ రిసెప్షన్ వేడుకకు స్థానిక వైసీపీ నాయకులతో కలసి హాజరై నూతన వధువరులను బడుగు బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణ మూర్తి ఆశీర్వదించారు .వీరితో పాటు వైసీపీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, నాగిరెడ్డి పల్లి రామాంజినేయులు, కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి,బీటి రాము, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, బెస్తరపల్లి మాజీ సర్పంచ్ హనుమంతరాయుడు, మసీదు ఓబుళపతి, గంగాధరప్ప, మాజీ అధ్యక్షులు ఆర్.హనుమేష్,బోయ కంబాలపల్లి బాగురప్ప, ప్రసాదు, గొల్ల నాగభూషణం,కొత్తూరు వీరేష్ యాదవ్, దొడగట్ట సూరి యాదవ్ తదితరులు హాజరయ్యారు.

## ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి కీ 92 లక్షల విలువైన 584 బంగారు కవచం 507 గ్రాముల వెండి కవచం బహుకరణ గోపాలపురం



నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల,

శ్రీ వెంకటేశ్వర స్వామివారికి సుమారు రూ.92 లక్షల విలువైన బంగారు కవచం సమర్పణఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం వాస్తవ్యులు వేగుంట సాంబశివరావు -- శ్రీమతి సౌందర్య లక్ష్మి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు, శ్రీ స్వామివారి పట్ల తమ భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా సుమారు రూ.92 లక్షల విలువైన బంగారు కవచాన్ని(584 గ్రాములు)శ్రీ స్వామి (స్వయంభు) వారికి(బంగారు హస్తములతో వక్షస్థలం) భక్తిశ్రద్ధలతో సమర్పించారు.అదేవిధంగా మరో వెండి కవచం (వెండి హస్తములతో వక్షస్థలం) (507 గ్రాములు) ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, శ్రీ స్వామివారి ఆశీస్సులు దాతలు మరియు వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాతలతో పాటు వారి కుటుంబ సభ్యులు చేవూరి లక్ష్మీనారాయణ, చేవూరి ఈశ్వర ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ సురానేని వెంకట సుధాకర రావు, శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం, సంయుక్త కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాధ రావు డి.వి. భాస్కర్, కార్యనిర్వహణ ఇంజనీర్ పాల్గొన్నారు. శ్రీ స్వామివారి సేవలో భాగస్వాములైన దాత కుటుంబానికి దేవస్థానం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు. తెలియజేశారు

# కుళ్లిన వ్యవస్థ.. కోట్లు మింగుతున్న దొంగలు! ఉమ్మడి ఆదిలాబాద్‌లో పంచాయతీ నిధుల స్వాహాపై ఆర్టీఐ యాక్టివిస్ట్ దుర్గం శరత్ చంద్ర నిప్పులు చెరిగారు!

**ఫేక్ బిల్లులతో ప్రజాధనం లూటీ.. స్పందించని యంత్రాంగంపై విరుచుకుపడిన శరత్ చంద్ర.. రాష్ట్ర ఆర్టీఐ కమిషన్ పనితీరుపై తీవ్ర ఆగ్రహం!**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా: ఆగస్టు 26 అభివృద్ధికి కేరాఫ్‌గా నిలవాల్సిన గ్రామ పంచాయతీలు ప్రస్తుతం అవినీతి అక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని మండలాల్లో గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు క్షేత్రస్థాయిలో అభివృద్ధికి నోచుకోకుండా, కొందరి జేబుల్లోకి వెళుతున్నాయన్న ఆరోపణలు తీవ్రరూపం దాల్చాయి. పంచాయతీ నిధులను సక్రమంగా ఖర్చు పెట్టకుండా, నకిలీ (ఫేక్) బిల్లులను సృష్టిస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న దొంగ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు మరియు కొందరు జిల్లా అధికారుల బండారాన్ని ఆర్టీఐ యాక్టివిస్ట్ దుర్గం శరత్ చంద్ర బట్టబయలు చేశారు.?గత ఎన్నో సంవత్సరాలుగా ఇదే తంతు కొనసాగుతోందని, ఎలాంటి రికార్డుల్లోనూ పనులు సక్రమంగా చూపకుండా కేవలం నకిలీ డాక్యుమెంట్లు సృష్టిస్తూ అమాయక గ్రామ ప్రజల చెవులలో పువ్వులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పనులు చేయకుండానే రికార్డుల్లో మాత్రం భారీగా పనులు జరిగినట్లు చూపించి, నిధులను స్వాహా చేస్తున్న ఆ దొంగలెవరు అంటూ ఆయన సూటిగా నిలదీశారు. ఈ అవినీతి తంతుపై ప్రింట్ మీడియాకు ఆయన విడుదల చేసిన ప్రత్యేక ప్రకటనలో సంచలన విషయాలు వెల్లడించారు.ఇష్టారాజ్యంగా నిధుల గోల్‌మాల్ - కంపుకొడుతున్న అవినీతి?ఇంకుడు గుంతల నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు, ఉపాధి హామీ పథకం పనులు, మరియు గ్రామాల్లోని సైడ్ డ్రైనేజీల నిర్మాణం వంటి ప్రతి అంశంలోనూ భారీ ఎత్తున అవినీతి జరుగుతోందని దుర్గం శరత్ చంద్ర ఆరోపించారు. "గ్రామాల్లో ఎక్కడ చూసినా సైడ్ డ్రైనేజీ నిధుల గోల్‌మాల్ ఎంత గబ్బు వాసన వస్తుందో... ఈ అవినీతి కూడా అంతకంటే ఎక్కువగా కంపు కొడుతోంది" అని ఆయన ఘాటుగా విమర్శించారు. నిద్రపోతున్న అధికారులు స్పందించకపోవడం వల్లే గ్రామాలు అభివృద్ధికి దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపోయినా, ఏదైనా చిన్న పని జరగాలన్నా అధికారులు ముందే కమిషన్లు డిమాండ్ చేస్తూ ప్రజల సొమ్మును మింగుతున్నారని ధ్వజమెత్తారు. "ఇంతవరకు ఉమ్మడి జిల్లాలో వేసిన సీసీ రోడ్ల సినిమా ఏమిటో బయటపెడతారా? అధికారులకు నిజంగా దమ్ముంటే ఒరిజినల్ రికార్డులను, ఒరిజినల్ బిల్లులను బయటపెట్టగలరా?" అంటూ ఆయన తీవ్ర సవాల్ విసిరారు. కాగితాలపై మాత్రం కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చూపించి, క్షేత్రస్థాయిలో గ్రామాలను నిర్వీర్యం చేస్తున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.?రాష్ట్ర ఆర్టీఐ కమిషన్ పనితీరుపై తీవ్ర అసంతృప్తి?కిందిస్థాయి అధికారుల అవినీతిని ప్రశ్నిస్తూ, సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వివరాలు రాబట్టాలని ప్రయత్నిస్తున్న సామాన్యులకు మరియు యాక్టివిస్టులకు రాష్ట్ర స్థాయిలోనే నిరాశ ఎదురువుతోందని దుర్గం శరత్ చంద్ర తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషన్ ఆఫీసులో బాధితులకు ఒక్కరికి కూడా న్యాయం జరగడం లేదని ఆయన ఆరోపించారు.ఆర్టీఐ కింద దాఖలు చేసిన కేసుల ఫైళ్లను ఏ మూలన పడేస్తున్నారో అధికారులకే తెలియాలని, ఆర్టీఐ కమిషన్ ఆఫీసులో కనీసం ఒక్క ఆర్డర్ కాపీనైనా సక్రమంగా బయటికి తీశారా అని ఆయన నిలదీశారు. కిందిస్థాయిలో జరిగే భారీ అవినీతిని అరికట్టాల్సిన అత్యున్నత సమాచార హక్కు సంస్థలే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ఇక సామాన్యుడికి న్యాయం ఎక్కడ దొరుకుతుందని ఆయన ప్రశ్నించారు.అధికారులకు హెచ్చరిక ఇప్పటికైనా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ నిధుల స్వాహాపై సమగ్ర విచారణ జరపాలని, ఫేక్ బిల్లులతో కోట్లాది రూపాయలు దోచుకున్న సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీడీవోలు మరియు అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని దుర్గం శరత్ చంద్ర డిమాండ్ చేశారు. లేనిప ప్రజలను కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, అవినీతి అధికారుల బండారాన్ని మరింత బలంగా ప్రజాక్షేత్రంలో ఎండగడతామని ఆయన హెచ్చరించారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## తిమ్మాపురం వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామ ఎంపీటీసీ సభ్యులు శ్రీమతి కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు కుమార్తె వివాహ సందర్భంగా, పెళ్లి కుమార్తెను ఆశీర్వదిస్తున్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట



రాజు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ పిపూరి దాలయ్య నియోజకవర్గ నాయకులు పసుమర్తి రతీష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సుబ్బారావు ద్వారకాతిరుమల మండల పార్టీ నాయకులుమొగతడకల ఓం ప్రకాష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంటా శ్రీనివాసరావు మండల బిసీడీపీ అధ్యక్షులు పిపూరి కిషోర్, గంట వారి గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు, సతీష్ క్లస్టర్ ఇంచార్జి పాకలపాటి మధు నాయకులు నాదెళ్ల వెంకటేశ్వరరావు, కొయ్యలమూడి రాంబాబు, కానుమిల్లి విష్ణు పెండ్లి ప్రకాష్ బొట్ల సాయి తదితరులు పాల్గొన్నారు

## ఎలుగుబంటి దాడి.. తీవ్ర గాయాలు.



ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 26: కుందుర్పి: తెల్లవారుజామున తోటకు వెళ్లిన రైతుపై ఎలుగుబంటి దాడి చేయడంతో తీవ్ర గాయాలైన ఘటన కుందుర్పి మండలం తెనగల్లు గ్రామంలో చోటుచేసుకుంది. తెనగల్లు గ్రామానికి చెందిన రైతు వెంకటేశులు తెల్లవారుజామున తోటకు వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా ఎలుగుబంటి దాడి చేసింది. ఊహించని విధంగా జరిగిన దాడితో వెంకటేశులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆయనను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఎలుగుబంట్లు సంచరిస్తుండటంతో పొలాలకు వెళ్లాలంటేనే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళ్ళాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. గ్రామ పరిసరాల్లో వన్యప్రాణుల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎలుగుబంట్ల సంచారాన్ని అరికట్టి, రైతులు, వ్యవసాయ కూలీలు సురక్షితంగా పొలాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వన్యప్రాణుల నుంచి గ్రామస్తులకు రక్షణ కల్పించేందుకు అటవీ శాఖ అధికారులు తక్షణ చ



## కుందుర్పిలో విషాదం. ఒకే రోజు మృతి చెందిన తండ్రీకొడుకులు..

నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 26: కుందుర్పి మండల**



కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ సర్పంచ్ బోయ పాతన్న, ఆయన కుమారుడు పరశురామప్ప ఇద్దరూ ఒకే రోజు కన్నుమూశారు. ఈ తండ్రీకొడుకుల అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.




విషయం తెలుసుకున్న అనంతపురం మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య కుందుర్పిలోని వారి నివాసానికి చేరుకున్నారు. మృతి చెందిన తండ్రీకొడుకులు బోయ పాతన్న, పరశు రామప్పల భౌతికకాయాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఒకే ఇంట్లో ఇద్దరు ముఖ్యమైన వ్యక్తులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ ఓదార్చారు. వారికి తన సానుభూతిని తెలియజేస్తూ, పార్టీ పరంగా, వ్యక్తిగతంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక నాయకులు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు మరియు గామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి చలో ఢిల్లీ సిపిఐ బి కే ఎం యు



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26: ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు బకాయిపడ్డ 8 వారాల కూలి డబ్బులు తక్షణం చెల్లించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు డ్వామా అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కె యం యు) ద్వారకాతిరుమల మండల సమితి ఆధ్వర్యంలో




తిమ్మాపురం లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బికేఎంయు నాయకులు, సిపిఐ నాయకులు పరిశీలించి, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2005లో యూపీఏ వన్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గ్రామీణ పేదలు పనులు లేని టైంలో వలసలు పోకుండా నివారించుటకు ఉపాధి హామీ చట్టం ఎంతో ఉపయోగపడ్డదని వారు పేర్కొన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా ఉపాధి హామీ చట్టాన్ని నిధులు కోతబెట్టుతూ నీరు కరుస్తుందని వారు తెలిపారు. 2025 చివరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చి, గ్రామీణ పేదలకు అన్యాయం చేసిందని వారన్నారు. తిరిగి పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటవ తేదీన ఢిల్లీలో సిపిఐ, బి కె ఎం యు ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నట్లు కృష్ణ చైతన్య, వెంకటేశ్వరరావు తెలిపారు. బికేఎంయు జిల్లా సహాయ కార్యదర్శి గోలేటి బాల యేసు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు బకాయిపడ్డ కూలి డబ్బులను తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఉపాధి హామీ అధికారులకు తెలియజేశారు. ముఖ్యమైన వల్ల ఉపాధి కూలీలకు నష్టం జరుగుతుందని తక్షణమే ఆ నష్టాన్ని నివారించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బికేఎంయు ద్వారకాతిరుమల మండల కార్యదర్శి యడ్లపల్లి రమేష్, దిద్దే రాణి, యడ్లపల్లి లక్ష్మి, పెండ్ర వేణు, ఉండి మణెమ్మ, యడ్లపల్లి మారెమ్మ, జాలాది చింతాలు, చొట్టపల్లి మరియమ్మ, మైపా సావిత్రి, పెండ్ర బాలామణి తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు తండ్రి--కొడుకు మృతి... విషాదంలో కుటుంబం..పరామర్శించి నివాళులు అర్పించిన ఉమామహేశ్వర నాయుడు...







కళ్యాణదుర్గగోవిందు ఆగస్టు 26: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండల కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ సర్పంచ్ బోయ పాతన్న, ఆయన కుమారుడు పరశురామప్ప ఇద్దరూ ఒకే రోజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు వారి స్వగృహానికి చేరుకొని వారి పార్థీవ దేహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఒకేరోజు కుటుంబంలో ఇద్దరు ముఖ్య వ్యక్తులు మృతి చాలా బాధాకరమని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న యూత్ సభ్యులు

ఏలూరు జిల్లా, కామవరపు కోట , ఆగస్టు 26 ఘనంగా మదర్ తెరిసా జయంతి.26.8.26.



మండలంలో పలు గ్రామాలలో మదర్ తెరిసా జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తూరు మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో యూత్ అధ్యక్షులు మేడంకి జీవన్ అధ్యక్షతన, విగ్ర ధాత కొయ్యగూర వెంకటేశు మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. వృద్ధులకు దుస్తులు అందజేసి, గ్రామంలోని గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న ఆరు నెలల బాలుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు టోకూరి బలరాం మాట్లాడుతూ అభాగ్యులు, రోగులు అనాధలకు ఆశాజ్యోతి గా మదర్ తెరిసా తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఆమె సేవా స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకుని తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వెలగలేటి వెంకటేష్, తైదలసుందర రావు, టోకూరీ సౌజయ్, ఉసేలక్ష్మీనారాయణ, టోకూరి విజయ్, వెంకట, సుభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరామర్శికి వెళ్లిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్



ఏలూరు జిల్లా, లింగపాలెం, ఆగస్టు 26 లింగపాలెం మండలం మఠం గూడెం గ్రామంలో స్వర్గస్తులైన తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ గంటా సాయి కృష్ణ కుటుంబ సభ్యులను శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. శ్రీ గంటా సాయి కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుల వెంట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజ పాల్గొన్నారు.



ఏలూరు జిల్లా, కామవరపు కోట, ఆగస్టు 26 కామవరపుకోట మండలం కామవరపుకోట గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ మిడత రమేష్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన చింతలపూడి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి జనరల్ సెక్రెటరీ గౌరవనీయులు శ్రీ ఉన్నమట్ల ఎలిజా. ఘనంగా మదర్ తె రే సా జయంతి వేడుక మదర్ తెరే సా సేవలు మరువలేని వి ప్రేమ కరుణ మార్గదర్శక0 కావాలి తెన్నేటి సురేష్ మాది ఆర్టిఏ ఎక్స్ప్రెస్ న్యూస్ పెట్టండి మదర్ థెరిసా జయంతి ఆగస్టు 26 ఆమె జననం ఆగస్టు 26. 1910 జయంతి ప్రతిఏటా ఆగస్ట్ 26న జరుపుకుంటారు నోబెల్ శాంతి అవార్డు గ్రహీత భారతరత్నం మదర్ తెరిసా 116వ జయంతి బుధవారం రుస్తుం బాధలోని లె ప్రసి కాలనీలో షా లే మ్ సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ముందుగా స0 స్థ చైర్మన్ మరియు మాదిగ సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెన్నేటి సురేష్ మాది మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘ న నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థ సేవకు ప్రతిరూపమై న మదర్ తెరిసా సేవలు గుర్తు చేశారు చిన్న వయసులోనే ఆమె దైవ సేవ వైపు అకర్షితు లయ్యి తన జీవితాన్ని పూర్తిగా రోగులు అనాథలు మరియు పేదల సేవకి అంకితం చేశారని కొని యడారు ఆమె కోల్‌కతా లో మిషనరీ స్ ఆఫ్ చారిటి సంస్థ ను స్థాపి 0 చి అ శ్రయాలు పాఠశాలలు మరియ అసుపత్రుల ఏర్పాటుచేసి సమాజంలో ఎవరైతే ఆదరణ కోల్పోతారు వారిలో దేవుని చూసి ఆదరించాలని అన్నారు ఆమె చేసిన సేవలు కు గుర్తింపుగా ప్రభుత్వం 1979లో అత్యు న్నత నోబెల్ శాంతి బహుమతి అందించిందని అన్నారు ఆమె మన మధ్య లేకపోయినా ఆమె చూపిన ప్రేమ కరుణ మనకు ఇప్పటికీ మార్గదర్శకం కావాలని పిలుపునిచ్చారు పేదలు కుష్టి రోగులు అనాదుల సేవకు ఆమె తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేశారని కోల్ కల తా మురికి వాడల్లో ఆమె చూపిన ప్రేమను చూసి అభివర్ణించి అనంతరం అనంతరం కేక్ కటింగ్ చేసి కౌన్లీ శుభకార్యాలు జయంతి కార్యాలు జ్ఞాపకార్థ కార్యక్రమాలు సందర్భంగా గత కొంతకాలంగా మా కాలనీలు భోజనాలు ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు చేస్తు మోటపల్లి సుందర్ సింగ్ తెన్నేటి ఏసుబాబు సగ్రా రాధాకృష్ణ లక్కవరపు బుజ్జి ముటు రి లావణ్య కుమార్ చె ట్టుం శ్రీధర్ నల్లి రాజు తెన్నేటి ఏసోబు తెన్నేటి రవి ముటు రి చరణి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మదర్ తె రే సా జయంతి వేడుక మదర్ తెరే సా సేవలు మరువలేని వి ప్రేమ కరుణ మార్గదర్శకం కావాలి తెన్నేటి సురేష్ మాది



పెట్టండి మదర్ థెరిసా జయంతి ఆగస్టు 26 ఆమె జననం ఆగస్టు 26. 1910 జయంతి ప్రతిఏటా ఆగస్ట్ 26న జరుపుకుంటారు నోబెల్ శాంతి అవార్డు గ్రహీత భారతరత్నం మదర్ తెరిసా 116వ జయంతి బుధవారం రుస్తుం బాధలోని లె ప్రసి కాలనీలో షా లే మ్ సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ముందుగా స0 స్థ చైర్మన్ మరియు మాదిగ సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెన్నేటి సురేష్ మాది మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘ న నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థ సేవకు ప్రతిరూపమై న



మదర్ తెరిసా సేవలు గుర్తు చేశారు చిన్న వయసులోనే ఆమె దైవ సేవ వైపు అకర్షితు లయ్యి తన జీవితాన్ని పూర్తిగా రోగులు అనాథలు మరియు పేదల సేవకి అంకితం చేశారని కొని యడారు ఆమె కోల్‌కతా లో మిషనరీ స్ ఆఫ్ చారిటి సంస్థ ను స్థాపి 0 చి అ శ్రయాలు పాఠశాలలు మరియ అసుపత్రుల ఏర్పాటుచేసి సమాజంలో ఎవరైతే ఆదరణ కోల్పోతారు వారిలో దేవుని చూసి ఆదరించాలని అన్నారు ఆమె చేసిన సేవలు కు గుర్తింపుగా ప్రభుత్వం 1979లో అత్యు న్నత నోబెల్ శాంతి బహుమతి అందించిందని అన్నారు ఆమె మన మధ్య లేకపోయినా ఆమె చూపిన ప్రేమ కరుణ మనకు ఇప్పటికీ మార్గదర్శకం కావాలని పిలుపునిచ్చారు పేదలు కుష్టి రోగులు అనాదుల సేవకు ఆమె తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేశారని కోల్ కల తా మురికి వాడల్లో ఆమె చూపిన ప్రేమను చూసి అభివర్ణించి అనంతరం అనంతరం కేక్ కటింగ్ చేసి కౌన్లీ శుభకార్యాలు జయంతి కార్యాలు జ్ఞాపకార్థ కార్యక్రమాలు సందర్భంగా గత కొంతకాలంగా మా కాలనీలు భోజనాలు ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు చేస్తు మోటపల్లి సుందర్ సింగ్ తెన్నేటి ఏసుబాబు సగ్రా రాధాకృష్ణ లక్కవరపు బుజ్జి ముటు రి లావణ్య కుమార్ చె ట్టుం శ్రీధర్ నల్లి రాజు తెన్నేటి ఏసోబు తెన్నేటి రవి ముటు రి చరణి తదితరులు పాల్గొన్నారు

## సాగిపాడు పంచాయతీకి 50 స్ట్రీట్ లైట్లు విరాళమిచ్చిన తమ్మినేని శ్రీను



ఏలూరు జిల్లా, సాగిపాడు, ఆగస్టు 26 : సాగిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో వీధి దీపాల సమస్యను పరిష్కరించేందుకు చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ బావమరిది తమ్మినేని శ్రీను ఉదారత చాటుకున్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో వెలుగులు నింపేందుకు ఆయన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 50 స్ట్రీట్ లైట్లను విరాళంగా అందజేశారు. పంచాయతీ అభివృద్ధి అధికారి బాణావతు బాలాజీ గ్రామంలో వీధి దీపాల కొరతను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, తమ్మినేని శ్రీను తక్షణమే స్పందించి లైట్లను సొంత నిధులతో కొనుగోలు చేశారు. ఈ లైట్లను సాగిపాడు, వీరంపాలెం, రత్నగిరి నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి పంచాయతీ సిబ్బందికి బుధవారం అందజేశారు చేశారు. ప్రజల సౌకర్యార్థం వెంటనే స్పందించి లైట్లు మంజూరు చేసిన తమ్మినేని శ్రీనుకు గ్రామస్థులు, అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మినేని నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తమ్మినేని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గుండుగొలను సుబ్బారావు, వడ్లమూడి.రాంబాబుతో పాటు పలువురు స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH-515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి



## మి ల ద్. ఉన్. న బీ శుభాకాంక్షలు
## మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు




ప్రతి నిది నరసాపురం ఆగస్టు 26 మీ జీవితంలో శాంతి సంతోషం ఆరోగ్యం ఐశ్వర్యం నింపాలవి మిలాద్. ఉన్. న బీ శుభాకాంక్షలు జక్కం శ్రీ మన్నా రా య ణ నరసాపురం మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్

## ఉండిలో జలవనరుల శాఖ నూతన కార్యాలయం ప్రారంభం



ఉండి, ఆగస్టు,27పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ నాగేశ్వరరావు) ఉండి స్థానిక జలవనరుల శాఖ డిస్ట్రిబ్యూటరీ కమిటీ నూతన కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా




లేని విధంగా ఉండి నియోజకవర్గంలో ఇటువంటి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. అధికారులు, స్థానిక నీటి సంఘం నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రతి ఒక్క రైతుకు సాగునీరు అందించాలని సూచించారు.గతంతో పోలిస్తే ప్రస్తుతం నీటి పారుదలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతోందని తెలిపారు. పంట కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీరు, సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ అధికారులు, నీటి సంఘం డిసిసి అధ్యక్షుడు తోట పణి కుమార్ , డి సి సి వైస్ చైర్మన్ మంతెన సాయి లచ్చి రాజు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి 28న క్యాంప్ కోర్టు

**- వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పాడేరు ఎస్ఈ సూచన**




అల్లూరి జిల్లా చింతపల్లి ఆగస్టు 26 : విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో రేపు శుక్రవారం చింతపల్లిలో సీజీఆర్ఎఫ్ (వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక) క్యాంప్ కోర్టును నిర్వహించనున్నారు. స్థానిక సబ్ డివిజన్ కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ కోర్టు అందుబాటులో ఉంటుందని పాడేరు ఎస్ఈ వై.విజయానంద్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ క్యాంప్ కోర్టు వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సీజీఆర్ఎఫ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి. సత్యనారాయణ, స్వతంత్ర సభ్యుడు మురళీకృష్ణ, ఫైనాన్స్ సభ్యుడు సుబ్బారావు హాజరుకానున్నారని తెలిపారు. విద్యుత్ సరఫరాలో పదే పదే అంతరాయాలు, వోల్టేజీ హెచ్చుతగ్గులు, బిల్లుల్లో అసాధారణ మార్పులు వంటి రోజువారీ ఇబ్బందులతో పాటు.. కొత్త సర్వీసుల మంజూరు, మీటర్ల పేరు మార్పిడి, సరఫరా పునరుద్ధరణలో జరుగుతున్న జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు తదితర సమస్యలను వినియోగదారులు నేరుగా ఈ కోర్టు దృష్టికి తీసుకురావచ్చని ఎస్ఈ పేర్కొన్నారు. క్యాంప్ కోర్టులో అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయడం ద్వారా వాటికి తక్షణ పరిష్కారం లభిస్తుందని, కాబట్టి చింతపల్లి పరిసర ప్రాంతాల వినియోగదారులు ఈ సదవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే, విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు వినియోగదారులు ఎప్పుడైనా 1912 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేయవచ్చని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ విలేకరుల సమావేశంలో డిప్యూటీ ఈఈ సన్ని రాంబాబు, జేఈఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మహిళా బాస్కెట్‌బాల్ పోటీలను వీక్షించిన ఏపి స్పోర్ట్స్ డైరెక్టర్లు కొవ్వాసు జగదీశ్వరి, రవీంద్రనాథ్





పోలవరం ఆగస్టు 26 అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా మహిళా బాస్కెట్‌బాల్ పోటీలను శాప్ డైరెక్టర్లు కొవ్వాసు జగదీశ్వరి, రవీంద్రనాథ్ వీక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను, ఆటలో వారి నైపుణ్యాన్ని, పట్టుదలను వారు ఆసక్తిగా పరిశీలించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్న మహిళా క్రీడాకారులను అభినందిస్తూ, క్రీడల్లో గెలుపోటముల కంటే క్రమశిక్షణ, నిరంతర సాధన, క్రీడాస్ఫూర్తి ఎంతో ముఖ్యమని కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు.మహిళా క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. అమరావతి ఛాంపియన్షిప్ ద్వారా క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి వేదిక లభిస్తోందని తెలిపారు.

## రాఖీ 'వెలుగు'ల్లో చింతపల్లి
## సందడిగా మారిన ప్రధాన మార్కెట్
## రంగురంగుల రాఖీల కొనుగోలులో నిమగ్నమైన తోబుట్టువులు



అల్లూరి జిల్లా చింతపల్లిఆగస్టు 26 : పవిత్ర రక్షాబంధన్ పండగను పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రం పండుగ శోభను సంతరించుకుంది. రాఖీ పౌర్ణమి సమీపిస్తుండటంతో పట్టణంలోని ప్రధాన వ్యాపార వీధులు, మార్కెట్ ప్రాంతాలు జనం రద్దీతో కిటకిటలాడుతున్నాయి. చింతపల్లిలోని షాపులన్నీ విభిన్న నమూనాలు, ఆకర్షణీయమైన డిజైన్లు, రంగురంగుల రాఖీలతో కన్నుల పండువగా ముస్తాబయ్యాయి. తమ సోదరుడి మణికట్టుపై మెరిసేందుకు తగిన రాఖీలను ఎంచుకోవడంలో యువతులు, తమ చెల్లెళ్లకు అపూర్వమైన కానుకలు ఇచ్చేందుకు యువకులు ఆసక్తి చూపడంతో వ్యాపార సముదాయాల వద్ద కోలాహలం నెలకొంది. రూ. 10 డిజైనర్ రాఖీల నుంచి రూ. 500 విలువైన ఫ్యాన్సీ, లైటింగ్ రాఖీల వరకు విరివిగా అందుబాటులో ఉన్నట్లు వర్తకులు చెబుతున్నారు. కేవలం పట్టణ ప్రజలే కాకుండా మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం ప్రజలు పెద్ద ఎత్తున చింతపల్లి మార్కెట్‌కు పోటెత్తుతున్నారు. రాఖీలతో పాటు స్వీట్లు, బహుమతుల కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారగా, వ్యాపారాలు మళ్లీ పుంజుకున్నాయని స్థానిక వర్తకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు, పరస్పర రక్షణకు నిదర్శనంగా నిలిచే ఈ పండగను ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గిరిజనులు, స్థానికులు సమాయత్తమవుతున్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గోపాలపురం నియోజకవర్గశీ ప్రతినిధి ఆగస్టు 26 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) గోపాలపురం మార్కెట్ యార్డ్ నందు ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు లి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పాలకవర్గం ప్రాధాన్యత ఇస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీలు, సొసైటీలను, రైతు సంఘాలను సమన్వయం చేసి ఒక తాటిపైకి తీసుకురావాలని రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు రైతు పండించే ప్రతి ఒక్క గింజను ప్రభుత్వం కొనుగోలు చేయడమే కాకుండా తక్షణమే వారి అకౌంట్లోకి నగదు చెల్లిస్తున్నామని ప్రభుత్వం రైతుల పట్ల ఎప్పుడూ చిత్తశుద్ధి ఉంటుందని అన్నారు. గోపాలపురం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హామీ ఇచ్చారు.

## రైతు సంక్షేమమే
## ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 గోపాలపురం మార్కెట్ యార్డ్ నందు ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు లి ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పాలకవర్గం ప్రాధాన్యత ఇస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీలు, సొసైటీలను, రైతు సంఘాలను సమన్వయం చేసి ఒక తాటిపైకి తీసుకురావాలని రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు రైతు పండించే ప్రతి ఒక్క గింజను ప్రభుత్వం కొనుగోలు చేయడమే కాకుండా తక్షణమే వారి అకౌంట్లోకి నగదు చెల్లిస్తున్నామని ప్రభుత్వం రైతుల పట్ల ఎప్పుడూ చిత్తశుద్ధి ఉంటుందని అన్నారు. గోపాలపురం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హామీ ఇచ్చారు.

## స్వర్గీయ సనుమూరి
## సత్యనారాయణ పేరుమీద వృద్ధాశ్రమంలో అన్నదానం..



పోలవరం ఆగస్టు 26) పోలవరం మండలం స్థానిక గోదావరి నిలయం వృద్ధాశ్రమములో కొత్తపట్టిసీమ గ్రామ కాపురస్తులైన కీ.శే. సనుమూరి సత్యనారాయణ పేరు మీద ఆయన కుమార్తెలు మరియు కుటుంబ సభ్యులు బుధవారం ఆశ్రమ వాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .సత్యనారాయణప్రథమ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కీ.శే. సనుమూరి సత్యనారాయణ పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని ఆయన పేరు మీద అన్నదానం చేసిన కుటుంబ సభ్యులకు ఆశ్రమ నిర్వాహకులు,వృద్ధులు ధన్యవాదములు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్వర్గీయ సత్యనారాయణ కుమార్తెలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని స్వయంగా వృద్ధులకు భోజనాలు వడ్డించారు..

## మానవత్వానికి ప్రతిరూపం మదర్ థెరిసా .. కొవ్వాసు జగదీశ్వరి..

**మదర్ థెరిసా కు నివాళులు అర్పించిన శాప్ డైరెక్టర్ జగదీశ్వరి..**




పోలవరం ఆగస్టు 26మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఆమె సేవలను స్మరించుకోవడం మనందరికీ ఎంతో స్ఫూర్తిదాయకం ఏపి స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. పేదలు, అనాథలు, నిరాశ్రయులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలిచి, మానవత్వానికి కొత్త అర్థాన్ని చూపించిన మహనీయురాలు మదర్ థెరిసా అని అన్నారు.ఆమె జీవితమంతా సేవకే అంకితం చేశారన్నారు. కులం, మతం, ప్రాంతం అనే తేడాలు లేకుండా అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా ఆదరించారని సమాజంలో అణగారిన వర్గాలకు ప్రేమ, గౌరవం, భరోసా కల్పించారని ఆమె చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచాయని జగదీశ్వరి గుర్తు చేశారు.ముఖ్యంగా "సేవ చేయడానికి సంపద కంటే మంచి మనసు ముఖ్యం" అనే సందేశాన్ని ఆమె తన జీవితంతో చూపించారన్నారు. ఒక చిన్న సహాయం, ఒక ప్రేమపూర్వకమైన మాట, ఒక ఆప్యాయమైన స్పర్శ కూడా బాధలో ఉన్న వ్యక్తికి ఎంతో ధైర్యాన్ని ఇవ్వగలదని ఆమె నిరూపించారన్నారు.క్రీడా రంగంలోనూ మనం ఈ మానవతా విలువలను ముందుకు తీసుకెళ్లాలని క్రీడాకారుల్లో ప్రతిభతో పాటు క్రమశిక్షణ, సహకారం, ఇతరుల పట్ల గౌరవం, సేవాభావం పెంపొందించాలని గెలుపు మాత్రమే కాకుండా, మన చుట్టూ ఉన్నవారికి అండగా నిలవడం కూడా గొప్ప విజయమే అవుతుందని జగదీశ్వరి పేర్కొన్నారు.మదర్ థెరిసా జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుందని మన జీవితంలో మనం సాధించినది ఎంత అన్నదానికంటే, మన వల్ల ఎంతమంది జీవితాల్లో మంచి మార్పు వచ్చిందనేదే నిజమైన గొప్పతనం అన్నారు ఆమె చూపిన ప్రేమ, సేవ, కరుణ, మానవత్వం అనే మార్గంలో మనమందరం ముందుకు సాగుదాం. మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆమె ఆశయాలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టాలని కోరుకుంటున్నామని కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు.

## ఎస్సీ హాస్టల్ విద్యార్థి అక్షయ్ ను పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 26శెట్టూర్ ఎస్సీ హాస్టల్ కాంపౌండ్ వాల్ కూలి గాయపడిన విద్యార్థి అక్షయ్ ను మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పరామర్శించారు. ప్రస్తుతం అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జి.జి. హెచ్)లో చికిత్స పొందుతున్న అక్షయ్ ను ఆయన స్వయంగా కలిసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి తక్షణ ఖర్చులు మరియు తదితర అవసరాల కోసం మాజీ ఎంపీ ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం తలారి రంగయ్య మాట్లాడుతూ, బాధిత విద్యార్థికి మెరుగైన మరియు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. "ఆ విద్యార్థికి ఏ అవసరమొచ్చినా నేనున్నానని" భరోసా ఇస్తూ, అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలిపారు. హాస్టల్ భవనాల భద్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, శెట్టూరు, బ్రహ్మసముద్రం మండలాల కన్వీనర్లు ఎంఎస్ హనుమంత రాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎనములదొడ్డి మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, బసాపురం మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు మండల ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీల నియామకం



అల్లూరి జిల్లా చింతపలి ఆగస్టు 26 : కొయ్యూరు మండలంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్), ఎంఎస్పీ, మాదిగ మహిళా సమాఖ్య (ఎంఎంఎస్) నూతన కార్యవర్గాలను నియమించారు. ఉమ్మడి అల్లూరి జిల్లా ఇన్చార్జి మోర్త బుజ్జిబాబు మాదిగ ఆధ్వర్యంలో ఈ నియామక ప్రక్రియను చేపట్టారు. ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు ముసురుపాము దారబాబు మాదిగ, చిందాడ చిన్న మాదిగ, పెదపూడి నాగేశ్వరరావు మాదిగ, చిందాడ దారబాబుల పర్యవేక్షణలో స్థానిక నాయకులు సమావేశమై మండల బాధ్యులను ఎంపిక చేశారు. ?ఈ మేరకు కొయ్యూరు మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా వేమగిరి నూకరాజు మాదిగ, అధికార ప్రతినిధిగా వేమగిరి చిన నూకరాజు మాదిగలను నియమించారు. అలాగే, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా వత్తల నూకరాజు మాదిగ, అధికార ప్రతినిధిగా పెదపూడి కళ్యాణం మాదిగ బాధ్యతలు చేపట్టారు. మాదిగ మహిళా సమాఖ్య (ఎంఎంఎస్) బాధ్యతలను మహిళా నాయకులకు అప్పగించారు. ఎంఎంఎస్ మండల అధ్యక్షురాలుగా వేమగిరి రాజకుమారి మాదిగ, అధికార ప్రతినిధిగా పెదపూడి కుసుమ మాదిగలను ఎన్నుకున్నట్లు నాయకులు ప్రకటించారు. ?నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులకు ఉమ్మడి జిల్లా నాయకత్వం, తోటి కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనకు, మందకృష్ణ మాదిగ ఆశయాల కోసం నూతన కమిటీలు సమన్వయంతో, నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలు 'జై మాదిగ.. జై జై మందకృష్ణ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## ఇంటింటికీ సంక్షేమ పథకాలు - ప్రతి గడపకు కూటమి భరోసాలి

సంక్షేమం అభివృద్ధి డబుల్ ఇంజిన్ - తోనే సాధ్యం



తుగ్గలి ఆగస్టు 26. మండల పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలో బుధవారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇంటింటికీ తెలుగుదేశం సంక్షేమ పథకాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఏ వివక్ష లేకుండా పథకాలు అందుతున్నాయని, ఇది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హులకు పథకాలు అందలేదని, ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పారదర్శకంగా అందజేస్తున్నామని పేర్కొన్నారు. పెన్షన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయన్నారు. కార్యక్రమంలో మారెళ్ళ సొసైటీ చైర్మన్ వై వి ప్రభాకర్ రెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, రామచంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ బాలన్న, బొజ్జన్న, ఎద్దులదొడ్డి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మన్న,స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెరవలి శ్రీ రంగనాథ
## స్వామి దేవస్థానం అభివృద్ధికి రూ. 50,116 విరాళం



మద్దికేర ఆగస్టు 26.()పెరవలి శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలకు గాను బెంగళూరు వాస్తవ్యులు శ్రీ బి. రాము గారి కుటుంబం భారీ విరాళం అందజేసింది. బుధవారం శ్రీ బి. రాము గారి భార్య శ్రీమతి పుష్పలత, కుమారుడు మోహన్ రెడ్డి, కూతురు మౌనిక, మనవడు అన్వయి రంజన్ రెడ్డి గార్లు కలిసి దేవస్థానం అభివృద్ధి నిమిత్తం రూ. 50,116/- విరాళంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్, పాలకమండలి సభ్యులు, ముఖ్య అర్చకులు పాల్గొన్నారు. విరాళం అందజేసిన దాతల కుటుంబాన్ని ఆలయ పాలకమండలి అభినందించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసింది.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



కోసిగి, ఆగస్టు 26 కోసిగి మండలంలో ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జామియా, నూరానీ సున్ని, మదీనా, మస్జీద్ ఏ అక్సా, మస్జీద్ ఏ అన్వరుల్హా ఫారుఖీ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు, ప్రసంగాలు నిర్వహించి మసీదులను విద్యుద్దీపాలు, జెండాలతో అలంకరించారు.మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, ప్రేమ, గౌరవం, మంచి నడవడికను ప్రతి ఒక్కరూ ఆచరించాలని మత పెద్దలు పిలుపునిచ్చారు. గ్రామంలో భారీ జెండాతో ఊరేగింపు నిర్వహించగా, యువకులు కర్రలతో బల ప్రదర్శన చేశారు. మసీదుల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టి, గోకర్ సాబ్ జెండా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, ఫాతెహాలు నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బలకమర్రి రాంరెడ్డి


## విజయవాడ ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న - ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ ఆగస్టు 26విజయవాడ ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ప్రముఖ పారిశ్రామికవేత్తలు వినోద్ కోగంటి సత్యం రమేష్ చైర్మన్ అన్ని శివ నాగేశ్వరరావు వైస్ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ..



ఆటోనగర్ ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సుమారు లక్ష మంది కార్మికులు నివసించే ఆటోనగర్ ప్రాంతంలో ఐలా ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తోందని తెలిపారు.గత ఐలా కమిటీ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా ఐలా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ నిరంతరం పోరాటం చేశామని చెప్పారు. ఐలా ఎన్నికలు నిర్వహించాలంటే కలెక్షన్లు 60 శాతానికి పైగా ఉండాలని అధికారులు సూచించడంతో, అందరూ సమష్టిగా కృషి చేసి 60 శాతానికి పైగా కలెక్షన్లు సాధించి ఎన్నికలు నిర్వహించుకున్నారని తెలిపారు.శాంతియుతంగా, ప్రశాంతంగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులందరికీ ఎంపీ చిన్ని అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా శివనాగేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీగా కలామ్ ఎన్నిక కావడం అభినందనీయమన్నారు.విజయవాడకు ఆటోనగర్ జీవనాడి వంటిదని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. ఆటోనగర్‌లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు తదితర సమస్యలు ఏవైనా ఉంటే ఐలా నాయకత్వం వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకువస్తే వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సీఆర్‌డీఏలో పోరాడి మూడు రోడ్ల టెండర్లను పూర్తి చేశామని, ఇప్పటికే ఆయా రోడ్ల పనులు జరుగుతున్నాయని ఎంపీ చిన్ని తెలిపారు. నాలుగో రోడ్డును ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్రారంభించారని, శక్తి కళ్యాణ మండపం రోడ్డు కూడా సిద్ధమైందని చెప్పారు.ఆటోనగర్‌కు 24 గంటల పాటు వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా, విజయవాడ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులందరం కలిసి కృషి చేస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో ఐలా మరింత విస్తృతంగా అభివృద్ధి చెందాలని, ఆటోనగర్‌లోని సుమారు లక్ష మంది కార్మికులకు దిశానిర్దేశం చేసే బలమైన వ్యవస్థగా ఎదగాలని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం ఆటోనగర్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు.

## హోంగార్డు రంగస్వామికి ఉత్తమ సేవా అవార్డు - ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ప్రధానం



తుగ్గలి ఆగస్టు 26. జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను తుగ్గలి పోలీస్ స్టేషన్ హోంగార్డు హెచ్. రంగస్వామికి ఉత్తమ సేవా అవార్డు లభించింది.మంగళవారం కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేసి అభినందించారు.విధి నిర్వహణలో చూపిన అంకితభావం, నిబద్ధతకు గాను ఈ గుర్తింపు లభించినట్లు ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖలో హోంగార్డులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మరింత బాగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అవార్డు అందుకున్న రంగస్వామిని తుగ్గలి ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది అభినందించారు.

## గుర్తుతెలియని మృతుడికి గౌరవప్రదంగా అంత్యక్రియలు




కుప్పం,/ ఆగస్టు 26 (మానవత్వమే మిన్నగా భావించి గుర్తుతెలియని మృతుడికి కుప్పంలో గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. కుప్పం డీకేపల్లి మాజీ సర్పంచ్ మణి ఆధ్వర్యంలో, కుప్పం స్థానిక పోలీసుల సహకారంతో, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం బుధవారం కుప్పం శ్మశానవాటికలో జరిగింది. ఈ నెల 21వ తేదీన మల్లనూరు గ్రామ పరిధిలోని రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న కుప్పం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వివరాలు, బంధువుల ఆచూకీ కోసం ప్రయత్నించినప్పటికీ వెంటనే ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో మృతదేహాన్ని భద్రపరిచి, సంబంధిత ప్రక్రియలను పూర్తి చేశారు. మృతుడికి బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో పోలీసులు, స్థానిక ప్రజలు మానవతా దృక్పథంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో డీకేపల్లి మాజీ సర్పంచ్ మణి ముందుకు వచ్చి పోలీసులకు సహకారం అందించారు. మున్సిపల్ సిబ్బంది కూడా కార్యక్రమంలో భాగస్వాములై అంత్యక్రియలకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. బుధవారం కుప్పం శ్మశానవాటికలో గుర్తుతెలియని మృతుడికి సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించి గౌరవం చాటారు. బంధువులు, ఆత్మీయులు లేని పరిస్థితుల్లో మృతుడికి చివరి సంస్కారాలు నిర్వహించడం ద్వారా మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. అనాథగా మిగిలిపోయిన మృతదేహాలకు కూడా సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి మాత్రమే కాకుండా, మరణించిన తర్వాత కూడా గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్థానికులు తెలిపారు. పోలీసు శాఖ, మున్సిపల్ సిబ్బంది, స్థానికుల సమన్వయంతో గుర్తుతెలియని మృతుడికి అంతిమ వీడ్కోలు పలకడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## మద్యం మత్తులో యువకుడి హల్ చల్: సమయస్ఫూర్తితో ప్రాణాలు కాపాడిన పెనుకొండ సీఐ



పెనుకొండ పట్టణంలో మద్యం మత్తులో ఓ యువకుడు చేసిన హంగామా స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బుధవారం రాత్రి పెనుకొండ దర్గా సర్కిల్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మీలాదుల్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని దర్గాకు గలపులు ఎత్తుకుపోవడానికి భక్తులు భారీ ఎత్తున ర్యాలీగా వస్తున్నారు. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెనుకొండ సీఐ రాఘవన్ అక్కడ భారీ బందోబస్తుతో విధులను పర్యవేక్షిస్తున్నారు. సరిగ్గా అదే సమయంలో విపరీతంగా మద్యం సేవించి మైకంలో ఉన్న ఒక యువకుడు ఒక్కసారిగా దర్గా సర్కిల్‌లో ఉన్న ఒక విద్యుత్ స్తంభాన్ని ఎక్కడం ప్రారంభించాడు.భారీగా తరలివచ్చిన జనాల



మధ్య ఇది గమనించిన సీఐ రాఘవన్ అత్యంత సమయస్ఫూర్తితో వ్యవహరించారు. ప్రమాదాన్ని ముందే ఊహించిన ఆయన.. వెంటనే విద్యుత్ శాఖ కు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఆ లైన్ పరిధిలో కరెంట్ సరఫరాను తక్షణమే నిలిపివేయాలని కోరారు.సీఐ సకాలంలో స్పందించి విద్యుత్ సరఫరాను నిలిపివేయించడంతో ఒక పెద్ద ప్రమాదం తప్పిందని, యువకుడి ప్రాణాలు సురక్షితంగా కాపాడబడ్డాయని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పండుగ వేళ ర్యాలీ జరుగుతున్న సమయంలో సీఐ రాఘవన్ చూపిన సమయస్ఫూర్తిపై పట్టణ ప్రజలు మరియు ప్రత్యక్ష సాక్షులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## మహిళా సమానత్వమే సమాజ ప్రగతికి పునాది .. కొవ్వాసు జగదీశ్వరి..

పోలవరం ఆగస్టు 26మహిళలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మాత్రమే



సమాజం సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని ఏపి స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని నిరూపించుకునేలా కుటుంబం, సమాజం, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, విజ్ఞానం, క్రీడలు వంటి ప్రతి రంగంలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. ముఖ్యంగా క్రీడా రంగంలో మహిళా క్రీడాకారిణులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తున్నారన్నారు. వారికి సరైన ప్రోత్సాహం, శిక్షణ, మౌలిక వసతులు, అవకాశాలు అందిస్తే మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు.మహిళలకు సమానత్వం అంటే కేవలం హక్కులు కల్పించడం మాత్రమే కాదని వారి ప్రతిభను గుర్తించడం, నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఇవ్వడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం కూడా. ప్రతి బాలికకు నాణ్యమైన విద్య, ప్రతి మహిళకు భద్రత, గౌరవం, స్వావలంబన లభించే సమాజాన్ని నిర్మించాలని జగదీశ్వరి అన్నారు...మహిళ ఎదిగితే కుటుంబం ఎదుగుతుంది... మహిళ సాధికారత సాధిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.మహిళల ప్రతిభకు హద్దులు లేవు. వారికి అండగా నిలిచి, ప్రోత్సహించి, ప్రతి రంగంలో ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రావణమాసంలో కూడా ఆగని ఇసుక దందా ట్రాఫిక్ సమస్యగా మారుతున్న ఇసుక టిప్పర్ లారీలు



కౌతాళం26.08.2026 కర్నూలు జిల్లా కౌతాళం మండలం లో అక్రమ ఇసుక మాఫియా రోజురోజుకు చెలరేగిపోతున్నాయి శ్రావణమాసం సందర్భంగా ఉరుకుంద వీరన్న స్వామి దర్శనం నిమిత్తం నెల రోజులు పాటు తిరిగి ఈ ఉత్సవానికి అన్ని రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారి మొక్కుబడులు తీర్చుకోవడానికి



వస్తుంటారు. ఇలాంటి సమయంలో ట్రాఫిక్ లో తీవ్ర సమస్య ఏర్పడుతుంది. వాటిని క్లియర్ చేసే పనిలో పోలీస్ సిబ్బంది ఉంటే ఇసుక మాఫియా మాత్రం విచ్చలవిడిగా టిప్పర్లలో రాష్ట్రాలు దాటిస్తున్నాయి. ఈ టిప్పర్లు ఇసుక తోలడం వల్ల రోడ్లు మొత్తం దెబ్బతిని ఇటీవల ఒక ట్రాక్టర్ ఒక ఎరువుల లారీ రోడ్డుపైనే చిక్కుకొని చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ఇసుక టిప్పర్ ముందు వెళుతుంటే



ఓవర్ లోడ్ ఇసుక నింపడంతో వెనక ప్రయాణిస్తున్నటువంటి వాహనదారుల కళ్ళల్లో పడి చాలా ఇబ్బందికరంగా మారుతుంది. దయచేసి సంబంధిత అధికారులు ఇసుక టిప్పర్లను తోలనివ్వకుండా అడ్డుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. నదులు, వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తవ్వి తరలిస్తున్న ఇసుక మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోతోంది. వర్షాలు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో అత్యధిక ఇసుకను తోలడం వల్ల నదీ పరీవాహక ప్రాంతాలు, వాగులు దెబ్బతింటున్నాయిభూగర్భ జలాలు తగ్గి తాగునీటికి ముప్పు ఏర్పడుతోంది.

## అవకాశం వస్తే సర్పంచ్ బరిలోకి దిగుతా:--ఇద్రుస్ భాష



కౌతాళం ఆగస్టు 26ప్రతినిధి నరేష్ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం వస్తే తప్పకుండా భరిలో నిలబడతానని వైఎస్ఆర్సిపి మండల జనరల్ సెక్రెటరీ ఇద్రుష్ భాష తెలిపారు. బుధవారం కౌతాళం మండలంలో వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి పీఠాధిపతులైన తాత గారి ఆశీర్వాదాలతో , రాంపురం రెడ్డి సోదరులు సహకారంతో, మండల నాయకులు దేశాయ్ స్వామి కుటుంబ సహకారంతో,గ్రామ ప్రజల ఆదరణతో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అలాగే పార్టీ కార్యకమాల్లో నే కాకుండా మండల ముస్లిం మైనార్టీ మంచి పట్టు ఉండడమే కాకుండా యువత లో కూడా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు కావున తనను ప్రజలు ఆదరించి అభిమానించాలని కోరారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం... నిజామాబాద్? వాసి మృతి



నిజామాబాద్? జిల్లా లోకల్ గైడ్, ఆగష్టు 26: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నిజామాబాద్? నగరానికి చెందిన యువకుడు మృతి చెందాడు. ఫ్లోరిడాలో జరిగిన యాక్సిడెంట్?లో తెలంగాణకు చెందిన ముగ్గురు మరణించగా.. వీరిలో నిజామాబాద్? లోని గూపన్?పల్లికి చెందిన రాహుల్? ఉన్నాడు. ముగ్గురు మిత్రులు కలిసి కారులో ప్రయాణిస్తుండగా తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మిత్రులు అకాల మృత్యు వాతాపడ్డట్టు తెలుస్తుంది. వారు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా వెళుతూ అదుపు తప్పి రోడ్డు ప్రక్కన చెట్టును డికొన్నట్లు తెలుస్తోంది. ప్రమాద ఘటన స్థలానికి చేరుకొన్న అక్కడి పోలీస్ అధికారులు కారు ప్రమాద సంఘటన గూర్చి మృతుని కుటుంబానికి తెలియపర్చారు. కారు ప్రమాదంలో చనిపోయిన నిజామాబాదు యువకుడు మూడు నెలల క్రితం ఎంఎస్? ఉన్నత చదువు చదవడానికి అమెరికాకు వెళ్లాడు. ఇంతలోనే మృత్యువు అతడిని కబళించింది. రాహుల్? మృతితో తల్లిదండ్రులు హరిబాబు, నాగమణి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కడసారి చూపు చూసుకోడానికి రాహుల్ మృత దేహాన్ని ఇక్కడికి రప్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరువ చూపాలని వేడుకొంటున్నారు.

## పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన సీపీ వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్



హనుమకొండ టౌన్ శ్రీనివాస్,ఆగస్టు26(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో క్యాటరింగ్ కాంట్రాక్ట్ పేరు హాస్టల్ యజమానులను మోసం చేస్తూ లక్షల్లో సొమ్మును కాజేసిన నిందితుడుని పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్ స్పెక్టర్ శివ కుమార్, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు కానిస్టేబుళ్ళు కిరణ్ కుమార్,రమణకుమార్, రవి, మహిళా కానిస్టేబుల్ కారుణ్య, హోం గార్డ్ రవిని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్ సీపీ కార్యాలయంలో అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత,హన్మకొండ కొండ ఏసీపీ నర్సింహారావు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డి మాతృమూర్తి కాసు శేషమ్మ కి సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి నివాళులు వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు26(లోకల్ గైడ్ న్యూస్):మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి మాతృమూర్తి కాసు శేషమ్మ కి సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు..మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాసు వెంగళరెడ్డి సతీమణి, మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి తల్లి, అలాగే వైయస్సార్సీపీ నేత కాసు మహేష్ రెడ్డి నాయనమ్మ కాసు శేషమ్మ ఇటీవల మరణించగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు హైదరాబాదులోని జెఆర్సి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని శేషమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం సీఎం తో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## వరద కాలువపై దర్జాగా గంజాయి సేవిస్తున్న పలువురి పట్టివేత

నిజామాబాదు జిల్లా లోకల్ గైడ్, ఆగష్టు 26: ప్రభుత్వం మాదకద్రవ్యలా నియంత్రణ కై ఎన్ని కట్టు దిట్టమైన చర్యలు చేపట్టిన ఫలితం లేకుండా పోతున్నాయి. అక్కడక్కడా గంజాయి ఘాటు, మత్తు పదార్థాల విక్రయాలు దొంగచాటుగా సాగుతానే ఉన్నాయి. కొన్ని చోట్ల పోలిసుల ఆకస్మిక దాడులతో బయట పడుతున్నాయి. అలాంటిదే నిజామాబాదు జిల్లా బాల్కొండ మండంలో వెలుగులోనికి వచ్చింది. దర్జాగా వరద కాలువపై గంజాయి సేవిస్తున్న పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన బాల్కొండ మండలంలోని బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని వన్నెల్?(బి) గ్రామంలో వరద కాలువ గట్టు వద్ద కొంతమంది గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో బాల్కొండ పోలీసులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో గట్టుపై సుమారు 18మంది గంజాయి సేవిస్తున్నట్లుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో వారికి గంజాయి విక్రయించేందుకు వచ్చిన మరో వ్యక్తిని కూడా పోలీసులు పట్టుకున్నారు.విచారణలో గంజాయి విక్రయించేందుకు వచ్చిన వ్యక్తి వద్ద 40 గ్రాముల ఎండు గంజాయి, చిన్న చిన్న జిప్‌లాక్ కవర్ల ప్యాకెట్, ఒక మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్సై శైలేందర్ తెలిపారు. బానిసైన మిగతా 18 మందిని డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించనున్నట్లు పోలీస్ లు వెల్లడించారు.

## ఖమ్మం జిల్లా లో మొట్ట మొదటి సారిగా పోలీస్ ఉద్యోగి నుంచి వచ్చిన అకాడమీ ఒకే ఒక అకాడమీ వి.ఐ.పి పోలీస్ అకాడమీ..

### వి.ఐ.పి పోలీస్ అకాడమీ చైర్మన్ అండ్ డైరెక్టర్ పి.వి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో..



ఖమ్మం, ఆగస్టు:26 (లోకల్ గైడ్):- ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ అండ్ పీజీ... చదువు పూర్తి చేసి పోలీస్ ఉద్యోగం అవకాశం ఎదురు చూసే వారికీ ఒక గొప్ప అవకాశం.. కల్పిస్తుంది. మన ఖమ్మం జిల్లా లో వి.ఐ.పి పోలీస్ అకాడమీ..ఈ సందర్భంగా వి.ఐ.పి పోలీస్ అకాడమీ చైర్మన్ అండ్ డైరెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ మన ఖమ్మం జిల్లా మరియు చుట్టూ ప్రక్కన ఉన్న గ్రామల ప్రాంతాల్లో ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ, పీజీ. చదువు పూర్తి చేసి పోలీస్ ఉద్యోగం అవకాశం.ఎదురూ చూసే విద్యార్థులకు తక్కువ ఫీజుతో విశాలామైన గ్రౌండ్ లో ప్రతి ఒక్క విద్యార్థిని తీర్చి దిద్దే విధంగా అధునాతమైన శిక్షణ కల్పిస్తూ అర్హత కలిగిన అధ్యాపకులతో నాణ్యమైన బోధన..మా అకాడమీ ప్రత్యేకతలు..అమలు లో ఉండే విధంగా తల్లిదండ్రులు లేని వారికి పూర్తిగా ఉచిత కోచింగ్ ఇవ్వబడును..సింగల్ పేరెంట్ ఉన్నవారు కి ఫీజుల సగం 50% రాయితీ కల్పించబడును.నాణ్యమైన తరగతులు మార్గదర్శకాలు.మాక్స్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది..అని విద్యార్థులకు సూచించారు...ప్రస్తుతం కానిస్టేబుల్ నోటిఫికేషన్ ప్రకారం 18-34 సంవత్సరాలు వరకు ప్రస్తుతం ఎస్.ఐ నోటిఫికేషన్ ప్రకారం 18-37 సంవత్సరాలు వరకు అవకాశం ఉన్నది.హైట్ ప్రకారం కానిస్టేబుల్ మరియు ఎస్.ఐ బాయ్స్ 167.6.. సెంటీమీటర్లు,గర్ల్స్ కి 152.5 సెంటీమీటర్లు ఉండాలి... పోలీస్ ఉద్యోగమే లక్ష్యంగా ఉన్న ప్రతి అభ్యర్థిని విజయపతంలో నడిపించడమే వి.ఐ.పి పోలీస్ అకాడమీ లక్ష్యం.....

## వరదలపై నేపాల్ ప్రధానితో మాట్లాడిన మోదీ..



అన్ని రకాల సాయం అందిస్తామని హామీ నేపాల్‌లో ఆకస్మిక వరదలు భారీ నష్టాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ.. బుధవారం నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడారు. ఈ మేరకు ఫోన్‌లో సంప్రదించారు. నేపాల్‌లో ఆకస్మిక వరదలు భారీ నష్టాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. బుధవారం తలెత్తిన ఈ వరదల కారణంగా ఇప్పటివరకు 22 మంది మరణించగా, వందల మంది గల్లంతయ్యారు. వీరిలో 105 మంది వరకు భారతీయులున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ.. బుధవారం నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడారు. ఈ మేరకు ఫోన్‌లో సంప్రదించారు. నేపాల్‌లో సంభవించిన ఈ విషాద ఘటనపై ఆ దేశ ప్రధానికి, ప్రజలకు మోదీ సంతాపం తెలిపారు.మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ఇదే సమయంలో నేపాల్‌కు అవసరమైన మానవతా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ అంశంపై ప్రధాని ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. నేపాల్ అధికారులతో భారతీయ బృందాలు సమన్వయం చేస్తున్నాయని ప్రధాని వెల్లడించారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానాల ద్వారా తగిన సాయం అందించేందుకు భారత్ ఏర్పాట్లు చేస్తోంది. అత్యవసర చికిత్సకు అవసరమయ్యే మందులు, రేషన్, ఇతర సరుకులు అందించాలని నిర్ణయించింది.ఇదే సమయంలో అక్కడ సహాయక చర్యలు కొనసాగిస్తున్న నేపాల్ అధికారులతో మన దేశానికి చెందిన నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్) బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొనబోతున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఈ టీంలు సేవలు అందిస్తాయి. నేపాల్‌లో గల్లంతైన, చిక్కుకుపోయిన భారతీయులకు, వారి కుటుంబాలకు సాయం అందించేందుకు నేపాల్‌లోని భారతీయ రాయబార కార్యాలయం ప్రత్యేక ఎమర్జెన్సీ నెంబర్లను కేటాయించింది.

## నేపాల్‌లో వరదలు.. 8 మంది మృతి 105 మంది భారతీయులు గల్లంతు



నేపాల్‌లో ఆకస్మికంగా వరదలు సంభవించాయి. ఈ ఘటనలో 8 మంది మరణించారు. 105 మంది భారతీయులు గల్లంతయ్యారని అక్కడి అధికారులు వెల్లడించారు. నేపాల్‌లో వరదలు.. 8 మంది మృతి105 మంది భారతీయులు గల్లంతు నేపాల్‌లో బుధవారం వరదలు సంభవించాయి. ఈ వరదలు టిబెట్ నుంచి మొదలై నేపాల్‌లోకి పోటెత్తాయని నేపాల్ పోలీసులు, అధికారులు వెల్లడించారు. ఈ వరదల వల్ల నేపాల్‌లోని భోటే కోషి నది ఉప్పొంగి సువాకోట్, ధాడింగ్ జిల్లాలను ముంచెత్తింది. ఈ ఘటనలో 8 మంది చనిపోయారని, 105 మంది భారతీయులు సహా ఇతరులు గల్లంతయ్యారని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభినారాయణ్ కప్లే వెల్లడించారు. సరిహద్దులోని టిబెట్ నుంచి నేపాల్‌లోకి ప్రవేశించిన వరద వల్ల అనేక గ్రామాలు కొట్టుకుపోయాయి.వరదల కారణంగా గల్లంతైన వారిలో కనీసం 384 మంది యాత్రికులు గల్లంతయ్యారు వీరిలో 291 మంది విదేశీయుల్లో 105 మంది భారతీయులు, 93 మంది నేపాలీయులు గల్లంతయ్యారని నేపాల్ టూరిజం బోర్డు వెల్లడించింది. రసువా జిల్లాలో కనీసం 26 మంది పోలీసులు సిబ్బంది గల్లంతయ్యారని సమాచారం. నేపాల్ సైన్యం హెలికాప్టర్లు, విపత్తు నివారణ సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టింది. అలాగే జలవిద్యుత్ కేంద్రాలు దెబ్బతిన్నాయి.c

## మూడు ముళ్ల బంధంతో ఒక్కటైన పూజారి, ట్రాన్స్‌జండర్..!

సమాజంలో నెలకొన్న మూస ధోరణులను, అపోహలను పటాపంచలు చేస్తూ ఓ జంట ఒక్కటైంది. ప్రేమకు లింగభేదాలు అడ్డురావని నిరూపిస్తూ ఓ ఆలయ అర్చకుడు, ట్రాన్స్‌జెండర్ (తిరునంగై) మహిళ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. తమిళనాడు లోని జరిగిన ఈ ఆదర్శ వివాహం ఇప్పుడు దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సమాజంలో నెలకొన్న మూస ధోరణులను, అపోహలను పటాపంచలు చేస్తూ ఓ జంట ఒక్కటైంది. ప్రేమకు లింగభేదాలు అడ్డురావని నిరూపిస్తూ ఓ ఆలయ అర్చకుడు (పవిజాశ్రీ గౌతేశ్వర్), ట్రాన్స్‌జెండర్ (తిరునంగై) మహిళ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. తమిళనాడు (ఖుఅఖ్రీ ఖ్మొ) లోని కడలూరు జిల్లా (ఖబుఅన్యూరీతీవ) లో జరిగిన ఈ ఆదర్శ వివాహం ఇప్పుడు దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. కడలూరుకు చెందిన ఆలయ అర్చకుడు నాగరాజ్, అదే ప్రాంతానికి చెందిన ట్రాన్స్‌జెండర్ మహిళ సంజనను సంప్రదాయబద్ధంగా వివాహం చేసుకున్నారు.ఇరు కుటుంబాల పూర్తి అంగీకారంతో ఈ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులతోపాటు పెద్ద సంఖ్యలో ట్రాన్స్‌జెండర్లు ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను మనసారా ఆశీర్వదించారు. ఈ పెళ్లి వేడుక ఏమాత్రం సాధారణ వివాహానికి తీసిపోని విధంగా జరిగింది. మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్ల హోరు మధ్య పెళ్లి ఊరేగింపు కోలాహలంగా సాగింది. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, స్నేహితులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ దృశ్యాలు చూస్తున్న వారికి ఇదొక సంబరంలా కనిపించింది.ప్రస్తుతం ఈ వివాహానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. ఎన్నో అడ్డంకులను దాటుకుని ఒక్కటైన ఈ జంటపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వారి ధైర్యాన్ని మెచ్చుకుంటూ, ఇతరులకు ఆదర్శంగా నిలిచారని కామెంట్లు పెడుతున్నారు. సమాజంలో సానుకూల మార్పుకు ఈ వివాహం ఒక నిదర్శనంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## అమెరికా-కెనడా మధ్య ట్రేడ్ వార్.. పోటాపోటీ టారిఫ్‌లతో ముదురుతున్న వివాదం..!

**అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరింది. కెనడాను "అత్యంత కఠినమైన, అర్థం లేని భాగస్వామి" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. అమెరికా మార్కెట్ అందుబాటులో లేకపోతే ఆ దేశం ఆర్థికంగా మనుగడ సాగించలేదని తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు.**



అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరింది. కెనడాను "అత్యంత కఠినమైన, అర్థం లేని భాగస్వామి" అని అమెరికా అధ్యక్షుడు () డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. అమెరికా మార్కెట్ అందుబాటులో లేకపోతే ఆ దేశం ఆర్థికంగా మనుగడ సాగించలేదని తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. దశాబ్దాలుగా కెనడా తమను దోచుకుంటోందని వైట్‌హౌస్ ఆరోపించింది. అమెరికా ఉత్పత్తులపై కెనడా అదనపు ప్రతీకార సుంకాలను ప్రకటించిన నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం ఈ విధంగా ఘాటుగా స్పందించింది.తమ ప్రతిపాదనలను కెనడా తిరస్కరించిందని, చర్చలకు బదులుగా ప్రతీకార చర్యలను ఎంచుకుందని వైట్‌హౌస్ ఆరోపించింది. స్టీల్, అల్యూమినియం, ఆటోమొబైల్స్‌పై సుంకాలు తగ్గించేందుకు తాము ముందుకు వచ్చినా కెనడా మొండిగా వ్యవహరించిందని పేర్కొన్నారు. అమెరికా పాల ఉత్పత్తులపై కెనడా 300 శాతం వరకు సుంకాలు విధిస్తోందని, దీనివల్ల తమ ఉత్పత్తులు ఆ దేశ మార్కెట్లోకి ప్రవేశించలేకపోతున్నాయని తెలిపింది. మరోవైపు అమెరికా డిమాండ్లు తమ జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని కెనడా స్పష్టంచేసింది.అందుకే చర్చల నుంచి తప్పుకున్నట్లు తెలిపింది. అమెరికా చర్యలకు ప్రతిగా "డాలర్‌కు డాలర్, రేటుకు రేటు" చొప్పున బదులిస్తామని ప్రకటించింది. సెప్టెంబర్ 8 నుంచి 27.6 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా వస్తువులపై 15, 25, 50 శాతం చొప్పున సుంకాలు విధిస్తున్నట్లు కెనడా ఆర్థిక మంత్రి ఫ్రాంకోయిస్-ఫిలిప్ షాంపేన్ తెలిపారు. ఈ వాణిజ్య వివాదంవల్ల నష్టపోయే కార్మికులు, వ్యాపారాలను ఆదుకునేందుకు 7.5 బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీని కూడా కెనడా ప్రభుత్వం ప్రకటించింది.

## షనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్‌లో 376 ఖాళీలు గేట్ స్కోర్‌తో నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నారు.

దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదలైంది. అర్హులైన ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. ఢిల్లీలోని భారత ప్రభుత్వ సంస్థ. ఇది ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాజీ మంత్రిత్వ శాఖకు చెందింది. ఈ సంస్థ 376 ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వీటిని గేట్ స్కోర్ ఆధారంగా భర్తీ చేయనుంది. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 30లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరుతుంది.పోస్టులు, ఖాళీలుసైంటిఫిక్/టెక్నికల్ అసిస్టెంట్-ఎ 376 పోస్టులు. వీటిలో.. కంప్యూటర్ సైన్సెస్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 300, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ 26, డేటా సైన్స్ అండ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ 50 ఖాళీలు ఉన్నాయి. ఇవి గ్రూప్-బి ఎస్ అండ్ టీ కి చెందినవి.

### అర్హతలు

సంబంధిత విభాగంలో ఎమ్మెస్సీ, ఎంఎస్, ఎంసీఏ, బీటెక్ ఉత్తీర్ణతతో పాటు 2024, 25, 26లకు సంబంధించిన గేట్ స్కోర్ కార్డ్ కలిగి ఉండాలి. అన్‌రిజర్వ్‌డ్, ఈడబ్ల్యూఎస్‌లకు 30, ఓబీసీలకు 33, ఎస్సీ, ఎస్టీలకు 35 ఏళ్లు, దివ్యాంగులకు 40 ఏండ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంది. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలి. దరఖాస్తు ఫీజు రూ. 800. ఎస్సీ, ఎస్టీ, మహిళలు, పీడబ్ల్యూడీలకు ఫీజు లేదు.

### ఎంపిక

స్టడీ సర్టిఫికెట్స్, గేట్ స్కోర్ కార్డ్, ఇతర డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఎంపికయినవారికి నెలకు రూ. 35,400 -- 1,12,400 వరకు జీతం ఉంటుంది.

## ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి గాయాలు



చుంచుపల్లి మండలం చంద్రుకుంట గ్రామానికి ఓ వ్యక్తి సోమవారం అడవిలోకి వెళ్లిన సమయంలో ఎలుగుబంటి దాడి చేయడంతో గాయాలపాలైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెనగడప అటవీ రేంజ్ పరిధిలోని పెనగడప సెక్షన్ సత్తెంపేట బీట్‌లోని.. ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి గాయాలుచుంచుపల్లి, ఆగస్టు 26 : చుంచుపల్లి మండలం చంద్రుకుంట గ్రామానికి ఓ వ్యక్తి సోమవారం అడవిలోకి వెళ్లిన సమయంలో ఎలుగుబంటి దాడి చేయడంతో గాయాలపాలైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెనగడప అటవీ రేంజ్ పరిధిలోని పెనగడప సెక్షన్ సత్తెంపేట బీట్‌లోని కంపార్ట్‌మెంట్ నం.19లో ఈ ఘటన చోటుచేసుకుంది. పెనగడప, సంద్రకుంట గ్రామ సమీపంలోని గోత్తికోయ నివాస ప్రాంతానికి చెందిన మడకం సింగయ్య సోమవారం అడవిలోకి వెళ్లగా ఎలుగుబంటి దాడి చేసినట్లు అటవీ అధికారులు తెలిపారు. ఎలుగుబంటి దాడిలో సింగయ్య గాయపడగా, విషయం తెలిసిన అటవీ సిబ్బంది వెంటనే అప్రమత్తమై ప్రాథమిక చికిత్స అందించే చర్యలు చేపట్టారు. అనంతరం అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఘటనపై వివరాలు సేకరించారు. సింగయ్యకు సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాపాయం తప్పిందని అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతానికి సమీపంలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేకుండా అడవిలోకి వెళ్లవద్దని సూచించారు.

## పంజాబ్‌లో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల పోరుబాట..

గురువారం మహా బంద్..



ఆస్పత్రులు కూడా పంజాబ్‌లో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కనున్నారు. గురువారం, ఆగష్టు 27న రాష్ట్రవ్యాప్త మహాబంద్‌కు పిలుపునిచ్చారు.పంజాబ్‌లో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల పోరుబాట.. గురువారం మహా బంద్.. ఆస్పత్రులు కూడాఇలాంటి : పంజాబ్‌లో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కనున్నారు. గురువారం, ఆగష్టు 27న రాష్ట్రవ్యాప్త మహాబంద్‌కు పిలుపునిచ్చారు. మొత్తం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు కలిసి 4 లక్షల మంది ఈ బంద్‌లో పాల్గొననున్నారు. ఆప్ ప్రభుత్వం తమకు చెల్లించాల్సిన డీఏలు ఇంకా విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ వారు ఈ ఆందోళన చేపట్టనున్నారు.దీంతో గురువారం మొత్తం ప్రభుత్వ కార్యకలాపాలతోపాటు, ప్రైవేటు కార్యకలాపాలు కూడా స్తంభించే అవకాశాలున్నాయి. వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రస్తుత బంద్ రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు అందరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తడం, దీనికి ప్రతిపక్ష బీజేపీ మద్దతు ఇవ్వడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. పంజాబ్ బీజేపీ అధ్యక్షుడు కేవల్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ ఈ మహా బంద్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.ప్రభుత్వం డీఏ చెల్లించకపోవడానికి సరైన కారణం చెప్పలేకపోతోందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వాదనలను పంజాబ్, హరియానా హైకోర్టు తిరస్కరించాయని గుర్తు చేశారు. తాజా మహా బంద్ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు చేస్తున్న కీలక డిమాండ్లివి. పెండింగ్ ఉన్న డీఏను వెంటనే చెల్లించాలి. అది కూడా 18 శాతం డీఏ. పాత పెన్షన్ స్కీంనే అమలు చేయడంతోపాటు, కాంట్రాక్ట్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా డీఏతోపాటు, ఇతర బకాయిలను కూడా చెల్లించాలని పెన్షనర్ల సంఘాలు కోరుతున్నాయి.మహాబంద్‌లో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. డిప్యూటీ కమిషనర్, ఎస్డీఎం, తహసీల్, రెవెన్యూ, రవాణా, ఆరోగ్య, విద్యా శాఖ ఉద్యోగులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. ఆస్పత్రుల్లో ఓపీ సేవల్ని కూడా నిలిపివేయనున్నారు. అలాగే, బస్సుల రవాణా, వైద్యారోగ్య సేవల్ని కూడా పూర్తిగా ఆపేస్తున్నారు. అయితే, అత్యవసర వైద్య సేవలు మాత్రం కొనసాగుతాయి.

## నేపాల్‌లో ఆకస్మిక వరద బీభత్సం.. కొట్టుకుపోయిన ఊరు..



నేపాల్‌లో ఆకస్మిక వరద బీభత్సం సృష్టించింది. వరద కారణంగా ఒక ఊరు కొట్టుకుపోయింది. ఈ ఘటన నేపాల్-టిబెట్ సరిహద్దులోని రసువా జిల్లాలోని ఒక గ్రామంలో బుధవారం జరిగింది. నేపాల్‌లో ఆకస్మిక వరద బీభత్సం సృష్టించింది. వరద కారణంగా ఒక ఊరు కొట్టుకుపోయింది. ఈ ఘటన నేపాల్-టిబెట్ సరిహద్దులోని రసువా జిల్లాలోని ఒక గ్రామంలో బుధవారం ఉదయం 9.00 గంటలకు జరిగింది. ఆకస్మికంగా సంభవించిన వరద కారణంగా ఊరు కొట్టుకుపోగా.. ఊరిలోని 1,000 మంది వరకు ఇందులో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. వీరి పరిస్థితి గురించిన సమాచారం ఇంకా వెల్లడికాలేదు. ఆ వరదల్లో 105 మంది భారతీయులు అదృశ్యమైనట్లు కూడా తెలుస్తోంది.ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అలాగే, చుట్టుపక్కల ప్రాంతంలోని ప్రజలు సురక్షిత, ఎగువ ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు. ఈ ఘటన జరిగింది నేపాల్‌లోని రసువా జిల్లాలోని స్యాఫ్రు బేసి, టిమురే ప్రాంతాల్లో. ఇది పర్వత ప్రాంతం. పైగా ఇక్కడ భోటె కోషి అనే నది ఉంది. ఈ నది టిబెట్ నుంచి నేపాల్‌వైపు ప్రవహిస్తుంది. ఈ నదిలో నీరు ఉప్పొంగడంతోపాటు, దిగువ లోయ ప్రాంతం కావడం వల్ల ఇక్కడ భారీ వరద సంభవించింది.వరద కారణంగా ఊరితోపాటు ఇక్కడ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు కూడా కొట్టుకుపోయింది. దీంతో భారీ నష్టం వాటిల్లిందని నేపాల్ ప్రభుత్వం అంటోంది. ప్రస్తుత వరద నేపథ్యంలో త్రిషూలి నదీ పరివాహక ప్రాంతంతోపాటు నువా కోట్, ధాడింగ్, చిత్వాన్, గోర్ఖా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ప్రజలు ఎగువ ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించింది. ఈ వరద కారణంగా ప్రస్తుతం వెయ్యి మంది వరకు గల్లంతయ్యారు. వారిని రక్షించే చర్యలు కొనసాగుతున్నాయి. వారికి సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియరాలేదు.

## సెక్షన్ 22ఏ జాబితా రద్దు చేయకుంటే..

ఢిల్లీ తరహా జెన్‌జీ ఉద్యమం తప్పదు.. హరీశ్‌రావు హెచ్చరిక సుతిఅంధ్ర కాంగ్రెస్ ప్రభుత్వమే ఒక పెద్ద కబ్జాదారు అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడికి అడ్డికి పావుశేరు లెక్కన భూములు కట్టబెట్టారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వమే ఒక పెద్ద కబ్జాదారు అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడికి అడ్డికి పావుశేరు లెక్కన భూములు కట్టబెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కేపీహెచ్‌బీలో ఒక్క గజమైనా అమ్మినామా అని ప్రశ్నించారు. కానీ అదే కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్లలో లక్ష ఎకరాల అసైన్డ్ భూములను అమ్మిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది. కేపీహెచ్‌బీ ఎస్ఆర్ఎస్‌పి కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు అమ్ముతున్నారు.. అసైన్డ్ భూములను లాక్కుంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలకు కమీషన్లకు భూములు అమ్ముకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి తమ్ముడికి అడ్డికి పావుశేరు లెక్కన భూములు కట్టబెట్టారని విమర్శించారు. ప్రజల భూములేమో నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి వెళ్లిపోయిందని ధ్వజమెత్తారు. లక్ష ఎకరాల అసైన్డ్ భూములు అమ్మింది ఈ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే ఒక పెద్ద కబ్జాదారు అని పెట్టారని తెలిపారు. మీకు కబ్జాలు తెలుసు.. మాకు పోరాటాలు తెలుసని పేర్కొన్నారు. హెచ్ఎండీఏ భూములను బాండ్ స్కాం ఎక్స్ఛేంజ్‌లో కుదవపెట్టిందని అని తెలిపారు. బ్రోకర్లకు రూ.700 కోట్లు లంచం ఇచ్చి రూ.15వేల కోట్ల అప్పు తెచ్చిందని పేర్కొన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో 200, ఉస్మానియాలో 50 ఎకరాలు లాక్కున్నారని అన్నారు. పాలిటెక్నిక్ కాలేజ్ భూములను కూడా అమ్మాలని చూస్తున్నారని మండిపడ్డారు. హిల్ట్ పాలసీ పేరుతో పారిశ్రామిక భూములను అమ్మే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ హయాంలో యూఎల్‌సీ యాక్ట్‌ను రద్దు చేశారని గుర్తుచేశారు.2008కు ముందు యూఎల్‌సీలో ఉన్నాయని.. ఇప్పుడు భూములన్నీ సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని తెలిపారు.ఒకప్పుడు కూకట్‌పల్లిలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉండేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.450 కోట్లు కూకట్‌పల్లి అభివృద్ధికి ఇచ్చామని తెలిపారు. కూకట్‌పల్లిలో తాగునీరు, కరెంటు సమస్య లేకుండా చేశామని పేర్కొన్నారు.కేసీఆర్ హైదరాబాద్ చుట్టూ టిమ్స్ ఆస్పత్రులు కట్టించారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో గల్లీగల్లీకి బస్తీ దవాఖానాలు పెట్టారని పేర్కొన్నారు. రేవంత్ పాలనలో ఎక్కడ ప్రభుత్వ భూమి కనబడితే అక్కడ అమ్ముతూ జరిగేవని అన్నారు. పార్కులు, ప్లాట్లు, పట్టా భూములను ఏదీ విడవడం లేదని చెప్పారు. రెండున్నరేండ్లలో రూ.30 వేల కోట్ల భూములను రేవంత్ రెడ్డి అమ్మేసిందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో కేపీహెచ్‌బీలో గజం జాగా అయినా అమ్మినామా అని ప్రశ్నించారు. భవితరాలకు జాగా లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.కబ్జాదారులే ధర్నాలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం మెడలు వంచి మీకు న్యాయం చేసే బాధ్యత మాపై ఉందని చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. జెన్‌జీల పోరాటం దెబ్బకు కేంద్ర ప్రభుత్వమే షేక్ అయ్యిందని తెలిపారు. సెక్షన్ 22ఏ రద్దు చేయకుంటే ఢిల్లీ తరహా ఉద్యమాన్ని రుచి చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు




విమర్శించారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిపక్షంపై కాదు.. ప్రజలపై సెక్షన్ 22ఏ బాంబు వేశారని హరీశ్‌రావు అన్నారు. రియల్ ఎస్టేట్ తెలుసు కనుకనే ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో

# భారీగా పెరిగిన కోడిగుడ్ల ధరలు



గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత కాలంలో కోడిగుడ్ల ధరలు ఏకంగా 35 నుంచి 40 శాతం వరకు పెరిగినట్లు మార్కెట్ నిపుణులు వెల్లడిస్తున్నారు. ప్రస్తుతం పౌల్ట్రీ ఫారమ్‌లలోనే హోల్‌సేల్‌గా ఒక గుడ్డు ధర రూ. 7 వరకు చేరుకోగా, సామాన్య ప్రజలకు చేరువయ్యే రిటైల్ మార్కెట్‌లో మాత్రం రూ. 8.50 నుంచి రూ. 9 వరకు విక్రయిస్తున్నారు. నిత్యం వినియోగించే కోడిగుడ్ల ధరలు ఇలా అకస్మాత్తుగా పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల కుటుంబ బడ్జెట్‌పై తీవ్ర భారం పడుతోంది. ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగుడ్ల ధరలు ఇంతలా పెరగడానికి ప్రధానంగా దాణా ఖర్చులు పెరగడమే కారణమని తెలుస్తోంది. ఇథనాల్ పరిశ్రమల నుంచి మొక్కజొన్నకు విపరీతమైన డిమాండ్ ఏర్పడటంతో పాటు, దేశీయంగా డిమాండ్‌కు తగిన ఉత్పత్తి లేక ఇతర అంశాలపై ఆధారపడాల్సి వస్తోంది. పౌల్ట్రీ రంగానికి అత్యంత కీలకమైన కోడి దాణా ధరలు ప్రింకావడం, నిర్వహణ వ్యయం విపరీతంగా పెరగడం నేరుగా గుడ్ల ఉత్పత్తి మరియు అమ్మకాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. రానున్న శీతాకాలంలో (ఔఱత్‌వతీ ాాఝుంశీఱ) ఆరోగ్యరీత్యా మరియు సాధారణంగానే కోడిగుడ్లకు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని పౌల్ట్రీ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా లేకపోతే రాబోయే రోజుల్లో గుడ్ల ధరలు మరింత ప్రిమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో రానున్న కాలంలో వినియోగదారులకు ధరల విషయంలో మరింత భారం తప్పకపోవచ్చని భావిస్తున్నారు.

# మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ.. హిడ్మా గన్‌మెన్ ముచ్చిక మంగి సరెండర్



దిశ, వెబ్‌డెస్క్: మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. గెరిల్లా యుద్ధ నిపుణుడు, మావోయిస్టు పార్టీ టాప్ లీడర్ మడావి హిడ్మా (మీఱఝుజఱ ఎఱఎమ్ఝు)కు అత్యంత కీలకమైన పర్సనల్ గన్‌మెన్‌గా వ్యవహరించిన ముచ్చిక మంగి (వీబఎష్ట్రఱఎఝు మీఱఅస్త్రఱ) ఇవాళ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆమెతో పాటు మరో ఇద్దరు దళ సభ్యులు లక్ష్మయ్య, ఎంకా కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. మావోయిస్టు దళాల్లో కీలక పాత్ర పోషించిన ముచ్చిక మంగి చాలాకాలంగా హిడ్మాకు అత్యంత నమ్మకమైన రక్షకురాలిగా వ్యవహరించారు. పీఎల్‌జీఏ సభ్యుడిగా చురుగ్గా పనిచేసిన మంగి, భద్రతా బలగాలతో జరిగిన మొత్తం ఏడు భారీ ఎన్‌కౌంటర్లలో నేరుగా పాల్గొన్నారు. విప్లవ భావజాలంతో అనేక చర్యల్లో భాగమైన ఆమె, మారుతున్న పరిస్థితులు, భద్రతా దళాల నిరంతర నిఘా నేపథ్యంలో లొంగిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఇవాళ పోలవరం జిల్లా ఓఎస్డీ (ూాఱ) పంకజ్ కుమార్ మీనా ఎదుట ముచ్చిక మంగి తన సహచరులు లక్ష్మయ్య, ఎంకాలతో కలసి అధికారికంగా సరెండర్ అయ్యారు. ఆయుధాలు వీడి శాంతియుత జీవితాన్ని గడిపేందుకు ముందుకు వచ్చిన వీరికి ప్రభుత్వం నుంచి లభించే పరిహారం, పునరావాస పథకాలు వర్తింపజేస్తామని పోలీసులు తెలిపారు. హిడ్మాకు అత్యంత సన్నిహితుడైన మంగి లొంగిపోవడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో మావోయిస్టు కేడర్ బలహీనపడిందని భద్రతా దళాలు భావిస్తున్నాయి. పోలీసులు చేపడుతున్న ముమ్మర గాలింపు చర్యలు, ప్రభుత్వం అందిస్తున్న పునరావాస అవకాశాల వల్ల పలువురు దళ సభ్యులు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి సరెండర్ అవుతున్నారు.

## రష్యాలో గ్యాస్ కెమికల్ కాంప్లెక్స్‌లో భారీ పేలుడు..

### ఏడుగురు మృతి



రష్యా తూర్పు ప్రాంతంలోని అమూర్‌లో భారీ అగ్ని ప్రమాదం, పేలుడు సంభవించింది. రష్యా-చైనా సంయుక్తంగా నిర్మిస్తున్న అమూర్ గ్యాస్ కెమికల్ కాంప్లెక్స్‌లో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు చైనా పౌరులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరో తొమ్మిది మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. ప్రమాదంలో గాయపడిన 152 మందికి చికిత్స అందించగా.. వారిలో 36 మందిని ఆస్పత్రులకు తరలించినట్లు రాయిటర్స్ నివేదించింది. ప్రమాద సమయంలో ప్లాంట్‌లో భారీగా మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి పారిశ్రామిక సముదాయంలోని పలు ప్రాంతాల్లో మంటలు వ్యాపించాయి. దట్టమైన నల్లటి పొగ ఆకాశంలోకి ఎగసిపడిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. త్వరలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ప్లాంట్‌లో ప్రీ-కమిషనింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

రష్యా-చైనా సంయుక్త ప్రాజెక్ట్

అమూర్ గ్యాస్ కెమికల్ కాంప్లెక్స్ రష్యాకు చెందిన పెట్రోకెమికల్ సంస్థ సిబుర్, చైనా ప్రభుత్వ ఆధీనంలోని చమురు, గ్యాస్ దిగ్గజం సినోపెక్ సంయుక్త ప్రాజెక్ట్. రష్యాలోని అమూర్ ప్రాంతంలో స్వోబోడ్నీ పట్టణానికి సమీపంలో ఈ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం గరిష్ఠ స్థాయిలో ఉన్న సమయంలో సుమారు 30 వేల మంది కార్మికులు ఇందులో పనిచేసినట్లు సంస్థ వెల్లడించింది. దాదాపు 10 బిలియన్ డాలర్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద పాలిథిలిన్, పాలీప్రొపైలిన్ తయారీ కేంద్రాల్లో ఒకటిగా దీన్ని అభివృద్ధి చేస్తున్నారు. పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత ఏడాదికి సుమారు 23 లక్షల టన్నుల పాలిథిలిన్, 4 లక్షల టన్నుల పాలీప్రొపైలిన్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ముడి పదార్థాలు ఎక్కడి నుంచి

అమూర్ గ్యాస్ కెమికల్ కాంప్లెక్స్‌కు అవసరమైన ముడి పదార్థాలు సమీపంలోని అమూర్ గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్ నుంచి సరఫరా కానున్నాయి. ప్రాజెక్టు వివరాల ప్రకారం.. ఏడాదికి సుమారు 20 లక్షల టన్నుల ఈథేన్, మరో 15 లక్షల టన్నుల ఎల్‌పీజీని అమూర్ గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్ నుంచి ాా+జజకి తరలించనున్నారు. ముడి పదార్థాలను ప్రాసెస్ చేసి పాలిథిలిన్, పాలీప్రొపైలిన్ వంటి ప్లాస్టిక్ తయారీకి ఉపయోగించే పదార్థాలను ఉత్పత్తి చేయనున్నారు. అమూర్ గ్యాస్ కెమికల్ కాంప్లెక్స్ సుమారు 325 హెక్టార్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ప్లాంట్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తే దాదాపు 1,000 కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని అంచనా. ప్రాజెక్టు నిర్మాణం చాలా ఏళ్లుగా కొనసాగుతోంది. అమూర్ గ్యాస్ కెమికల్ కాంప్లెక్స్ కోసం ఇంజినీర్లకు శిక్షణ 2016లోనే ప్రారంభమైంది. 2024లో ప్లాంట్ కమిషనింగ్ దశలోకి ప్రవేశించింది. త్వరలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్న సమయంలోనే ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది.

ప్రమాదంపై దర్యాప్తు

అమూర్ గ్యాస్ కెమికల్ కాంప్లెక్స్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై రష్యా ఇన్వెస్టిగేటివ్ కమిటీ దర్యాప్తు ప్రారంభించింది. పారిశ్రామిక భద్రతా నిబంధనలు ఉల్లంఘించారా? ప్రమాదానికి అసలు కారణం ఏమిటి? అనే అంశాలపై అధికారులు విచారణ చేస్తున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. ఇక టికెట్ బుకింగ్ మరింత ఈజీ..!




రైల్వే ప్రయాణికులకు తీపికబురు. ఆన్‌లైన్‌లో రైలు టికెట్లు బుక్ చేసుకునే సమయంలో ఎదురయ్యే సర్వర్ సమస్యలు, వెబ్‌సైట్ స్లో అవడం, అధిక ట్రాఫిక్ వంటి ఇబ్బందులను తగ్గించేందుకు ఐఆర్‌సీటీసీ భారీ సాంకేతిక అప్‌గ్రేడ్ చేపడుతోంది. ముఖ్యంగా తత్కాల్ టికెట్లు, పండుగల సమయంలో టికెట్లకు భారీ డిమాండ్ ఉన్నప్పుడు ఈ మార్పులు ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐఆర్‌సీటీసీ వ్యవస్థ నిమిషానికి సుమారు 37,000 టికెట్లను ప్రాసెస్ చేయగల సామర్థ్యంతో ఉంది. కొత్త మౌలిక సదుపాయాల అప్‌గ్రేడ్ పూర్తయితే ఈ సామర్థ్యాన్ని నిమిషానికి లక్షకు పైగా టికెట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం సర్వర్లు, స్టోరేజ్, నెట్‌వర్కింగ్, సాఫ్ట్‌వేర్ తదితర కీలక వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ ఆధునీకరణ కోసం ఐఆర్‌సీటీసీ సుమారు రూ.150 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు సమాచారం.

## డిజాస్టర్ రికవరీ సిస్టమ్

బుకింగ్ సేవలకు అంతరాయం కలగకుండా యాక్టివ్-యాక్టివ్ డిజాస్టర్ రికవరీ సిస్టమ్ను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఒక వ్యవస్థలో సాంకేతిక సమస్య తలెత్తినా మరో వ్యవస్థ ద్వారా సేవలను కొనసాగించేలా దీనిని రూపొందిస్తున్నారు. దీంతో ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో బుకింగ్ సేవలు నిలిచిపోయే అవకాశాలు తగ్గుతాయి. సికింద్రాబాద్‌ను ఈ డిజాస్టర్ రికవరీ సదుపాయానికి వేదికగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## కొత్త వెబ్‌సైట్

ఇటీవల ఐఆర్‌సీటీసీ కొత్త బీటా వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. సింపుల్, క్లీనర్ ఇంటర్‌ఫేస్‌తో రూపొందించిన ఈ వెబ్‌సైట్‌లో అనవసరమైన పాప్‌అప్స్, ఫ్లాషింగ్ గ్రాఫిక్స్, కొన్ని జూూఱజనూ తనిఖీలను తగ్గించారు. అలాగే వివిధ తరగతుల సీట్ల లభ్యతను ఒకే చోట చూసే అవకాశం కల్పించారు. ప్రయాణికుల వివరాలను సేవ్ చేసుకునే సదుపాయం కూడా ఉండటంతో తరచూ రైలు ప్రయాణాలు చేసేవారికి బుకింగ్ ప్రక్రియ మరింత సులభం కానుంది. ఈ మార్పులన్నీ అమల్లోకి వస్తే రద్దీ సమయాల్లో ద్వారా టికెట్ బుకింగ్ వేగంగా, సులభంగా, మరింత విశ్వసనీయంగా మారే అవకాశం ఉంది. మరీ ముఖ్యంగా ఒకే టైమ్‌లో ఎక్కువ మంది టికెట్ బుకింగ్‌కు ప్రయత్నిస్తున్న సమయంలో కూడా ఎలాంటి సాంకేతిక ఇబ్బందులకు అవకాశం ఉండదు. టెక్నాలజీ అప్‌గ్రేడ్ పూర్తయితే.. పండుగల సీజన్‌లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా టికెట్ బుక్ చేసుకోవచ్చు.

# మంగళగిరిలో రూ.18 కోట్లతో అత్యాధునిక మోడల్ రైతు బజార్!





మంగళగిరి: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మంగళగిరి నియోజకవర్గ రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. పారిశ్రామిక పురోగతికి, మౌలిక వసతుల కల్పనకు ఈ ప్రాంతం కేరాఫ్ అడ్రస్ గా మారుతోంది. ప్రజాదరణతో పాటు పరిపాలనా దక్షత తోడవడంతో మంగళగిరి నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఇప్పటికే మంగళగిరి నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంగళగిరి పట్టణంలోని నిడమర్రు రైల్వే గేట్ వద్ద మోడల్ రైతు బజార్ నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. ఆధునిక హంగులతో చేపట్టే రిటైల్ అండ్ హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్ నిర్మాణ పనులకు గురువారం మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

## రూ.18 కోట్లతో

## 5.90 ఎకరాల్లో మోడల్ రైతు బజార్ నిర్మాణం

మంగళగిరిలో ఏర్పాటుచేయనున్న మోడల్ రైతు బజార్ ను 5.90 ఎకరాల విస్తీర్ణంలో రూ.18 కోట్ల అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్నారు. ఆధునిక సౌకర్యాలతో పరిశుభ్రంగా, వినియోగదారులకు అనుకూలంగా, పర్యావరణహితంగా ఉండేలా ఈ రిటైల్, హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ను నిర్మించనున్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 71,925 చదరపు అడుగులుగా ఉండనుంది. రిటైల్ మార్కెట్ లో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల విక్రయాల కోసం 54 ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటుచేయనున్నారు. ఇతర రకాల వస్తువుల కోసం మొత్తం 60షాపులు ఏర్పాటుచేస్తారు. అదేవిధంగా హోల్ సేల్ మార్కెట్ లో అన్ లోడింగ్ ప్లాట్ ఫామ్స్ 18, కూరగాయల షాపులు 23 ఉండనున్నాయి. 61.4 చ.మీల విస్తీర్ణంలో కోల్డ్ స్టోరేజీ, వెజిటబుల్ వాష్ ఏరియాస్, 144.6 చ.మీ విస్తీర్ణంలో అడ్మిన్, మెయింటెనెన్స్ ఏరియాస్, 190 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్యాంటీన్, ప్రజల కోసం 130 చ.మీల విస్తీర్ణంలో మరుగుదొడ్లు నిర్మించనున్నారు. సరుకులు తరలించే వాహనాలు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ కోసం పార్కింగ్ సౌకర్యం ఏర్పాటుచేయనున్నారు. వాటర్ సంప్, ఓవర్ హెడ్ ట్యాంక్, సెప్టిక్ ట్యాంక్, ట్రాన్స్ ఫార్మర్, జనరేటర్, గార్బేజ్ కలెక్షన్, ఆర్గానిక్ కన్వర్టర్, టెర్రస్ సోలార్ ఎనర్జీ ప్యానల్స్ వంటి సదుపాయాల కోసం ప్రత్యేక స్థలం కేటాయించడం జరిగింది.

# కాంటాక్ట్ లెన్స్‌తో ఈత కొడితే.. కంటిని తినేసిన పరాన్నజీవి!



కాంటాక్ట్ లెన్స్ ధరించి ఈత కొట్టడంతో యూకేకు చెందిన 38 ఏళ్ల వ్యక్తి 'అకాంతమీబా కెరటిటైస్' అనే అరుదైన పరాన్నజీవి ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డారు. సాధారణ ఇన్‌ఫెక్షన్‌లాగే లక్షణాలు ఉండటంతో దానిని గుర్తించడం ఆలస్యమైంది. మాట్ ఫ్లాక్.. బాలి పర్యటనలో భాగంగా స్విమ్మింగ్ పూల్‌లో కాంటాక్ట్ లెన్స్‌తోనే ఈత కొట్టారు. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆయనకు కంటి ఇన్‌ఫెక్షన్ లక్షణాలు ప్రారంభమయ్యాయి. ఎడమ కన్ను తెరవడం కష్టంగా మారింది. మొదట సముద్రపు నీరు, ఇసుక వల్ల కంట్లో ఏదో పడిందని ఆయన భావించారు. అయితే కొద్ది రోజులకు తీవ్రమైన కంటి నొప్పి, కాంతిని చూడలేకపోవడం, కన్ను ఎర్రబడటం వంటి సమస్యలు మొదలయ్యాయి. "నేను కాంటాక్ట్ లెన్స్‌లు పెట్టడం ఆపేశాను. ఏదో ఒకలా సర్దుకుంటుందని అనుకున్నాను. కానీ పరిస్థితి మరింత దిగజారింది. వెలుతురును అస్సలు చూడలేకపోయాను, కంటిలో నీరు నిరంతరం కారుతూనే ఉంది" అని మాట్ ఫ్లాక్ తెలిపారు. స్థానిక ఫార్మసీలో చుక్కల మందు కొనుగోలు చేసి వాడినా ఫలితం లేకపోవడంతో.. రెండు నెలల తర్వాత యూకేలో డాక్టర్‌ను సంప్రదించారు. అక్కడ కార్నియా స్క్రేపింగ్ (కణజాలం సేకరించే చిన్న పరీక్ష) చేయించగా ..వైద్యులు పరీక్షించి 'అకాంతమీబా కెరటిటైస్' సోకినట్లు నిర్ధారించారు.

## అకాంతమీబా కెరటిటైస్ తో

## కంటి చూపు పోయే ప్రమాదం

ఈత కొలనులు, హాట్ టబ్స్, సరస్సులలో ఉండే ఈ సూక్ష్మజీవి ద్వారా అరుదైన, తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశముంది. కాంటాక్ట్ లెన్స్‌లు ధరించే వారికి లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ ముప్పు ఎక్కువగా ఉంటుందని క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ వైద్యులు తెలిపారు. నీటిలో కాంటాక్ట్ లెన్స్ ధరించినప్పుడు, లెన్స్ కింద సూక్ష్మజీవులు ఇరుక్కుపోతాయి. ఆ పరాన్నజీవి కంటి బయటి పొరలోకి చొచ్చుకెళ్లి, తీవ్రమైన మంటను కలిగించడంతో పాటు కాలక్రమేణా కంటి కణజాలాన్ని తినేస్తుంది. "ఇది నిజంగా నా కంటిని తినేస్తున్న పరాన్నజీవి. డాక్టర్లు ఆ విషయం చెప్పగానే నేను ఒక్కసారిగా భయపడ్డాను," అని మాట్ ఫ్లాక్ అన్నారు. "చికిత్సతో తగ్గకపోతే కార్నియా మార్పిడి ఆపరేషన్లు చేయాలని డాక్టర్ సూచించినట్లు" తెలిపారు. కళ్లద్దాల స్థానంలో కాంటాక్ట్ లెన్స్ వాడే వారి సంఖ్య ఇటీవల పెరిగింది. కళ్లలో ఫిక్స్ చేసి ఉండే ఈ కాంటాక్ట్ లెన్స్ వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకుంటే, కళ్లకే ప్రమాదం. "నేను రోజు వాడే కాంటాక్ట్ లెన్స్‌నే ధరించాను. అయినా నాకు ఈ పరిస్థితి వచ్చింది. లెన్స్‌లు ధరించే వారు స్విమ్మింగ్ పూల్‌లోకి దిగే ముందు వాటిని కచ్చితంగా తీసేయాలి. ఎవరికీ ఈ కష్టం రాకూడదు" అని మాట్ ఫ్లాక్ హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్ల లాటరీకి డేట్ ఫిక్స్.. ఎప్పుడంటే.



హైదరాబాద్‌లోని పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల (టవర్స్) కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియ షెడ్యూల్ అధికారికంగా ఖరారైంది. ఆగస్టు 28 నుండి 31 వరకు నాలుగు రోజుల పాటు ఈ లాటరీ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు హౌసింగ్ బోర్డు అధికారులు వివరాలను వెల్లడించారు.

## లాటరీ నిర్వహణ, ప్రత్యక్ష ప్రసారం

హైదరాబాద్ నగర పరిధిలోని మొత్తం 16 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ లాటరీ ప్రక్రియ కొనసాగుతుంది. ప్రతిరోజూ నాలుగు నియోజకవర్గాల చొప్పున నాలుగు రోజుల పాటు డ్రా తీసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఈ లాటరీ విధానంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు, ప్రక్రియ మొత్తాన్ని యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం (ూఱజవ కొతీఝుఎ) చేయనున్నట్లు హౌసింగ్ బోర్డు ప్రత్యేక అధికారి వీపీ గౌతం తెలిపారు. దీనివల్ల ప్రజలు ఇంట్లో నుంచే పారదర్శకంగా జరుగుతున్న ఎంపిక విధానాన్ని చూడవచ్చు.

## దళారుల మాటలు నమ్మొద్దు..

## అధికారుల హెచ్చరిక

ఈ ఇండ్ల కేటాయింపులో ఎలాంటి పొలిటికల్ సిఫారసులు లేదా మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేదని అధికారులు స్పష్టం చేశారు. "ఇండ్లు ఇప్పిస్తాం" అంటూ డబ్బులు వసూలు చేసే దళారుల మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని హౌసింగ్ బోర్డు విజ్ఞప్తి చేసింది. కేవలం అర్హత కలిగిన దరఖాస్తుదారులకు మాత్రమే లాటరీ పద్ధతి ద్వారా పూర్తి పారదర్శకతతో ఇండ్ల కేటాయింపు జరుగుతుందని స్పష్టం చేశారు.

## అర్హులందరికీ తదుపరి విడతల్లో అవకాశం

ఒకవేళ ఈ విడత లాటరీలో పేరు రాకపోయినప్పటికీ అర్హులైన లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వీపీ గౌతం తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న ఇందిరమ్మ టవర్స్ కేవలం పైలట్ ప్రాజెక్ట్ మాత్రమేనని, భవిష్యత్తులో నిర్మించే తదుపరి విడత టవర్లలో మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. నగరం పరిధిలో మొత్తం లక్ష ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని వివరించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\